ఎఎంఆర్ అపార్డ్
AMR-APARD

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 6 సంచిక: 10

నవంబర్, 2014

ఎడిటర్
**జె. రేమండ్ పీటర్** ఐ.ఏ.ఎస్.
కమీషనర్, అపార్డ్

ఎడిటోరియల్ బోర్డు
**కె. యాదయ్య**
**హెచ్. కూర్మారావు**
**ఆర్. సూర్యనారాయణరెడ్డి**
**డా॥ కె. ఆసయ్య**
**ఎ. నాగేశ్వరరావు**

కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్
**సెంటర్ ఫర్ మీడియా & పబ్లికేషన్స్, అపార్డ్**
**& కాక్స్‌టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్

ప్రచురణ

ఎ.ఎం.ఆర్. - అపార్డ్
రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005
E-mail : editorsthanikapalana@gmail.com
Website: www.apard.gov.in

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి గాని అపార్డ్‌కి గాని చెందినవిగా భావించనక్కరలేదు.

# విషయ సూచిక

సంపాదకీయం ..... 4
తెలంగాణలోని చెరువుల పూర్వవైభవం ..... 5
తెలంగాణ గ్రామాలలో సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు ..... 8
కఠినమైన చర్యలు తీసుకొని మహిళలపై హింసను ఆపాలి ..... 9
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలు ..... 10
మూగపోతున్న 12 మెట్ల కిన్నెర ..... 11
స్థానికపాలనలో గ్రామ పంచాయతీలు నాడు - నేడు ..... 12
సేంద్రీయ వ్యవసాయం - మిత్ర పురుగుల పాత్ర ..... 14
సాంకేతిక స్వావలంబనతో అర్థికవృద్ధి - ఈ పరిణామం దేనికి సంకేతం? ..... 16
వ్యవసాయవృద్ధికి - మార్పులకు సమతుల్యత ..... 20
విజయపథంలో నడుస్తున్న కేరళ పంచాయతీ ప్రభుత్వం ..... 22
తల్లి పాల ప్రాముఖ్యత ..... 23
గాంధేయవాది వావిలాల గోపాల కృష్ణయ్య ..... 26
ఆడపడుచులు - మాతృమూర్తులు, స్వయం సహాయక మార్గం ..... 27
వాటర్ గ్రిడ్ పథకం ద్వారా తెలంగాణ గ్రామాలకు 2017 కల్లా త్రాగునీటి సరఫరా ..... 28
సమయపాలన పాటించాల్సిందే ..... 29
గ్రామ కార్యదర్శులు చిత్తశుద్ధితో పనిచేయాలి ..... 29
భారత్ నిర్మాణ్ సారధులు ..... 30
ఒక స్వచ్ఛ భారత్ గ్రామం ఇదిగో ..... 31
భారత్ నిర్మాణ్ వాలంటీర్ల అపూర్వ విజయాలు ..... 34
గ్రామాభ్యుదయమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వరాల జల్లులు ..... 36
ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో త్రాగునీటి నిర్వహణ - గ్రామపంచాయతీ చేపట్టవలసిన చర్యలు - ..... 39
స్థానిక ప్రభుత్వాలలో మహిళా ప్రజా ప్రతినిధుల ప్రాతినిధ్యం ..... 41
ప్రభుత్వ నిధుల దుర్వినియోగం తీసుకొనవలసిన చర్యలు ..... 43
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతు సాధికార సంస్థకు శ్రీకారం ..... 44
భారతదేశ భవిష్యత్తు బాలలపైనే ఉంది ..... 45
బాలల హక్కులపై పోరాడిన వారికి అరుదైన నోబెల్ శాంతి ..... 46
భారతీయునికి నోబెల్ బహుమతి ..... 47
విపత్తుల నిర్వహణ ..... 48
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ.లు ..... 50
ఎఎంఆర్ - అపార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమ నిర్వహణ ..... 59
దేశంలో ఈ-టాయిలెట్స్ ..... 59
సమగ్ర భాగస్వామ్యంపై శిక్షణా కార్యక్రమం ..... 60
శీతాకాలంలో సాగుకు అనువైన ధాన్యపు జాతి పశుగ్రాసాల సాగు - మెళకువలు ..... 61
మన జలవనరులు - ప్రాముఖ్యత ..... 64

# మన స్థానిక పాలన - మన గ్రామ పంచాయతీలు

**మా**నవ మేథస్సు చాలా ఉన్నతమైనది. ఐదు లక్షల జీవరాసులలో మానవుడు అత్యంత తెలివి గలవాడు. అందుకే ఈ ప్రపంచాన్ని పాలిస్తు మిగతా ప్రాణులపై ఆధిపత్యంను కొనసాగిస్తున్నాడు. మానవులు ఐక్యత, అనురాగం, ఆదర్శాలతో ముందుకు సాగించేందుకు మంచి పాలన అవసరం ఎంతో ఉంది. ఆ మంచి పాలన అందించి అభివృద్ధిలో నడిపించేందుకు స్థానిక సంస్థలను నెలకొల్పిన సంస్థలను ముందుకు నడిపించిన వాడు మన మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ. ఆయన యొక్క దూరదృష్టి, విజన్, ఆలోచనలు వలన నేడు పరిపాలన వ్యవస్థ క్రింది నుండి పై వరకు పఠిష్టమైనదిగా వృద్ధి చెందింది. అటు విదేశాంగ విధానం కాని, ఇటు దేశీయాంగ విధానం కాని మన దేశాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టి మూడో పెద్ద దేశంగా భారత్ ఎదిగింది.

1958లో ఆహార కొరతను ఎదుర్కొన్న భారతదేశం నేడు మిగులు స్థాయిలో ఉంది. పాలవెల్లువగా ప్రపంచంలోనే పాలఉత్పత్తిలో ప్రథమ స్థానంను పొందాం. ఆనాడు అమెరికా ఆహార ధాన్యాలను నిరాకరిస్తే సోవియట్ రష్యా నుండి తెచ్చుకొన్నాం. నేడు మనం రష్యాకే ఆహార ధాన్యాలను ఎగుమతి చేస్తున్నాం. ఈ నేపథ్యంలో మన గ్రామాలు దేశానికే తలమానికగా ఉంచడానికి కృషి చేసిన ఎస్.కె. డేని ప్రధాని నెహ్రూ స్వపరిపాలన రాజ్యమంత్రిగా మంత్రివర్గంలో చేర్చుకొని మొత్తం స్థానిక పాలన, గ్రామాభివృద్ధికి అవసరమైన, గ్రామీణ పరిశ్రమలతో పాటు గ్రామాల పురోభివృద్ధికి కావలసిన రవాణరంగం, వ్యవసాయభివృద్ధిని పెంచుతూ భారత దేశాన్ని ఉన్నతస్థితిలో ఉంచుటకు ప్రణాళికా సంఘంను స్థాపించి ప్రధాని ఆధ్వర్యంలో నడిపించే సంస్థగా తీర్చిదిద్దారు.

ఈ ప్రణాళిక సంఘం దేశంలో వివిధ శాఖలకు కావలసిన, వనరులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించుటకు తోడ్పడింది. స్వపరిపాలనలో భాగంగా గ్రామాలలో నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి పరచారు. ఆరోగ్యాన్ని అందించుటకు ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మించారు. విద్యావిజ్ఞానాన్ని పెంపొందించేందుకు పాఠశాలలు, కాలేజీలు, విశ్వవిద్యాలయాలు నిర్మించి విద్యాభివృద్ధిని అటు ప్రవేటు, ప్రభుత్వ రంగంలో ప్రోత్సహించారు. దేశం నలుమూలల లేబొరేటరీలను, పరిశోధన కేంద్రాలను స్థాపించి సైంటిఫిక్ రీ-సర్చ్ చేయించి, దేశాన్ని ఉన్నత స్థానంలో ఉంచేందుకు బాలల టాలెంట్‌ను పెంచి పోషించే సంస్థలను నెలకొల్పారు. అవే ఈనాడు మన దేశాన్ని అగ్ర భాగంలో నిలబెడుతున్నాయి. బాల బాలికలలో శాస్త్ర పరిజ్ఞానం నింపేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. పిల్లలో టాలంట్ పెంచేందుకు సైన్సు ఎగ్జిబిషన్స్ పెట్టి వారిలో నున్న సృజనాత్మక శక్తి అంచనా వేయుటకు అంకురార్పణ చేశారు. ఆయన దూరదృష్టితో 1960లోనే అణుశక్తి పరిశోధన సంస్థ, స్పేస్ లాబ్, శ్రీహరి కోట రాకెట్ సెంటర్‌ను స్థాపించి దేశాన్ని మతం వైపు మళ్ళించకుండ శాస్త్రీయ దృక్పథంతో ముందుకు వెళ్ళేందుకు మార్గ నిర్దేశన చేశారు. అనంతరం ఆయన వారసులు ఇందిరా, రాజీవ్‌లు వాటికి మరింత పదును పెట్టి దేశ ఉన్నతికి, ప్రజల సాధికారికతకు కృషి చేశారు. ప్రజలలో స్థానికపాలన, స్వయంపాలనను పెంపొందించేందుకు గ్రామ సభలను నిర్వహించి పంచాయతీ వ్యవస్థను బలోపితం చేశారు. కమ్యూనిటీ అభివృద్ధి శాఖ నీడలో ప్రజల స్వయం సమృద్ధికి నెహ్రూ ప్రేరణ కల్గించారు. అందుకే ఆయన సేవలను ఉద్దేశ్యాలను ముందుకు తీసుకెళ్ళేందుకు నెహ్రూ సెంటినరీ సంవత్సరం జరుపుకొనేందుకు కేంద్రంలో మోడీ ప్రభుత్వ నిర్ణయించడం ఎంతో సమంజసం. ఆయన బాలలను ప్రోత్సహించుతూ చాచా నెహ్రూగా ప్రసిద్ధి గాంచారు. నేటి బాలలే రేపటి పౌరులుగా మంచి మార్గంలో నడిచేందుకు ఇంగ్లీషు విద్యావిధానంతో దేశాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దారు.

(జె. రేమండ్ పీటర్)



# తెలంగాణలోని చెరువులకు పూర్వవైభవం

**తెలంగాణ ప్రభుత్వం సాగునీటి రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతోంది. ఆధునిక ప్రాజెక్టుల కంటే సంప్రదాయబద్ధమైన చెరువులు, కుంటల పునరుద్దరణలతో ఊరూరా భూగర్భ జలమట్టాలు పెంచడానికి ప్రయత్నం ప్రారంభించింది. వర్షం నీటిని నిల్వ చేసుకోవడం, కృష్ణా, గోదావరి నదీ జలాల్లోని తెలంగాణ రాష్ట్ర వాటాను సద్వినియోగం చేసుకొనడం లక్ష్యంగా చిన్న నీటి పారుదల రంగంపై దృష్టి కేంద్రీకరించింది.**

రాష్ట్రంలోని చెరువులు, కుంటలు నిర్లక్ష్యానికి గురి కావడంతో గత కొన్నేళ్లుగా వర్షం నీటిని నిల్వ చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. కృష్ణా, గోదావరి జలాలను మళ్లించుకోలేని పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఫలితంగా ఏటేటా కరవు, కాటకాలు తీవ్రతరమయ్యాయి. పంటలు పండించలేని పరిస్థితి నెలకొంది. రైతులు కూలీలుగా మారిపోయారు. ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ప్రభుత్వాలు చేపట్టిన భారీ నీటి పారుదల ప్రాజెక్టులు శంకుస్థాపనలకే పరిమితమయ్యాయి. వేల కోట్లు వ్యయం చేసినప్పటికీ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయలేని దయనీయ పరిణామాలు తెలంగాణలో దర్శనమిస్తున్నాయి. రైతు తలెత్తుకు తిరగలేని దీన పరిస్థితి నెలకొంది.

కాకతీయులు, బహమనీయులు, కుతుబ్‌షాహీలు తెలంగాణలో చెరువులు, కుంటల ద్వారానే ఊరూరా సాగు, తాగునీరు అందించి పాడి, పంటలను ప్రోత్సహించారు. ప్రజా జీవనంతో నీటి ప్రాధాన్యతను ఆనాటి పాలకులు గుర్తించి వర్షపు నీటిని నిల్వ చేయడానికి ప్రతి ఆవాసం పరిధిలో చెరువులు నిర్మించారు. సాగుకు అనువైన విధంగా వాటిని సద్వినియోగంలోకి తెచ్చారు. ప్రజలకు స్వగ్రామంలోనే ఉపాధి దొరికే పరిస్థితి ఉండేది. రైతులు, రైతు కూలీలు, చేతివృత్తుల వారు సగౌరవంగా జీవనం సాగించారు. వలసలంటే ఆనాటి ప్రజలకు తెలిసేది కాదు. పాడి-పంటలకు తెలంగాణలోని పల్లెలు పట్టు కొమ్మలుగా పరిఢవిల్లాయి.

సంప్రదాయక జల సంరక్షణ విధానాలతో గ్రామంలోని భూములన్నీ సాగయ్యేవి. రైతులు వర్షాధార పంటలు కూడా పండించేవారు. పశు పక్ష్యాదులకు కొదవ ఉండేది కాదు. ప్రకృతి పరవశించి పోయిందనే విధంగా పంటల దిగుబడులను సాధించేవారు. తెలంగాణలో చిన్న నీటి వనరులకు కొదవ ఉండేది కాదు. ప్రతి ఆవాసం పరిధిలో చెరువు, కుంట లాంటి జల వనరులు తప్పనిసరిగా ఉండేవి. వాటిని పరిరక్షించడంలో గ్రామస్తులు సమిష్టిగా పాటుపడేవారు. నీటి వినియోగంలో కూడా అలాంటి స్ఫూర్తినే కనబరిచేవారు.

పాత కాలం నాటి నీటి నిల్వ విధానంతోనే గ్రామాలకు పూర్వ వైభవం తేవాలని తెలంగాణ ప్రభుత్వం భావించింది. పాడి పంటలకు నెలవైన పల్లెల్లో నీటి సమస్యను అనతి కాలంలోనే అధిగమించడానికి చర్యలు చేపట్టింది. సాగు భూములను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేవాలనే ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం ఊరూరా చెరువుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టింది.

# మన ఊరు - మన చెరువులు

తెలంగాణా ప్రభుత్వం ప్రతి గ్రామంలో చెరువులను పునరుద్ధరించి చిన్న నీటిపారుదలను మెరుగుపరచడానికి ఒక ప్రణాళికను రూపొందించింది. దీనిని అనుసరించి రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామం, పట్టణాలలో ఉన్న చెరువులను బాగు చేయించి ఆ ప్రాంతలో భూగర్భ జల స్థాయి పెంచడం, భూగర్భజలాలు వినియోగం పెంచడం ద్వారా గ్రామాలలోని మంచి నీటి కొరతను తగ్గించడం జరుగుతుందని ప్రభుత్వం ఈ విధానం అమలుకు కృషి చేస్తుంది.

తద్వారా గత కాలంలో ఛిద్రమై గ్రామీణ జీవనానికి పునరుత్తేజాన్ని కల్పించేందుకు పర్యావరణ, సామాజిక జీవనానికి హాని కలుగకుండా చూడాలని భావిస్తోంది.

పర్యావరణానికి హాని చేయని మన గొలుసు చెరువుల వ్యవస్థ గొప్పదని ప్రపంచం గుర్తించింది. ఇపుడు మళ్ళీ వాటి పునరుద్ధరించుకోవాలని మన రాష్ట్రం సాధించుకొనేందుకు చేసిన పోరాట స్ఫూర్తితోను, దీక్షతోను తెలంగాణలోని చెరువులను పునరుద్ధరించుకోవాలనే సామాజిక బాధ్యతతో పని చేస్తుంది.

*- సి.ఎం.వి.*

చెరువులు, కుంటల కింద 20 లక్షల ఎకరాలకు సాగు నీరందించడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి వ్యవసాయం, వ్యవసాయధారిత వృత్తులను ప్రోత్సహించాలని భావించిన ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్‌రావు ముందుగా చెరువుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. చెరువులకు పూర్వవైభవం తెచ్చే కార్యక్రమాన్ని ఊరూరా ప్రజల భాగస్వామ్యంతో చేపట్టడానికి కార్యాచరణ రూపొందిస్తున్నారు. ప్రైవేటు సంస్థలు, కాంట్రాక్టర్ల ప్రమేయం లేకుండానే ఏ ఊరి చెరువును ఆ ఊరి ప్రజలు బాగు చేసుకునే విధంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు. శ్రమదానం చేయాలని అన్ని వర్గాలకు పిలుపునిచ్చారు. పునరుద్ధరణకు అవసరమైన నిధులు ప్రభుత్వం సమకూరుస్తుందని వెల్లడించారు.

పూర్వకాలంలో చెరువుల కిందనే భూములను సాగు చేశారు. వర్షాధార పంటలను అదే స్థాయిలో పండించారు. చెరువుల నిర్మాణంతో భూగర్భ జల మట్టాలను పెంచారు. సమీప ప్రాంతాల్లో తవ్వించిన బావుల కింద పంటలు పండించారు. ఆనాడు లక్షల ఎకరాలు సాగు చేసినప్పటికీ రైతులు కరెంటు వాడలేదు. విద్యుత్ లేని రోజుల్లోనే వ్యవసాయం లాభసాటి వృత్తిగా వెలుగొంది. అధికారిక లెక్కల ప్రకారం తెలంగాణలో 41,131 చెరువులు ఉన్నాయి. ఈ చెరువులను ఆనాటి కాకతీయులు, మహమనీయులు, కుతుబ్‌షాలు నిర్మించినట్లు ఆధారాలు ఉన్నాయి. 1956 తర్వాత తెలంగాణలో నిర్మించిన చెరువుల సంఖ్య వందల్లోనే ఉందని ఇటీవల అధికారులు నిర్వహించిన సర్వేలో తేలింది.




తెలంగాణలోని హైదరాబాద్ మినహా తొమ్మిది జిల్లాల్లో 41,131 చెరువులను ప్రభుత్వం గుర్తించింది. అందులో ఏటా 9 వేల చెరువులను పునరుద్ధరించడానికి ప్రణాళిక సిద్ధం చేసింది. రాబోయే ఐదేళ్ల కాలంలో రూ. 22,500 కోట్లు చెరువుల పునరుద్ధరణకు వ్యయం చేయాలని సంకల్పించింది. చెరువుల పునరుద్ధరణతో వర్షం నీటిని ఎక్కడికక్కడ నిల్వ చేసుకొనడంతో పాటుగా కృష్ణా, గోదావరి బేసిన్‌ల నుండి తెలంగాణలోని చిన్న నీటి వనరులకు కేటాయించిన 252 టిఎంసీల నీటిని వినియోగంలోకి తీసుకురావడానికి వెసులుబాటు కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వతంగా కరువులను పారదోలడం జరుగుతుందని, సాగు, తాగు నీటి సమస్యను అధిగమించగలమని, వలసలు నివారించవచ్చని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, సాగు విస్తీర్ణం వృద్ధి చెందుతుందని, పాడి పరిశ్రమను మరింతగా ప్రోత్సహించడానికి అవకాశాలు మెరుగుపుతాయని, రైతులు, రైతు కూలీలు సగౌరవంగా జీవనం సాగిస్తారని, వారి ఆర్థిక స్థితిగతుల్లో ఊహించని విధంగా మార్పులు చోటు చేసుకుంటాయని, వ్యవసాయానికి వినియోగించే విద్యుత్ వాడకం తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది. గ్రామీణ ప్రజల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులు మార్చాలనే ఆలోచనకు చెరువుల పునరుద్ధరణ ప్రక్రియ దోహదపడుతుందని భావిస్తున్నారు.

తెలంగాణ పల్లె ప్రజలకు చెరువులే జీవనాధారం. చెరువులను పునరుద్ధరించడమంటే వ్యవసాయాన్ని పునరుద్ధరించడమే అవుతుంది. రాష్ట్ర జనాభాలో 78 శాతం మంది గ్రామాల్లోనే జీవిస్తున్నారు. ఉపాధి అవకాశాలు తగ్గడంతో వలసలు పోతున్నారు. ఈ వలసలను నివారించి, ఉపాధి అవకాశాలను విస్తృత పర్చడంలో చెరువుల పునరుద్ధరణ కీలక భూమిక పోషించబోతుంది. ఎక్కడి వారక్కడే సగౌరవంగా జీవనం సాగించే పరిస్థితి పునరుద్ధరించబడుతుంది.

నిరుపేదలు, రైతుల సంక్షేమాన్ని పరిగణలోకి తీసుకొని తెలంగాణ ప్రభుత్వం చెరువులకు పూర్వవైభవం తేవడానికి ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడుతుంది. భారీ నీటి పారుదల ప్రాజెక్టుల ప్రాధాన్యతను

పరిగణలోకి తీసుకుంటూనే పల్లెపల్లెలో నీటి నిల్వల కోసం చెరువులను పునరుద్ధరించడానికి వ్యూహాత్మక కార్యాచరణ అమలు పర్చబోతుంది.

1956 నుండి 2009 మధ్యకాలంలో చెరువుల కింద సాగు విస్తీర్ణం 7 లక్షల హెక్టార్లు తగ్గింది. ఫలితంగా తెలంగాణలోని 78 మండలాల్లో కరవు పరిస్థితులు నెలకొన్నాయి. అదే స్థాయిలో పేదరికం పెరిగి పోయింది. మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, నల్లగొండ, ఖమ్మం, మెదక్, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాలు వెనుకబడిన జిల్లాల జాబితాలో చేరాయి.



తెలంగాణలోని చిన్న నీటి వనరులు 36,304 వరకు ఉన్నాయి. వాటి కింద 20,09,121 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ మొత్తాన్ని స్థిరీకరించడం ద్వారా వ్యవసాయానికి పూర్వ వైభవం తేవాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్‌రావు చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నారు. హుస్సేన్‌సాగర్, ఉస్మాన్‌సాగర్, హిమయత్ సాగర్, మీర్ అలం చెరువు, సరూర్‌నగర్ చెరువు, దుర్గం చెరువు, పానగల్ చెరువు, నిజాం సాగర్, డిండి, పాలేరు, వైరా తదితర చెరువుల కింద ఆనాడే లక్షల ఎకరాలు సాగయిన తీరును అధ్యయనం చేసి చెరువుల కింద ఆయకట్టును స్థిరీకరించి సాగునీరందించడానికి పునరుద్ధరించాలని సంకల్పించారు.

ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సర్వే ప్రకారం వరంగల్ జిల్లాలో 4268 చెరువులు, ఖమ్మం జిల్లాలో 2751 చెరువులు, ఆదిలాబాద్ జిల్లాలో 6652 చెరువులు, రంగారెడ్డి జిల్లాలో 2700 చెరువులు, నల్లగొండ జిల్లాలో 4632, మహబూబ్‌నగర్ జిల్లాలో 6055 చెరువులు, నిజామాబాద్ జిల్లాలో 1988 చెరువులు, మెదక్ జిల్లాలో 6400 చెరువులు, కరీంనగర్ జిల్లాలో 5503 చెరువులు ఉన్నట్లు గుర్తించారు.

మరో 182 చిన్న నీటి వనరులను కూడా పునరుద్ధరించవలసి ఉంటుందని ప్రభుత్వానికి సిఫార్సులు చేశారు. ఈ సంవత్సరం మెదక్ జిల్లాలో 1600 చెరువులు, మహబూబ్‌నగర్‌లో 1400 చెరువులు, కరీంనగర్‌లో 1170 చెరువులు, ఆదిలాబాద్‌లో 755 చెరువులు, నల్లగొండ జిల్లాలో 914 చెరువులు, రంగారెడ్డి జిల్లాలో 510 చెరువులు ఖమ్మం జిల్లాలో 860 చెరువులు, వరంగల్ జిల్లాలో 1116 చెరువులు, నిజామాబాద్‌లో 735 చెరువులు పునరుద్ధరించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాధాన్యతను గుర్తించింది. సత్వరం రైతుకు సాగునీటిని అందించడంపై దృష్టి కేంద్రీకరించింది. చిన్న నీటి వనరులను పునరుద్ధరించడం ద్వారా అత్యధికంగా వ్యవసాయ అవసరాలను నీటిని అందించడం సాధ్యమని భావించింది. చిన్న నీటి వనరులను పునరుద్ధరించడం వల్ల కలిగే అధిక ప్రయోజనాలను అధికారులకు వివరించింది.

విద్యుత్ వినియోగం పెద్దగా లేకుండానే పంటలను సాగు చేయడానికి ఈ ప్రక్రియ దోహదపడుతుందని గుర్తించింది. ఇప్పటికే రైతులు బోరు బావులపై ఆధారపడి అధిక వ్యయంతో పంటలను పండిస్తున్నారు. వర్షాధార పంటలపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు.

విద్యుత్ వినియోగం భారీగా ఉన్నప్పటికీ ఆశించిన మేరకు పంటలకు నీరందించలేని పరిస్థితి నుండి రైతును ఆదుకొనేందుకు చిన్న నీటి వనరుల పునరుద్ధరణ ఎంతో దోహదపడుతుందని ప్రభుత్వం భావించింది. భూ గర్భ జల మట్టాలను పెంచడం, చెరువులు, కుంటలలో నిల్వ చేసిన నీటిని కాల్వల ద్వారా పంట పొలాలకు మళ్లించడం ద్వారా కలిగే బహుళ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్ణయించింది.

సహజ సిద్ధమైన చెరువులు, కుంటలను కొద్దిపాటి వ్యయం, శ్రమతో పునరుద్ధరించడం ద్వారా ఊరూరా పాడి పంటలకు ఊతమివ్వాలని తెలంగాణ ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు క్షేత్ర స్థాయిలోని అధికారులకు అవగాహన సదస్సులను కూడా ఏర్పాటు చేసింది. చెరువులపై సర్వే జరిపించింది. ఆక్రమణలు తొలగించడానికి ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది.

రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా జలవనరులను సద్వినియోగం చేసుకొనేందుకు ప్రతి పల్లెలో ప్రజలను చెరువుల పునరుద్ధరణలో భాగస్వామ్యం చేయబోతుంది. శ్రమదానం ప్రోత్సహించాలని సంకల్పించింది. చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొనే సంస్థలను ఆహ్వానించాలని కూడా సంకల్పించింది.

'మా ఊరు-మా చెరువు' అనే స్ఫూర్తితో జలవనరులను పునరుద్ధరించడం ద్వారా తెలంగాణకు జలకళ తేవాలని ప్రభుత్వం భావించింది. నిధుల సమీకరణపై కూడా ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. సొంత వనరులకు తోడు కేంద్ర ప్రభుత్వ సహకారం, ఆర్థిక సంస్థల తోడ్పాటు పొందేందుకు కూడా సిద్ధమైంది. అత్యధిక చెరువులు కుంటలను స్థానికంగా ప్రజలు పునరుద్ధరించుకొనే అవకాశం ఉందని, ప్రభుత్వం కొంత మేరకు తోడ్పాటును అందించిన పక్షంలో చెరువును పునరుద్ధరించడంతో పాటు పరిసరాలను సహజసిద్ధమైన ప్రకృతి వనాలుగా తీర్చి దిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది.

సాగుకు యోగ్యమైన భూములన్నింటికి నీటి వసతి కల్పించడం అంతిమ లక్ష్యంగా చెరువుల పునరుద్ధరణకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. భారీ సాగు నీటి ప్రాజెక్టుల ప్రాధాన్యతను గుర్తిస్తూనే గ్రామ గ్రామాన జల సిరిని చూడాలనే ఆకాంక్ష మేరకు ఈ చర్యలు వేగవంతం చేస్తోంది.

*– శంకర్ పంతంగి*
*సీనియర్ జర్నలిస్టు*

# తెలంగాణ గ్రామాలలో సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు



## ప్రపంచ బ్యాంకు నిధులతో సోలార్ సౌకర్యం ప్రాజెక్టు అమలు

**తెలంగాణలోని 8,869 గ్రామాలకు సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని అందజేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోంటుందని తెలంగాణ రాష్ట్ర ఐ.టి పంచాయతీ రాజ్ శాఖల మంత్రి శ్రీ కె.టి. రామారావు చెప్పారు. ఆయన అక్టోబర్ 16న జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థను (ఎన్ఐఆర్డి) సందర్శించి గ్రామీణ టెక్నాలజీ పార్కును సందర్శించారు.**

ఈ సందర్భంగా ఎన్ఐఆర్డి డిజి, ఎమ్‌వివిఎస్ రావు ఐఎస్, తెలంగాణ రాష్ట్ర ఐటి మంత్రి శ్రీ కె.టి. రామారావుకు గ్రామీణ టెక్నాలజీ పార్కులో ఏర్పాటు చేసిన సోలార్ పంప్స్, ఫ్రిజ్, చార్జర్స్ సెల్‌ఫోన్‌లకు చార్జ్ ఎలా చేయవచ్చు అనే అంశాలను వివరించారు. సోలార్ ఎనర్జీ గ్రామాలకు అందజేయటానికి నిధులు, కేంద్రం యిచ్చే సబ్సిడీ సౌకర్యాలను గూర్చి మంత్రి కె.టి.ఆర్‌కు. వివరించారు.

తెలంగాణ ప్రభుత్వానికి ప్రపంచ బ్యాంకు సోలార్ ప్రాజెక్టును అనుమతించిందని, అందుకు తగిన అమలు విధానం, పరిస్థితులను పరిశీలించి ఎన్ఐఆర్డి సహాయ సహకారాలతో సూర్యరశ్మి ల్యాంప్స్‌ను అమలు చేయటానికి మరియు ఎన్‌జివో లను ఎంపిక చేసి వారు సోలార్ వెలుగును అందించే లాగున నిర్ణయం తీసుకొంటామని మంత్రి చెప్పారు.

ఈ ప్రాజెక్టును అమలు చేయటానికి ఎన్ఐఆర్డి తో పాటు అపార్డ్ సంస్థల సహాయ సహకారాలను తీసుకొంటామని మంత్రి కె.టి. ఆర్. చెప్పారు. మంత్రి కెటిఆర్ ఎంతో శ్రద్ధతో గ్రామీణ పార్కులోనున్న నమూనాలను, స్టాళ్ళను పరిశీలించారు. వాటిని ఎన్ఐఆర్డిలో విద్యార్థులకు ప్రయోగాత్మక శిక్షణలో ఆ మోడల్సును ఉపయోగించడం జరుగుతుందని ఎమ్‌వివిఎస్ రావు మంత్రికి వివరించారు.

రాష్ట్రమంత్రి సందర్శన వలన ఎన్ఐఆర్డి యొక్క నూతన టెక్నాలజీని గూర్చి వివరించేందుకు అవకాశం లభించింది. అదేవిధంగా అధికారులతో చర్చించటం వలన రాష్ట్ర ప్రభుత్వానికి కావలసిన టెక్నాలజీని ఎంపిక చేసుకొని ఆ టెక్నాలజీని ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు అవకాశం ఏర్పడుతుంది. ముఖ్యంగా టెక్నాలజీని ఉపయుక్తంగా తక్కువ ఖర్చుతో గ్రామీణ ప్రజలకు చేర్చటానికి అవకాశం కలుగుతుందని మంత్రి కె.టి.ఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, ఎన్ఐఆర్డి సందర్శన వలన మంత్రిగా తనకు కావలసిన టెక్నికల్ నాలెడ్జ్‌ను పొందడం జరిగిందని, దానిని ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా వాడుకోవడం జరుగుతుందని చెప్పారు.

*–సి.ఎం.పి*



# కఠినమైన చర్యలు తీసుకోని మహిళలపై హింసను ఆపాలి!

## మహిళలు, ఆడపిల్లల సంరక్షణపై సమీక్షా సమావేశం

**మహిళలు, బాలికల సంరక్షణపై నూతనంగా ఒక చట్టాన్ని తెచ్చి అమలు చేయటానికి తెలంగాణ ప్రభుత్వం పలు చర్యలు తీసుకొంటుంది. అందులో భాగంగా ఆ చట్టం యొక్క ప్రాథమిక నివేదికను శ్రీమతి పూనం మాలకొండయ్య, ఐఎఎస్ అధ్యక్షతన ప్రభుత్వానికి సమర్పించింది.**

శ్రీమతి మాల కొండయ్య ఐఎస్ అధ్యక్షతన అపార్డులో సమావేశమై ఎన్నికైన కమిటీ జిల్లా, మండల, గ్రామ, స్థానిక సంస్థల ప్రతినిధులు మహిళలు, బాలికల సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి వారి ఆలోచనలు, వ్యక్తిగత అనుభవాలను సేకరించేందుకు అపార్డులో సమావేశాన్ని నిర్వహించింది.

ఈ సమావేశానికి మహిళలు, బాలికల సంరక్షణ చట్టం తయారు చేసే కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి పూనం మాలకొండయ్య ఐఎఎస్ అధ్యక్షత వహించారు.

మహిళలు, బాలకల సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీ సునీల్ శర్మ ఐఎఎస్, శ్రీమతి సౌమ్యమిశ్రా, ఐపిఎస్, శ్రీమతి స్వాతిలక్రా ఐపిఎస్, శ్రీమతి చారు సిన్హా ఐపిఎస్ సభ్యులుగా గల ఈ కమిటీ మహిళా ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి అనుభవాలు, రక్షణకు తీసుకొనవలసిన చర్యలు, సూచనలు, చట్టంలో చేర్చవలసిన అంశాల పై అభిప్రాయాలను సేకరించడం జరిగింది.

ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న గృహహింస, నివారణలు, జాగ్రత్తలను కొన్నింటిని వారు సూచించారు. అందులో ముఖ్యంగా వివాహేతర సంబంధాల వలన హత్యలు పెరిగాయని, వాటి నివారణ, విడాకులను తగ్గించడం ఆడపిల్లలు తమను తాము రక్షించుకొనే విధంగా వారిని తల్లిదండ్రులు ప్రోత్సహించడం మొదలైన అంశాలు ఎక్కువగా చర్చకు వచ్చాయి.

కట్నం చావుల్ని నిరోధించాలని, అందుకు పోలీసు చర్యలు అవసరమని, ముఖ్యంగా పోలీసులు భార్యాభర్తల తగాదాలు సరిచేయడం సబబు కాదని కొందరు ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

మహిళల సమస్యను శాంతి భద్రత సమస్యగా కాక, సాంఘిక -ఆర్థిక సమస్యగా ఎంచి కుటుంబమే దానిని పరిష్కరించే సంస్థగా ఉండటం వలన మహిళలకు మేలు చేకూరే అవకాశం ఉందని ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ అంశాలను మరింత విపులంగా చర్చించి చట్టంలో చేర్చే అవకాశం ఉందని చెప్పవచ్చు.

*- సి.ఎం.పి.*

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజోపయోగ విధాన నిర్ణయాల్లో ఆరోగ్య సంరక్షణ నిమిత్తం ఆరోగ్యశ్రీ స్థానంలో ఎన్‌టిఆర్ ఆరోగ్యసేవ, పేదలకోసం అన్న క్యాంటీన్‌లు, రెండు రూపాయలకే 20 లీటర్లు త్రాగునీరు పథకం- ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పథకం, వృద్ధులకు, వితంతువులు, వికలాంగులకు ఫింఛన్లు భారీగా పెంపు, ఏడు దేవాలయాల్లో 5 వేల మందికి నిత్యాన్నదానం, బెల్ట్ దుకాణల రద్దు, మహిళా సంఘాలకు 91 ఇసుకరేవులు, కరువు రహిత రాష్ట్రం, భూగర్భజలాల పెంపు, పర్యావరణాన్ని కాపాడేందుకు 'నీరు-చెట్టు', 'పొలం పిలుస్తుంది' అనే పలు పథకాలను గత మూడు నెలల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడమే కాక, కొన్నింటిని అమలు చేయడం ఆరంభించారు. కాని వాటి అమలుపై అప్పుడే విమర్శలు చేయడం ఆరంభమయింది.**

ఆయా విధానాలు ప్రకటించి అమలు చేయడమే కాక, ఏ పథకం ఎక్కడెక్కడ ఎంత వరకు అమలవుతున్నదో, ఎందరు వాటి వలన లబ్ధి పొందుతున్నారో ప్రభుత్వం నిర్ణీత కాలానికి ఒకసారి బహిరంగంగా ప్రకటిస్తూ పరిపాలనా పారదృకతను నిలబెట్టుకోవాలి.

ఆంధ్రప్రదేశ్ వేరుకాబడిన 13 జిల్లాలలో పారిశ్రామిక సంస్థలు, ఇతర దేశాలకు చెందిన వాణిజ్య సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం ప్రత్యేకంగా గుర్తించవలసిన అంశం. హీరోహోండా ప్లాంటును చేజిక్కించుకోవడం గమనార్హం. సాఫ్ట్‌వేర్ సంస్థ మైక్రోసాఫ్ట్‌ను ఆకర్షించడంలో ముఖ్యమంత్రి విజయవంతమయ్యారు. ఆన్‌లైను రిజిస్ట్రేషన్స్, ప్రత్యేకమైన గుర్తింపు సంఖ్య, పర్యవేక్షక సంఘాలు, సింగిల్ విండో విధానాలు, పారిశ్రామిక పెట్టుబడులు చాలా ముఖ్యమైనవి.

విశాఖ, విజయవాడ, తిరుపతి, అనంతపురం పరిసరాలలో కొత్త పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం ఉంది. ఆ ప్రాంతాలలో సరళీకృత విధానం ద్వారా వచ్చిన భారీ ప్రాజెక్టులు చేపట్టేందుకు పలు





కంపెనీలు ముందుకు రావడం విశేషం. బల్క్‌డ్రగ్‌లకు విస్తరింప చేసేందుకు కొన్ని కంపెనీలు సైతం తమ కార్పోరేటు ఆఫీసుల స్థాపన ఆంధ్రాలో స్థాపించేందుకు అంగీకరించాయి.

ఈ-క్యాబినెట్ (ఎలక్ట్రానిక్ క్యాబినెట్) ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించి రికార్డును నెలకొల్పింది. సెప్టెంబర్ 16, 2014 మంత్రుల సమావేశం నిర్వహించి అందరి దృష్టిని తన వైపు ఆకర్షించుకొనే యత్నం చేయడం విశేషమే. ఈ-క్యాబినెట్ మీటింగ్‌లో మంత్రులందరు మొదటిసారిగా ఎలాంటి కాగితం, ఫైళ్ళు లేకుండా కేవలం 'టాబ్లెట్లు' తోనే సమస్త సమాచారం తెలుపడం, తెలుసుకోవడం చేశారంటే సాంకేతికంగా పురోగతిని సాధిస్తున్నారు..

అప్పటిదాకా కేబినెట్ సమావేశాలకు భారీ సంఖ్యలో ఫైళ్ళతో వచ్చిన మంత్రులు ఆ సమావేశానికి అరచేతిలో ఇమిడే ఎలాక్ట్రానిక్ టాబ్లెట్స్‌తో మాత్రమే రావడం ప్రధాని కార్యాలయం దృష్టిని సైతం ఆకర్షించిందంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా తన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని వెల్లడించినట్లయింది.

కాని ఈ-కేబినేట్‌లో పాల్గొన్న మంత్రులకు ఎంతమందికి కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నది అనేది ప్రశ్న. ముందుగానే మంత్రులకు కంప్యూటర్ టాబ్లెట్ వాడకంపై శిక్షణ ఇవ్వవలసిందని ప్రతి పక్షాలు విమర్శిస్తున్నప్పటికీ ఈ-క్యాబినెట్ నిర్వహించడం సాంకేతిక రంగంలో మంత్రులు పురోగతి సాధించడానికి ఒక మైలురాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రణాళికలను ఒక స్థిర సంకల్పంతో ముందుకు వెళుతున్నట్లు కనిపిస్తుంది. 2020 నాటికి దేశంలోని మొదటి మూడు రాష్ట్రాలలో ఒకటిగా 2029 నాటికి దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిలిపేందుకు నిర్దిష్టమైన ప్రణాళిక తయారుచేశారు..

*-సి.ఎం.పి*

# మూగబోతున్న '12 మెట్ల కిన్నెర'

**ప్రతి ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట బజార్లలో ఒక వ్యక్తి కనిపిస్తాడు. వ్యక్తి సామాన్యుడు కాదు. అద్భుతమైన కళాకారుడు. ఆయన పేరు మొగులయ్య. పెద్ద జుట్టు, పంచెకట్టు, కోరమీసం, భుజం మీద మెట్ల కిన్నెర వాయిద్యం.**

'ఆడా ల్యాడ్ మియా సాబ్.. ఈడా ల్యాడ్ మియా సాబ్' అని రాగయుక్తంగా పాడుతూ మెట్ల కిన్నెర వాయిస్తుంటాడు. అతని గానం విన్న వారెవరైనా అక్కడే నిలిచిపోతారు. ఎంత అర్జెంట్ పని మీద వెళుతున్నా మొగిలయ్య పాట పూర్తయ్యేవరకు కదలలేరు. అలుపూ సొలుపు లేకుండా మెట్లకిన్నెర మీద మొగులయ్య పలికించే గమకాలు మనల్ని గంధర్వ లోకంలో విహరింపజేస్తాయి.



అతడి చేతిళ్ల తాకిడితో పలికే కిన్నెర శబ్ద తరంగాలు-ఇంద్రలోకపు జాడల్ని వెతికి పట్టి తెస్తాయి. గుమ్మడి బుర్రల మధ్య బిగించిన తంత్రీనాదం గుండె గుండెనూ మార్దవంగా తాకుతుంది. అంతటి ప్రతిభాశాలి మొగులయ్య.

ఈ అరుదైన వాగ్గేయ కారుడే అంతరించిపోతున్న మెట్ల కిన్నెర వాయిద్య కళకు చివరివాడు. అందుకనే తరం లేక '12 మెట్ల కిన్నెర' ఇక మూగపోనున్నది. మహబూబ్‌నగర్ జిల్లా లింగాల మండలం అచ్చంపేటకు చెందిన మొగులయ్యకు ముందు ఆయన ముత్తాత అయిన మోలన్ దీన్ని ప్రదర్శించేవారు. ఆ తర్వాత వారసత్వ పరంపరగా కాశీం, వెంకటరాము, రాములయ్య, యల్లయ్య ఈ కళా సంప్రదాయాన్ని కొనసాగించారు.

ఇప్పుడు ఆరో తరంలో మొగులయ్య దీన్ని ప్రదర్శిస్తున్నాడు. ఆ తర్వాత దీనిని ప్రదర్శించేవారు కరువయ్యారు. వేరే రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉన్నారేమోగానీ తెలంగాణలో మాత్రం మొగులయ్య ఒక్కరే. చెరువులు తవ్వించి పేద ప్రజలకు పట్టెడన్నం పెట్టిన రాబిన్‌హుడ్‌లు పండుగ సాయన్న, మియా సాహెబ్‌ల గురించి ఇప్పటికీ పాలమూరు జిల్లాలో క్యాసెట్ల రూపంలో కథలు ప్రచారంలో ఉన్నాయి. అధికారులు వీరిని గజదొంగలు అని ముద్ర వేసినా ప్రజలు పట్టించుకోరు.

అలాంటి వారిలో మియా సాబ్ మహబూబ్‌నగర్ ప్రజానీకానికి జానపద హీరో. ఉన్నోళ్లను కొట్టి, లేనోళ్లకు పెట్టే త్యాగజీవి. దోచుకున్న డబ్బును పాలమూరులో ప్రజలకోసమే ఖర్చు పెట్టాడు. జనం కోసం బతికి ఆసువులు బాశాడు. అలాంటి మియాసాబ్ చరిత్రను ఇప్పటికీ జనం కథలు కథలుగా చెప్పుకుంటారు. ఈ కథను మొగులయ్య తాతల కాలం నుంచి చెప్పుకుంటున్నారు. మొదట్లో మావురాల ఎల్లమ్మ కతలు, మల్లన్న కథలు, ఇంకా ఇతర కథలు చెప్పేవారు! కానీ జనం కోసం బతికిన మియా సాబ్ కథను జనానికి చెప్పాలని పంథా మార్చుకున్నారు.

రాజస్థానీలు వాడే సారంగిని తలపిస్తున్న పరికరాన్ని మెట్ల కిన్నెర అంటారు. మొగులయ్య తయారు చేసుకున్నాడు. దేశంలో మరెక్కడా కనిపించని అరుదైన వాయిద్య పరికరం.

మామూలుగా కిన్నెరకు ఒక సొరకాయ బుర్ర ఉంటుంది. కానీ, మొగులయ్య మరిన్ని రాగాలు పలికించాలనుకుని 12 మెట్ల కిన్నెరను తయారు చేసుకున్నాడు. మూడు వేర్వేరు సైజు గుమ్మడి బుర్రలతో మెట్ల సంఖ్యను పెంచి, తంత్రులు బిగించాడు. సరికొత్త రాగాల సంతర్పణకు నడుం బిగించాడు. జనాన్ని తన కథ నుంచి, పాట నుంచి జారిపోకుండా ఉండేందుకు వాయిద్యం మీద ఓ పక్షిని కూడా తయారు చేశాడు. మొగులయ్య పాటంతా రెండు జతుల నడకతో సాగుతుంది. పాటకు మధ్యలో ఊపిరి తీసుకుంటాడు. ఆ గ్యాప్‌లో కిన్నెర మీటుతాడు.

బుర్రమీద నెమిలి ఈక తోకపిట్ట అటూ ఇటూ డ్యాన్స్ చేస్తుంటుంది. 'శేభాష్' అంటూ మళ్లీ పాటను ఒక ఊపులో ఎత్తుకుంటాడు. అసలు మొగులయ్య స్టైల్ వేరు. అందరిని మంత్రముగ్ధులను చేస్తాడు. తన గానంలో ఎక్కడా శ్రుతి లయ తప్పవు. కథ పొల్లుబోదు. అదలా సాగిపోతూనే ఉంటుంది. మొగులయ్య తనువు, మనసు- పాటలో లీనమైపోతుంది. చూసే జనాలు లోకం మరిచిపోతారు.

ఈ పన్నెండు మెట్ల కిన్నెర వాయిద్యంతో అందరిని అలరించే మొగులయ్య జీవితం మాత్రం రాగ రంజితంగా లేదు. గరళాన్ని కంఠంలో దాచుకున్న శివుడిలా పుట్టెడు బాధను గొంతులో అదిమిపట్టుకుని, పైకి మాత్రం రాగాల తేనె చిలికిస్తుంటాడు. మొగులయ్యకు తండ్రి నుండి వారసత్వంగా అబ్బిన ఈ మెట్ల కిన్నెరను ఇక ముందు మనం చూడలేం. ఎందుకంటే మొగులయ్యే ఈ కళకు ఆఖరివాడు.

కిన్నెర వాయిస్తు పాటలు పాడి, పొట్ట నింపుకోలేక మొగులయ్య కొడుకులు కూలికెపోతున్నారు. అందుకే మొగులయ్యతోనే ఈ కళ అంతరించిబోతోంది. మహబూబ్‌నగర్ జిల్లాలో ఎందరో ప్రముఖులు ఉన్నారు. ఎవరో ఒకరు ముందుకొచ్చి ఈ కళను బతికించే ప్రయత్నాలు చేస్తే బాగుంటుంది. జిల్లాలో చాలా మందికి మొగులయ్య గురించి తెలిసినా ఆ విషయాన్ని, మెట్ల కిన్నెర ప్రాముఖ్యతను ప్రభుత్వం దృష్టికి ఎవరూ తీసుకువెళ్ళకపోవడం శోచనీయం. మహబూబ్‌నగర్ ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందిస్తే ఒక కళను... కళాకారుడిని బ్రతికించిన వారవుతారు.

*- ఎన్.పి.ఆర్*



# స్థానిక పాలనలో గ్రామపంచాయితీలు నాడు –నేడు

**గ్రామం అంటే ఒకే స్థలంలో దగ్గర దగ్గరగా గృహాలు నిర్మించుకుని నివసించే కొందరు ప్రజా సముదాయం అని పౌరశాస్త్ర నిర్వచనం. ఇటువంటి స్థలానికి 'గ్రామ కంఠం' అనే పేరు కూడా లేకపోలేదు. ఈ గ్రామ కంఠం చుట్టూ కొంత వ్యవసాయ భూములు, పశువుల బీడులు ఉండటం సర్వసాధారణం, కొన్ని చోట్ల చిట్టడవులు దట్టంగా ఉంటాయి. ఆ ఊరి ప్రజలను 'గ్రామీణులు' అని పిలుస్తారు. బహు తక్కువ జనం నివశించే దానిని 'పల్లె' 'పాడు' అనీ వ్యవహరించడం మనకి తెలియంది కాదు.**

అయితే ఈ గ్రామాలు రెండు విధాలుగా పూర్వం చలామణిలో ఉండేవి. జమీందారు మోఖాసా అని 2. రైత్వారీ అని. మొదటి లక్షణాలు గల గ్రామంలో అయితే ఒకే యజమాని ఆధీనంలో ఉండేది. ఇప్పుడా జమీందారు వ్యవస్థ, సంస్థానాల పాలనా అమలులో ఉన్న దాఖలు కనిపించవు. అటువంటి కుటుంబీకులే అధికారంలో ఉంటుండేవారు. ఇటు రైత్వారీ గ్రామాల్లో అయితే ఎవరైనా పొలాలు సంపాదించుకుని వ్యవసాయం నిరంభ్యంతరంగా చేసుకునే వీలుంది. నేడు ఇటువంటివి అభివృద్ధి పథంలో కొనసాగడం మనకు తెలుసు.

స్థానిక పాలన అంటే (లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్) ఒక నిర్ణీతమైన ప్రదేశంలో ప్రజలు తాము ఎన్నుకున్న ప్రతినిధుల ద్వారా కొన్ని పాలనా పరమైన వ్యవహారాలు సాగించడం అని నిర్వచనం చెప్పుకోవాలి. నిజానికి ఇటువంటి స్థానిక సంస్థలే గ్రామ పంచాయితీలు, పట్టణ మునిసిపాలిటీ, నగర కార్పొరేషన్లు అంతర్భాగాలు. ఆనాటి జిల్లా బోర్డులే నేడు జిల్లా ప్రజాపరిషత్తులుగా రూపాంతరం చెందాయి.

1950 వ సంవత్సరంలో మద్రాసు పంచాయితీల చట్టాన్ని అనుసరించి ప్రతి వెయ్యి మంది జనాభా గల గ్రామాలే పంచాయితీగా ఏర్పడే అవకాశముంది. ఇప్పుడా సంఖ్య వేలల్లోకి గణనీయంగా మారిందని వేరే చెప్పక్కర్లేదు. 1000కి తక్కువగా ఉంటే పక్క ఊరు పంచాయితీలో కలపడం అనవాయితీగా ఉండేది.

ఆనాటి లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో గల సర్కారు ప్రాంతం, రాయలసీమ ప్రాంతాలలో 17,193 గ్రామాలు ఉండేవి. నేటి తెలంగాణ ప్రాంతంలో 8,327 గ్రామాలు ఉండేవి. ఇప్పుడు కొత్త గ్రామాలు, పల్లెలు ఎన్నెన్నో కొత్తగా పుట్టుకొచ్చి ఆయా ప్రాంతాల నైసర్గిక స్వరూపాన్నే మార్చి వేశాయి. పెద్ద పంచాయితీలు, మేజర్ పంచాయితీలుగా ఆదాయాన్ని, జనాన్ని బట్టి విస్తరిస్తూ వచ్చాయి.

పంచాయితీల పాలనా సౌలభ్యానికి గాను ఎన్నికలు జరిపేటందుకు కొన్ని వార్డులుగా విభజించటం నేటికీ అమలులో ఉన్న విషయమే! మూడేళ్లకో, ఐదేళ్లకో అప్పుడు ఇప్పుడు పాలనాపరమైన ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. అవిశ్వాస తీర్మానం పెడితే ఒక్కోసారి నాయకత్వ మార్పులు, ఆయా కేంద్రాలు గల వ్యక్తులు చనిపోయినా బై ఎలక్షన్స్ పెట్టకపోయినా పాలనకు అంతరాయం కలగనివ్వడం లేదు.

21 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుషులకు ఓటు హక్కు అర్హత నేడు నాడు అమలులో ఉండనే ఉంది. నాడు గ్రామ సభను 'పటేలు' అని పిలుస్తుండేవారు. ఇది తెలంగాణాలో జనవ్యవహారంలో ఉండేది. గ్రామ భూమిశిస్తు వగైరాలు చూసే కరణాన్ని 'పట్వారి' అని వ్యవహరించేవారు. నేడు ఆంధ్ర తెలంగాణా రాష్ట్రాలలో ఈ పటేల్ ప్రట్వారి వ్యవస్థ రద్దైపోయింది. ప్రభుత్వోద్యోగులే ఆ పనిచేస్తున్నారు. ప్రజలు ఎన్నుకున్న పంచాయితీ ప్రెసిడెంట్ నేడు సర్పంచ్‌గాను, గ్రామ నాయకులుగా చెలామణీ అవుతున్నారు. ఈ పంచాయితీల విధులతో నేడు కొన్ని ఈ క్రింది విధంగా ఉంటాయి.

- గ్రామంలోని రోడ్లు, వంతెనలు, తూములు, డ్యాములు, మరమ్మత్తు చేయించటం, వాటిని సక్రమ పద్ధతిలో ఉండేలా చూడటం.
- పబ్లిక్ రోడ్ల మీద, బహిరంగ స్థలాల్లో విద్యుత్ దీపాలు ఏర్పరచటం.
- మురుగు కాల్వల నిర్మాణం, పారిశుద్ధ్య పనివారిని నియమించి చెత్తను తొలగించే ఏర్పాట్లు చేయాలి.

❑ స్మశానాలు ఏర్పరచి వాటిని నిర్వహించడం.

❑ కుటీర పరిశ్రమలను స్థాపించి, వాటిని సక్రమంగా నడిపించే ప్రయత్నాలు చెయ్యడం.

❑ ప్రాథమిక పాఠశాలలు, పఠనమందిరాలు (లైబ్రరీ), రేడియో, ఆట స్థలాలు, వ్యాయామశాలలు నడపడంలో మెలుకువలు నిర్వహణ మొదలైనవి.

❑ గ్రామ కంఠాల్ని విస్తరింపజేయడం, కట్టడాల క్రమబద్దీకరణ చూడాలి.

❑ పబ్లిక్, ప్రైవేట్ పాయిఖానాలను శుభ్ర పరిచేందుకు చర్యలు చేపట్టడం.

❑ ప్రజల జనన మరణాలను రిజిష్టర్ చేయడం.

❑ స్థానిక మార్కెట్లు, సంతలు, బందెలదొడ్లు, కబేళాలు, సత్రాలను నిర్మించడం, నిర్వహించేటట్లు చేయడం.

❑ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ప్రసూతి, శిశుసంరక్షణ, పశువైద్య సహాయాలను ఏర్పరచడం, వాటి నిర్వహణ చర్యలు చేయడం.

❑ గ్రామస్థుల క్షేమం, ఆరోగ్యం, సౌకర్యాలను పెంపొందించటం వంటివి చేయాల్సి ఉంటుంది.

పైన పేర్కొన్న వీటికి తోడు నేడు కొన్ని అధికంగా విధులు అమలులోకి వచ్చాయి.

❑ ఆధార్ కార్డులను పొందడానికి సంబంధిత అధికార్లకు తోడ్పడేలా చూడటం.

❑ రేషన్‌కార్డులు కోసం వచ్చే వారికి సరియైన సమాచారం ఇవ్వటానికి సహకరించడం.

❑ వృద్ధులు, వికలాంగులు ప్రభుత్వ పెన్షన్ పథకానికి సహకరిస్తూ, అర్హులు భాగస్వామ్యం వహించడం

❑ స్త్రీ విద్యను ప్రొత్సహించడం, వయోజన విద్యాకేంద్రాలు నిర్వహించడం.

❑ స్వయం సహాయక సంఘాలు వాటి పనితీరు గురించి బ్యాంకు ఋణాల గురించి సహకరించడం.

❑ కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను ప్రభుత్వ అధికారాలు అమలు చేస్తున్నప్పుడు సహకరించడం మొదలైనవి పంచాయితీలు సహకారంతో జరగాల్సి ఉంటుంది.

❑ మలేరియా, డెంగ్యూ, మశూచి వంటి ప్రాణాంతక వ్యాధులను నుండి నివారణార్థం పందుల స్వైర విహారాన్ని నియంత్రించడం.

❑ పిల్లలకు పోలియో టీకాలు విధిగా వేయించడం మొదలైనవి.

నాడు పంచాయితీ సమితులుండేవి. నేడవి 'మండల ప్రజాపరిషత్తులు' గా రూపాంతరం చెందాయి. ఈ మార్పు స్వర్గీయ ఎన్.టి.ఆర్. ముఖ్యమంత్రిగా ఉండగా జరిగింది. ఇటువంటి పంచాయితీలను చేర్చి ఒక ఉమ్మడి కార్యనిర్వాణాధికారిని నియమించే వీలు కూడా ఉంది. వీరు పంచాయితీ సభలకు, కమిటీ మీటింగులకు హాజరు కావచ్చును. అయితే తీర్మానాలు పెట్టడానికి, ఓటు వెయ్యడానికి పనికిరాదన్న విషయం గ్రహించాలి.

ప్రతి పంచాయితీకి ప్రభుత్వం నియమించే ఎగ్జిక్యూటివ్ ఆఫీసురు గ్రామపెద్ద సర్పంచ్‌కి సహాయకారిగా వ్యవహరిస్తారు. పంచాయితీ వార్డు సభ్యులే ప్రెసిడెంటును, ఉపసర్పంచును ఎన్నుకునే వీలుంది. ఈనాడు పేనల్ పద్ధతి లేకుండా అట్టి ఎన్నిక జరుగుతున్నది. అయితే గ్రామ సర్పంచ్‌గాని, సభ్యులుగాను పంచాయితీ నిధులను ఎట్టి పరిస్థితులే వాడుకునేందుకు వీలులేదు.

అయితే పంచాయితీల నిర్వహణకు విధులే కాదు, నిధులు కూడా సేకరించుకోవాలంటే అందుకు తగిన ఆదాయ వనరులు ఆయా గ్రామాలలో పంచాయతీలు చేపట్టాలి. అవి పన్నుల రూపంలో వసూలు చేస్తే ఆ గ్రామం అభివృద్ధి పథంలో పురోగమిస్తుంది.

ఈ దిగువ ఆదాయాలు గ్రామాలలో పొందే వీలుంటుంది

★ గ్రామంలో గల ఇళ్లపై పన్ను వసూలు చెయ్యడం.

★ వృత్తి పన్ను

★ స్థిరాస్థి విక్రయం, మార్పు, దానం, తాకట్టు, గుత్తరుసుం శుల్కాన్ని వసూలు చేయగలగాలి.

★ ఆక్రమిత స్థలాలపై రుసుం వసూలు చేయడం.

★ నౌఖరీ / నావలు పై పన్ను గ్రామంలో గల చెరువుల తాలుకు చేపలు పట్టడం వల్ల వచ్చే ఆదాయం

★ గనులుంటే వాటి తాలుకూ పన్ను.

★ పోరంబోకులు, గుత్తల (అమరకాల) నుండి ఆదాయం.

★ పంట ఫలసాయంపై పన్ను (ఫసిముల రూపేణా రెండు పంటలకూ)

★ మార్కెట్ కమిటీల చెల్లుబడులు, సంతలు, పశువుల సంత, బందెల దొడ్డ పన్నులు .

★ ప్రాథమిక పాఠశాలల గ్రాంటులు.

★ రేవుల ద్వారా వచ్చే అదాయం.

★ ఖాళీ స్థలాలపై, భూములపై పన్ను ఇవన్నీ పంచాయితీలకు నిధులు పెంపొందించుకునేందుకు చక్కగా సహకరిస్తాయి.

ఈ మధ్య చాలా మార్పులు పంచాయితీ వ్యవస్థలో గణనీయంగా రావడం హర్షదాయకమమైన అంశం. గ్రామ సచివాలయములని, గ్రామసభలని, జన్మభూమి అన్ని ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. గ్రామాలలో వినోదపు పన్ను-సర్కసులు, సిన్మావోళ్లు, ఇంకా పలు వినోదాల నుండి పన్నుల రుసుంతో వచ్చి గ్రామీణాభివృద్ధిలో భాగంగా ఆర్థికాభివృద్ధి కూడా పంచాయితీలు పొందగలగుతున్నాయంటే పాలన పరమైన ఎన్నో మార్పులు ఇంకా ఎన్నో రావాలి.

గ్రామీణా స్వరాజ్యం సాధించాలంటే గ్రామీణులు తమ వంతు సేవగా సకాలంలో పన్నులు కల్పాలి. ఊరిబాగు కోసం పాటు పడాలి. 'ఇంటింటి కోసం ఈశ్వరుడు' అన్నట్లుగా అందరూ కలిస్తే మన ప్రాంత గ్రామాలు ఆర్థికంగా బాగా పుంజుకోగలుగుతాయన్నది సత్యం. గ్రామాభివృద్ధిలో విజయం సాధించామనే ధైర్యం కలుగుతుంది. పూర్వం గ్రామపంచాయతీల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టు నేడు గ్రామపంచాయితీ సెక్రటరీగా పరివర్తన చెందడం గమనించాల్సిన అంశం.

*- డా॥ మంతెన సూర్యనారాయణరాజు*
*విశ్రాంత ఉపన్యాసకులు*

# సేంద్రీయ వ్యవసాయం- మిత్రపురుగుల పాత్ర

ఈ మధ్యకాలంలో ఏ నోటవిన్నా సేంద్రీయ వ్యవసాయం-సుస్థిర వ్యవసాయం అయితే ఇదేమి కొత్తకాదు.1

960 కి పూర్వం అధిక దిగుబడి వంగడాలు ప్రవేశ పెట్టక ముందు ప్రతి రైతు ఎటువంటి రసాయనిక ఎరువులు, అలాగే విషరసాయనాలు వాడకుండా కేవలం సేంద్రీయ పదార్ధాలతోనే వ్యవసాయం చేసేవారు. పొలంలో రసాయనిక ఎరువులకు బదులుగా సేంద్రీయ ఎరువులైన పశువులపేడ, పచ్చిరొట్ట మొదలైన వాటిని ఉపయోగించేవారు.ఈ సేంద్రియ ఎరువులతో సాగుచేసిన పైర్లకు దాదాపు క్రిమికీటకాలు, తెగుళ్ళు ఆశించేవి కావు. అలాగే నేల భౌతిక స్థితి ఏమాత్రం చెక్కు చెదరకుండా సమతుల్యంతో వుండేది. రసాయనాలు వాడని మూలంగా పొలంలో మిత్ర పురుగులు,శిలీంద్రాలు కూడా అవసరమైన మేరకు వృద్ధి చెందుతూ అవసరమైనప్పుడు పైరుకు హానికలిగించే శత్రు పురుగులపై దాడిచేసి పైరును కాపాడేవి.

పురుగులను నాశనం చేయడానికి ఉపయోగించే విషరసాయనాలు మిత్ర కీటకాలను, నేలను నెలవు చేసుకుని పంటలకు పోషకాలు అందించే సహజ సంపదలైన కోటానుకోట్ల సూక్ష్మజీవులను నాశనం చేశాయి.


నేలలో ఆవాసాలు ఏర్పాటు చేసుకున్న జీవులే నేలను దున్ని జవసత్వాలు అందిస్తాయని జీవ పరిణామ క్రమాన్ని వివరించారు చార్లెస్‌డార్విన్. తన పొలంలో సిరులు పండాలంటే ఆ రైతు భూమి సమతుల్యాన్ని కాపాడితే చాలని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ నిపుణుడు భాస్కర్ సావే . మొక్కకు చీడ పట్టిందంటే నేలలో ఏదో సమస్య వుందని దాన్ని పరిష్కరిస్తే చీడపీడల బాధ వుండదంటారు భారత సేంద్రీయ రైతు సంఘం నాయకుడు సర్వదమన్ పటేల్.

### ఎవరీ మిత్రపురుగులు- ఎమిటీ విషయం

'మన శత్రువుకు శత్రువు- మనకు మిత్రుడు' ఇది యుద్ధనీతి. వ్యాపారమైనా, సామ్రాజ్యమైనా, వ్యవసాయమైనా ఈ యుద్ధనీతిని అనుసరించాలి. యుద్ధంలో బలాల మోహరింపు ఎంతముఖ్యమో

అయితే రాను రాను అధిక దిగుబడి వంగడాల సాగు అనుహ్యాంగా పుంజుకోవడంతో వీటి సాగుకు అవసరమైన పోషకాలు, క్రిమిసంహార మందులు రసాయనాల రూపంలో అందించవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇదే అదనుగా పలు బహుళజాతి కంపెనీలు పర్యావరణానికి హానికలిగించే రసాయన మందులను తయారు చేయడం, ఈ రసాయనాలును రైతులు అవగాహనా లోపంతో విచ్చల విడిగా వాడటం ఆందోళన కలిగించే అంశం. ఈ చర్యల ద్వారా నేల భౌతికస్థితి దెబ్బతినడమే కాకుండా పర్యావరణంలో విపరీత మార్పులు సంభవిస్తూ వున్నాయి. ఈ ప్రభావం పైరుకు, నేలకు మేలు కలిగించే మిత్రపురుగులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తువుంది.

అధిక దిగుబడుల కోసం పంటచేలలో టన్నుల కొద్ది రసాయనిక ఎరువులు, పురుగుల మందులు వాడటం ప్రారంభమయింది. ఫలితంగా వ్యవసాయ పర్యావరణంలో కీటక వైవిధ్యం నాశనమైంది. శత్రు



శత్రువు బలహీనతలు తెలుసుకొని ఆయువు పట్టు మీదకొట్టి ఆధిక్యత సాధించడం. యుద్ధ వ్యూహంలో అతి ముఖ్య అంశం వందదాడులతో సాధించలేనిది ఒక ఎత్తుగడతో సాధించవచ్చు.

నేలతల్లిని నమ్ముకొని కాడి, నాగలితో సాగే రైతున్న కూడా ఈ మెలకువలు తెలుసుకోవాల్సిదే. విత్తనం వేయడం కాదు లాభసాటిగా పంటను ఇంటికి తెచ్చుకున్నవాడే పనోడు. చేలోపంట పండి ఇంటికి చేరాలంటే అనేక సవాళ్ళు అధికమించాలి.

యుద్ధరంగంలో తన సైన్యాన్ని మోహరించే సైనికాధికారికి శత్రువు యొక్క మిత్రపక్షాలు, శత్రువులు, బలాలు, బలహీనతలు తెలిసినట్టుగానే ప్రకృతిలో తనపంటను కాపుకాసి రక్షించేందుకు తోడ్పడే మిత్రులెవరో గుర్తెరగాలి. అప్పుడే రైతు శ్రమకు తగ్గ ఫలితం అందుతుంది.

నేలను, వ్యవసాయాన్ని నమ్మిన రైతుది నిత్యం జీవన్మరణ పోరాటమే. పంటల యాజమాన్యం అవగతం కాక ఏపుగా పెరిగిన పంట చీడ పీడలబారిన పడి నాశనం అయితే నోటికాడి ముద్ద ఇలా జారి పోయిందనే వ్యథతో, పెట్టిన పెట్టుబడి కూడ తిరిగి రాలేదనే బాధతో చేసిన అప్పులు తీర్చే మార్గం లేక బలవంతంగా ఉసురు తీసుకుంటున్నవారు రోజురోజుకు పెరుగుతూ వున్నారు. అందుకే రైతులు తమ హరిత సామ్రాజ్యాన్ని కాపాడుకోవడానికి ఒకరకంగా యుద్ధవ్యూహన్ని అనుసరించాలి.

ఒక్కమాటలో చెప్పాలంటే రైతు తన పంటను కాపాడుకోవటానికి ప్రకృతిలోని జీవరాసులలో తన మిత్ర, శత్రుబలగాల గుట్టుమట్లు తెలుసుకోవాలి. జీవవైవిధ్యాన్ని నిలుపుకోగలిగితే పంటచేలకు ఎలాంటి నష్టం వాటిల్లదు. వ్యవసాయక్షేత్రంలో శత్రు, మిత్ర కీటకాల సంఖ్య 2:1 నిష్పత్తిలో వుంటే ఎలాంటి ఢోకా లేకుండా పైరు ఆశించిన దిగుబడినిస్తుంది. ఈనిష్పత్తిలోపించినపుడే చీడపీడలు ఆశిస్తాయి.

అప్పుడు రసాయనాలకు బదులుగా వృక్ష సంబంధమైన కషాయాలతో నివారణ చర్యలు చేపట్టాలి.

ఏకపంట విధానం కాకుండా బహుళపంటల విధానం అనుసరించడం, పొలం చుట్టూ రక్షణ పంటలను సాగు చేయడం ద్వారా చీడపీడలను నియంత్రించవచ్చు. వరిపొలం చుట్టూ నువ్వులు, బంతి, ప్రొద్దుతిరుగుడు మొక్కలు గట్లమీద పెంచుకుంటే వాటిని ఆశ్రయించి బ్రతికే మిత్రపురుగులు, వరిని ఆశించే కాండం తొలిచే పురుగు, హిస్పా పురుగులాంటి వాటిని ఆహారంగా స్వీకరించి పైరుకు సహజ రక్షణ కల్పిస్తాయి.

మరో కీలక విషయం ఏమంటే, నేలలో సేంద్రీయ కర్బనం సమృద్ధిగా ఉన్నపుడు పైరు ఆశించిన రీతిలో ఎదుగుతుంది. దీనికి బదులుగా రసాయనిక ఎరువులు అధిక మోతాదులో వినియోగించినప్పుడు నేలలో వుండే సూక్ష్మజీవుల సంపద అంతరించి సహజంగా పంటకు అందేపోషకాల సమతూకం దెబ్బతింటుంది. ఈ పరిస్థితిలో చీడపీడల ఉధృతి పెరుగుతుంది. పైరునాటు సమయంలోనే విత్తన శుద్ధి చేయడం వలన రక్షణ,పెరుగుదలకు దోహదపడుతుంది.

### జీవన ఎరువులు, శిలీంద్రనాశనాలు

ప్రస్తుత పరిస్థితులలో అవగాహనాలేమితో అధిక మోతాదులో రసాయనాలు వాడటం వలన సాగుఖర్చు పెరగడమే కాకుండా, వివిధ పర్యావరణ దుష్ఫలితాలు కూడా ఏర్పడుతున్నాయి. రసాయనాల ప్రభావాన్ని నియంత్రించాలంటే జీవన ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలి.

ఉదాహరణకు మైకోరైజా అనే శిలీంద్రాన్ని మొక్కలకు అందించడం వలన వ్యాధి నిరోధక శక్తిపెరిగి, చీడపీడల తాకిడి తగ్గి రైతు ఆశించిన స్థాయిలో పంట చేతికి అందుతుంది. బ్యాక్టీరియాను ఉపయోగించి శిలీంద్రాలను నాశనం చేయడం ఒక పద్ధతి. అయితే శిలీంద్రాలను వాడటం ద్వారా శిలీంద్రాలను అరికట్టడం ఈ జీవ నియంత్రణలో రెండో పద్ధతి. సూడో మోనాస్ ఫ్లొరెసెన్స్, బాసిల్లస్ తురంజియన్సిస్ (బి.టి) అనే బ్యాక్టీరియా వర్గానికి చెందిన సూక్ష్మజీవులు ట్రైకోడెర్మావిరిడీ అనే శిలీంద్రంను జీవనియంత్రణ పద్ధతిలో అధికంగా వినియోగిస్తున్నారు.

భూమిలో నివసించి వివిధ పంటలను నాశనం చేసే వడలు తెగులు, కాండం కుళ్ళు తెగులు, ఫ్యుజేరియం మాక్రోఫోమినా, రైజోక్టోనియా, స్క్లిరోషియారంల నుండి సూడోమోనాస్ ఫ్లొరెసెన్స్ రక్షణ కల్పిస్తుంది.

బాసిల్లస్ తురంజియన్సిస్ (బి.టి) రెక్కల జాతి పురుగులైన శనగ పచ్చపురుగు, పొగాకు లద్దెపురుగు మరియు నామాలపురుగు వంటి పురుగుల లార్వాలను ఆశించి వాటిని రోగగ్రస్తం చేయడం ద్వారా పురుగు ఉధృతిని తగ్గిస్తుంది.

ట్రైకోడెర్మా విరిడి శిలీంద్రము కంది, పత్తి, వేరుశనగ మరియు శనగ పంటలకు సోకే ఎండుతెగుళ్ళను వేరుకుళ్ళు తెగుళ్ళను కూరగాయల తోటలలో నారుకుళ్ళు తెగుళ్ళను సమర్ధవంతంగా అరికడుతుంది. సూడోమోనాస్ లేదా ట్రైకోడెర్మాని విత్తనశుద్ధి కోసం 12 గంటల ముందు 1 కిలో విత్తనానికి 10 గ్రాములు కలిపి విత్తుకోవాలి.

20 కిలోల సుడోమోనాస్‌ను 50 లీటర్ల నీటిలో కలిపి ఈ ద్రవంలో మొక్కల వేర్లను 10 నిమిషాలు ముంచి నాటుకోవాలి. 5 కిలోల సుడోమోనాస్‌ను వర్మీకం పోస్టు లేదా వేరుశనగ లేదా వేపపిండితో కలిపి ఒక వారం వుంచి మొక్కల మొదళ్ళ దగ్గర వేసుకోవాలి.

### జాతీయ వృక్షారోగ్య యాజమాన్యసంస్థ

జీవనవైవిధ్యం, సాంకేతిక పరిజ్ఞానం మేలుకలయికతో రూపొందించిన వివిధ జీవ నియంత్రణ పద్ధతులు అనుసరించి పంటల సాగుపై జాతీయ వృక్షారోగ్య యాజమాన్య సంస్థ కావలసిన రైతుబృందాలకు శిక్షణ అందజేస్తుంది. ఫలితంగా విషరసాయనాల అవశేషాలు లేని నాణ్యమైన ఆహారం వినియోగదారులకు అందుబాటులోకి వస్తుంది.నేల, ఆరోగ్యంతో పాటు రైతు ఆరోగ్యం,సమాజారోగ్యానికి పునాదులు వేసే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేస్తుంది. పంటల సాగు ఖర్చును విపరీతంగా పెంచుతున్న విషరసాయనాలకు స్వస్తి చెప్పి మేలైన సాగు పద్ధతులపై రైతులకు మరియు అధికారులకు శిక్షణ ఇచ్చే స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన కేంద్రప్రభుత్వ సంస్థ సేవలు ఉపయోగించుకుందాం.

లక్షలాది మంది రైతుల ఆలోచనా విధానాన్ని మార్చడం అంత సులభం కాదు అనేది ఒక అభిప్రాయం అయితే తాను ఆశించిన ప్రయోజనాలను అందించే మార్గాలను చూపిస్తే తప్పక మారుతాడు. క్రిమి సంహారకాలు అంటే కేవలం రసాయనాలతో తయారైనవే కాదు వృక్షసంబందమైన కషాయాలు కానుగ, వేప, సీతాఫల నూనెలు కూడా ఈ కోవలోకే వస్తాయి. వీటితోను పంటలను ఆశించే చీడపీడల నివారణ, నియంత్రణ పూర్తి స్థాయిలో సాధ్యమే.

చీడపీడలను నివారించడానికి ఉపయోగపడే మిత్రకీటకాలను పెంచి పోషించే పద్ధతులను వివిధ జీవరసాయనాలను రైతు స్థాయిలో ఉత్పత్తి చేసుకునే విధానాన్ని పై సంస్థలో శిక్షణ అందజేస్తున్నారు.

ఈ శిక్షణ ద్వారా రైతులు బయట వందల రూపాయల ఖర్చుతో కొనే ట్రైకోడెర్మావిరిడి, సూడోమోనాస్,మైకోరైజాలను కేవలం కొద్ది రూపాయల ఖర్చుతో స్వతంగా తయారు చేసుకొనవచ్చు. కనీసం 30 మంది రైతులు బృందంగా ఏర్పడి సంప్రదిస్తే శిక్షణ రుసుము ఏమి లేకుండా ఉచిత శిక్షణ ఇస్తారు. అయితే రానుపోను చార్జీలు, భోజన ఖర్చులు రైతులే భరించుకోవాలి.కేవలం ఉచిత వసతి మాత్రమే సంస్థ వారు ఏర్పాటు చేస్తారు.

అడవులలో పెరిగే వివిధ వృక్షాలకు ఎవరు ఎరువులు వేశారు, ఎవరు మందులు కొట్టారు. వందల సంవత్సరాలు ఇవి జీవిస్తున్నాయి ఎలా? కేవలం భూమి సమతుల్యంతోనే జాతీయ వృక్షారోగ్య యాజమాన్య సంస్థ, రాజేంద్రనగర్ - హైదరాబాద్ వారి సహకారంతో.....

*సంప్రదించవలసిన చిరునామా :*

**జాతీయ వృక్షారోగ్య యాజమాన్య సంస్థ**
(ఎన్.ఐ.పి.హెచ్.ఎ)
పశువైద్య కళాశాల ఎదురుగా, రాజేంద్రనగర్, హైదరాబాదు

*సంప్రదించవలసిన శాస్త్రవేతల చిరునామాలు:*

**ఇ.ఆర్.జి.శంకర్,** జాయింట్ డైరెక్టర్‌రిజిస్ట్రార్
ఫోన్.నం.96763 48044 లేదా 040-24013346

**డా॥యన్.శ్రీనివాసరావు,** సహాయసంచాలకులు
ఫోన్.నం.89787 78724 లేదా 040-24015053

వెబ్‌సైట్.www.niphm.gov.in

**- జి.జయపాల్‌రెడ్డి,** *సలహాదారుడు*
*సహజవనరుల యాజమాన్య కేంద్రం*
*అపార్డ్*

# సాంకేతిక స్వావలంబనతో ఆర్థికవృద్ధి-
# ఈ పరిణామం దేనికి సంకేతం ?

**భారతదేశ ఆర్థికాభివృద్ధి ఇటీవల చోటు చేసుకున్న పునర్జీవనపై విస్తృత చర్చలు, సమాలోచనలు జరిగాయి. భారతదేశాన్ని ప్రపంచంలో శీఘ్రగతిని అభివృద్ధి చెందుతున్న రెండవ దేశంగా పరిగణించారు. అయితే ఇటీవలి కాలంలో ఈ వృద్ధిరేటు కొంత తగ్గింది. సాంకేతిక విజ్ఞానాభివృద్ధి దేశ పటిష్ఠ ఆర్థిక వృద్ధి కారకాలలో ఒకటిగా ఉందని అనేక అధ్యయనాలు వెల్లడించాయి. దేశంలోని శాస్త్ర,సాంకేతిక విజ్ఞాన వ్యవస్థలో గణనీయమైన మార్పులు వచ్చాయి. ఇటీవలి సంవత్సరాలలో దేశంలో నూతన కల్పనల పరంగా కానివచ్చిన పెరుగుదల గురించి ఎంతో చర్చించాయి. ఇందుకు దిగువ తెలిపిన అంశాలు కారణ భూతమై ఉండవచ్చు.**

సేవల రంగంలో ప్రత్యేకించి ఆరోగ్య సంరక్షణకు సంబంధించి వినూత్న విధానాలు చోటు చేసుకున్న పెక్కు సందర్భాలున్నాయి.

ప్రస్తుతం, సేవారంగం జిడిపిలో మూడింట రెండు వంతులుగా ఉంది.సేవ, తయారీ రంగాలు రెండూ కూడా బాగా పనిచేస్తున్నాయి. దేశ విధాన రూపకర్తలు, సాంకేతిక విజ్ఞాన కార్యకలాపాలకు సంబంధించిన విధాన పత్రాలలో 'నూతన కల్పన' అనే స్పష్టమైన పదాన్ని చాలా కాలం ప్రయోగించలేదు. 'నూతన కల్పన' అనే పదాన్ని మొట్టమొదటిసారిగా 2008 లో జాతీయ నూతన కల్పనల చట్టమనే విధాన పత్రంలో ఉపయోగించారు. దేశం మరింత వినూత్న రీతిలో కనీసం కొన్ని పరిశ్రమల విషయంలో పురోగమిస్తున్నదని విధాన రూపకర్తలు వ్యాపార వర్గాలు భావిస్తున్న సంగతి ఇది సూచిస్తుంది.

### దేశంలోని ఉత్పాదనలో పరిజ్ఞాన ఆధారిత పెరిగింది

ప్రస్తుతానికి మొత్తం ఎన్‌డిపిలో ఇది సుమారు 14 శాతం. దీనిలో అధికభాగం సేవారంగం నుంచి లభించింది. పరిజ్ఞాన ఆధారిత ఉత్పత్తి రంగంలో వృద్ధి మొత్తం ఆర్థిక వ్యవస్థ వృద్ధి కంటే మించి ఉండటం గమనార్హం. కొత్త కంపెనీలలో అధికభాగం ఈ రంగానికి చెందినవిగా ఉన్నాయి. ఈ రంగానికి చెందిన అనేక సంస్థలు సుమారు ఏడు సంవత్సరాలుగా ఏర్పాటయ్యాయని వివరాలు తెలుసుకున్నాయి. ఆర్థిక సంస్కరణలను 1991 లో అమలు పరిచారు. అందువల్ల కార్యరూపం ధరించిన అన్ని పారిశ్రామిక ప్రతిపాదనలోని సాంకేతిక విజ్ఞాన అంశాలు ద్వారా ఈ ధోరణి వ్యక్తమయింది.జౌళి, మరికొన్ని ఇతర పరిశ్రమలు మినహా రసాయనాలు, ఇంధనం, విద్యుత్ పరికరాలు వంటి రంగాలలోని సాంకేతిక విజ్ఞానం లక్ష్యంగా గల పరిశ్రమల నుంచే కొత్త ప్రతిపాదనలు అధికంగా వస్తున్నాయి.

### భారతదేశం నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ) పెరిగింది.

1993 లో 2 మిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న ఈ పెట్టుబడి 2010-11 నాటికి సుమారు 17 మిలియన్ అమెరికన్ డాలర్లకు పెరిగింది.భారతీయ కంపెనీలు విదేశాలలో చేపట్టిన కొన్ని అత్యాధునిక సాంకేతిక విజ్ఞాన ఆధారిత పరిశ్రమలు దీనిలో చేరివున్నాయి. ఈ సంస్థల మనుగడ గురించిన సమాచారం లభ్యం కావడంలేదు. మన దేశం నుంచి ఎఫ్‌డిఐలు తక్కువగా ఉండేవి కాగా, 2005ల తరువాత ఈ పెట్టుబడి బాగా అధికమైంది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ క్రిందికి వచ్చే తయారీ రంగంలోని సాంకేతిక విజ్ఞాన ఆధారిత సంస్థలకు ఈ పెట్టుబడులలోని అధికభాగం వెళ్ళింది.

భారతీయ సంస్థలు అట్టి సామర్థ్యాలను, స్థోమతలను సృష్టించాయి. అట్టి సంస్థలు గతంలోనే ఆవిర్భవించి, క్రమంగా వృద్ధి చెందుతూ వచ్చాయి. ఏకానామిస్టు (2009) పత్రిక ప్రకారం, విదేశీ కంపెనీలలో పెట్టుబడి పెట్టేందుకు సాంకేతిక విజ్ఞాన వినియోగం బలీయహేతువుగా వర్తిస్తోంది. యూరప్‌లోని రెండవ అతిపెద్ద ఉక్కు కర్మాగారం (స్టీల్ ప్రొడ్యూసర్) కోరస్, దీని వార్షిక రాబడి సుమారు 12 బిలియన్ డాలర్లు. టాటా స్టీల్స్ దీనిని కొనుగోలు చేయడానికి ముందు, దానికి ఒక్క అమెరికన్ పేటెంటు కూడా లేదు. దీనిని స్వాధీనం చేసుకోవడానికి 80 పేటెంట్లనే కాకుండా సుమారు వేయి మంది పరిశోధన సిబ్బందిని కూడా స్వీకరించింది.

కాబట్టి సాంకేతిక వృత్తి పదజాలంలో క్రియాశీల లక్ష్యాలు అని వ్యవహరించే విదేశీకం కంపెనీల సేకరణలో పెరుగుతున్న సంఖ్య ఆ విధంగా సేకరించిన సంస్థల సాంకేతిక విజ్ఞాన సామర్థ్యాన్ని భారతీయ కంపెనీలకు గణనీయంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. తద్వారా అవి ప్రారంభ దశ నుంచి అలాంటి సామర్థ్యాలను కలిగి వుండే అవసరం లేకపోయింది. విలీనాల విషయాలలో కూడా ఇదే మాదిరి పరిస్థితి ఎదురైంది.

ఉన్నత సాంకేతిక రంగాలలో మనదేశం మరింత పోటీ పడుతున్నది. తయారైన వస్తువు ఎగుమతులలో స్వల్ప సాంకేతిక విజ్ఞాన ఉత్పత్తులే

అధికంగా వున్నప్పటికీ, ఉన్నత సాంకేతిక ఉత్పత్తులు గత 20 సంవత్సరాలలో రెట్టింపు అయ్యాయి. మన దేశం 2005 నుంచి ఐటి సేవలలో ప్రపంచంలో కెల్లా అతిపెద్ద ఎగుమతిదారుగా నిలిచింది అప్పటి నుంచి మనదేశం ఆ స్థానాన్ని నిలబెట్టుకుంటూనే వుంటున్నది. ఐటి సేవల ఎగుమతులు 2011-12లో 62 బిలియను డాలర్లు మేరకు ఉన్నాయి. మన దేశంలో ఎయిరోస్పేస్ ఉత్పత్తుల ఎగుమతులు, 15శాతంగా వున్న ప్రపంచ ఎగుమతులతో పోలిస్తే, ఏడాదికి 74శాతం రేటు చొప్పున పెరుగుతున్నాయి. మన దేశం అంతరిక్ష నౌకల రూపకల్పన తయారీలో గణనీయమైన సాంకేతిక విజ్ఞాన సామర్థ్యాన్ని కలిగి వుందనే ఖ్యాతి గడించింది. ఇప్పుడు, రిమోట్ సెన్సింగ్‌లో ప్రపంచంలోని అగ్రగామి దేశంగా పేరు పొందింది. ఫ్యూట్రాన్ వారి 2011లో స్పేస్ కాంపిటీటివ్‌నెస్ ఇండెక్సులోని పదినమోదుల ర్యాంకిగు ప్రకారం, మన దేశం కొరియా, ఇజ్రాయిల్, బ్రెజిల్ కంటే స్థానంలో వుంది. అయితే ఈ రంగంలో వినూత్న ప్రయోగాలు పరిశ్రమ రంగం కంటే ప్రభుత్వ రంగం నుంచే అధికంగా వున్నాయి. భద్రతా అంశాన్ని ప్రస్తావిస్తూ ఎయిరోస్పేస్ పరిశ్రమలో వినూత్న విధానాలను సమకూర్చే ప్రయత్నాలను భారత ప్రభుత్వం ప్రోత్సహించలేదని నా భావన.

అవసరమైన అన్ని సదుపాయాలు వున్నప్పటికీ, పౌర ఎయిరో స్పేస్ రంగంలో మనదేశం ప్రముఖ పాత్ర పోషించలేకపోవడానికి ఇది కారణమవుతుంది. అయితే, ఈ పరిస్థితి మారబోతున్నది విమానాల విడి భాగాలు, ఇతర పరికరాలకే ఎగుమతులు పరిమితమైనప్పటికీ కూడా, మనదేశం నుంచి ఎయిరోస్పేస్ ఎగుమతులు ఇటీవలి కాలంలో ఎన్నో రెట్లు పెరిగాయి. ఈ రంగంలో సుమారు 300 చిన్న మధ్య తరహా సంస్థలు, తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. మనదేశం ఎయిరోస్పేస్ పరిశ్రమలో ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా క్రమక్రమంగా రూపుదిద్దుకుంటున్నది.

## మన దేశం మితవ్యయ నూతన కల్పనలకు కేంద్రంగా వుంది

అనేక మిత వ్యయ నూతన కల్పనలు మన దేశంలోనే రూపుదిద్దుకున్నాయి. ప్రస్తుతమున్న ఉత్పత్తులలో కొత్త నమూనాలు (ఉదాహరణకు, నానోకారు, స్వచ్ వాటర్ ఫిల్టర్, చోటీ కూల్ రిఫ్రిజరేటరు) లేదా సేవలు (ఉదాహరణకు అరవింద్ ఐ క్లినిక్, తక్కువ ఖర్చుతో గుండె శస్త్ర చికిత్సలకోసం నారాయణ హృదయాలయ, తక్కువ ఖర్చుతో ప్రసూతి సంరక్షణ కోసం లైఫ్ స్ప్రింగ్ ఆసుపత్రి) వంటివి ఆవిర్భవించాయి.

వ్యాపార సంస్థల (బి2బి) మధ్య అనేక నూతన కల్పనలు కూడా వున్నాయి. ఉదాహరణకు, ఈనాడు అనేక మంది ప్రజలు అనుసరిస్తున్న ప్రపంచవ్యాప్త బట్వాడా ధోరణి సమర్థవంతంగా కొనసాగుతోంది. రోజు రోజుకు మనదేశంలో జరుగుతున్న ప్రాసెస్ విధానం వ్యాపారం దినదినాభివృద్ధి చెందడానికి తావిచ్చింది. ఇవి పైకి కనిపించని మార్పులు. కాని, ఇవి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పరంగా ముమ్మర వ్యాపార విలువలను సృష్టించాయి.

ఇండియన్ ఎయిరో స్పేస్ టెక్నాలజీస్ & ఇండస్ట్రీస్ సొసైటీలో 2009లో 300 మంది సభ్యులు వున్నారు. ఇది 1991లో ఏర్పాటయింది. దీనిప్రధాన కేంద్రం బెంగుళూరు. ఈ సొసైటీ ఎయిరోస్పేస్‌లో పరిశోధన అభివృద్ధి (ఆర్ & డి), తయారీ, మద్దతు సేవలను అందుబాటులోకి తెస్తున్నది. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఎయిరోస్పేస్ పరిశ్రమతో సంబంధమున్న ప్రభుత్వ రంగం, ప్రయివేటు రంగం పరిశ్రమలు, సంస్థలు దీనిలో సభ్యులుగా చేరారు.

## సాంకేతిక విజ్ఞాన అభివృద్ధిని నిర్ధారించడం

అభివృద్ధి చెందుతున్న దేశంలో సాంకేతిక విజ్ఞాన అభివృద్ధికి విదేశీ సాంకేతిక విజ్ఞానం స్వీకరించడంతోపాటు దేశీయ సాంకేతిక విజ్ఞాన, కృషి దోహదం చేస్తుంది. టెక్నాలజీకి రూపకల్పన చేసేందుకు కంపెనీలు, పరిశోధన సంస్థలు ఖర్చు చేసే ఆర్థిక వనరుల పరిమాణం ఆధారంగా దేశీయ సాంకేతిక విజ్ఞాన అభివృద్ధిని లెక్కకడతారు. పరిశోధన అభివృద్ధిపై అయ్యే వ్యయాల విశ్లేషణ ద్వారా దీనిని నిర్ధారిస్తారు. అయితే, ఈ పెట్టుబడి వల్ల అన్ని సందర్భాలలోను కొత్త ఉత్పత్తులు, ప్రాసెస్‌లు రూపొందించకపోవచ్చు. నూతన కల్పనలు కాకుండా కేవలం ఉత్పాదకాలను మాత్రమే నిర్ధారించే సమస్యను అధిగమించడానికి పేటంట్ల ధోరణులను అధ్యయనం చేశారు. నూతన కల్పనల ఫలితాలను నిర్ధారించేందుకు పేటెంటు కౌంట్లు ఉత్తమ సాధనం. ఎంఎన్‌సిలు, వాటి అనుబంధ కంపెనీలు వాటికి అనుబంధించని కంపెనీలు వాటికి అనుబంధించని కంపెనీ ల మధ్య కుదుర్చుకున్న విదేశీ సాంకేతిక ఒప్పందాల సంఖ్యనుబట్టి విదేశీ టెక్నాలజీ స్వీకరణను నిర్ధారిస్తారు. మొదట, దేశీయ టెక్నాలజీకల్ అభివృద్ధిలో ఇటీవలి ధోరణుల గురించి, ఆ తర్వాత విదేశీ టెక్నాలజీ స్వీకరణపై ఇటీవలి వైఖరి గురించి చర్చిద్దాం.

## భారతదేశంలో దేశీయ సాంకేతికాభివృద్ధి

### (అ) పరిశోధన - అభివృద్ధి ధోరణులు

1991లో ఆర్థిక వ్యవస్థ సరళీకరణ ప్రారంభమైనప్పటి నుంచి దేశంలో జిఇఆర్‌డి ఉజ్జాయింపు వాస్తవ పురోగతి రేట్లు తగ్గాయి. దేశం మొత్తంమీద పరిశోధన కార్యకలాపాలు సుమారు 0.80శాతంగానే వున్నాయి. మరోవైపు చైనాలో జిఇఆర్‌డి/జిడిపి దామాషా రెట్టింపుకు మించి అంటే 1.42 శాతంగా వుంది. ఈ అంకెలను అన్వయించుకోవడంలో జాగ్రత్త వహించవలసి వుంది. అంటే, దేశ పరిశోధన కార్యకలపాల లోని విచిత్ర పరిస్థితుల మూలంగా ఆర్ & డిలో మొత్తం మీద పెట్టుబడి తగ్గింది. కాగా, వ్యాపార సంస్థల ఆర్ & డి పెట్టుబడి పెరిగింది. వీరి పెట్టుబడి 1991లో 14శాతం మాత్రమే వుండగా ఇప్పుడు సుమారు 30శాతానికి పెరిగింది. ఈ రంగంలో

చైనాలోని వ్యాపార సంస్థలు 71శాతం మేరకు పెట్టుబడి పెడుతున్నాయి. ప్రభుత్వ పరిశోధన సంస్థల వాటా 19శాతం మాత్రమే. ప్రయివేటు రంగం నిర్వహించే ఆర్ & డిలో వారి వాటా పెరగడమన్నది వాంఛనీయమైన ధోరణి. ఎందుకంటే ఆ సంస్థలు ప్రభుత్వ రంగం కంటే త్వరితంగా తమ పరిశోధన ఫలితాలను ఉత్పత్తులు, ప్రాసెస్‌ల రూపంలోకి మార్చగలుగుతాయి.

ప్రాథమిక అనువర్తిత, ప్రయోగాత్మక అభివృద్ధి మొదలైన వాటి రూపంలో పనిని బట్టి జిఇఆర్‌డి విభజన ప్రకారం ప్రాథమిక పరిశోధనకు వినియోగించే పైకం మొత్తం జిఇఆర్‌డిలో సుమారు 18శాతం నుంచి 2006లో 26శాతానికి పెరిగింది. దేశంలో ఆర్ & డి పై ప్రభుత్వ వ్యయం అణుఇంధనం, రక్షణ, అంతరిక్షం, ఆరోగ్య వ్యవసాయ రంగాలపై దృష్టి సారిస్తోంది.

ప్రభుత్వ పరిశోధన ఫలితాలు పరిమితంగానే పౌర వినియోగార్థం ఉపకరిస్తున్నాయి. ఇటీవల కాలంలో ప్రభుత్వం సాంఘిక ఆర్థిక లక్ష్యాలకు పరిశోధన ఫలితాలను వినియోగించేందుకు కృషిచేస్తోంది. ప్రత్యేకించి, పర్యావరణ పరిరక్షణ, సాటిలైటు కమ్యూనికేషన్లు మొదలైన వాటి అభివృద్ధితో అంతరిక్ష పరిశోధన రంగంలో కృషి సత్ఫలితాల నివ్వసాగింది.

దేశంలో జరిగిన ఆర్ & డి లు ఉన్నత విద్యారంగానికి సంబంధించిన కృషి స్వల్పంగానే వుంది. అయితే, వాస్తవానికి ఈ రంగం క్రింద 1909లో బెంగుళరులో ప్రారంభించిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌ని ప్రస్తుతమున్న ఎనిమిది ఇండియాన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ 200కు పైబడిన విశ్వవిద్యాలయాలు వున్నాయి. ఒక విధంగా ఆలోచిస్తే దేశంలో ఉన్నత విద్యారంగం టెక్నాలజీ వనరు కాదు. (పరిశ్రమతో ఐఐటిలు నిర్వహించిన కాంట్రాక్టు పరిశోధన సంగతేమిటి?) అయితే దేశ పరిశోధన వ్యవస్థలో ఇతర రంగాల నిమిత్తం మానవ వనరుల పరంగా ఇది ముఖ్యమైన ఆధారం అని చెప్పాలి.

కాబట్టి పరిశ్రమరంగం ముఖ్యంగా ప్రయివేటు కంపెనీలే ఇది వరకటి కంటే ఎక్కువగా ఆర్ & డిని నిర్వహిస్తున్నాయి. ప్రస్తుతానికి ప్రయివేటు కంపెనీలు ప్రభుత్వ సంస్థలకంటే నాలుగు రెట్లు అధికంగా ఆర్ & డిపై ఖర్చు చేస్తాయి. ప్రభుత్వ పరిశోధన సంస్థలు జిఆర్ఐలు తో పోలిస్తే వాటికంటే దాదాపు మూడు రెట్లు అధికంగా ఖర్చు చేస్తాయి. మరో మాటలో చెప్పాలంటే దేశంలోని ప్రయివేటు సంస్థలు దేశ నూతన కల్పన విధానం దిశగా పురోగమిస్తున్నాయి.

వ్యాపార సంస్థలు, తమ ఆర్ & డి వ్యయం గురించి శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖకు నివేదించవలసి వుంటుంది. ఆర్ & డిలో పెట్టుబడి పెడుతున్న ఏవైనా వ్యాపార సంస్థలు మనదేశంలో లభ్యమయ్యే పన్ను ప్రోత్సాహకాలను పొందడానికై తమ ఆర్ & డి వ్యయాన్ని అధికం చేసి చూపడానికి ప్రయత్నించే అవకాశం వుంది. కాబట్టి, ఈ విషయంలో వాస్త పరిస్థితి కొందరు ప్రశ్నించవచ్చు. ఈ పన్ను ప్రోత్సాహకాలను వారు నిర్వహించే ఆర్ & డికి జోడిస్తారు. ఒక్కొక్క వ్యయాన్ని అధికంగా చూపితే చూపవచ్చు. అయితే ఈ అనుమానానికి తగిన ఆధారాలు లేవు. ఈ అంశాన్ని సరిచూసే నిమిత్తం, ఆర్ & డి పెట్టుబడిని 1991-2003 సం.రాల దేశ ఆర్థిక వ్యవస్థ పర్యవేక్షణ కేంద్రం అందించిన వివరాలతో సరిపోల్చి చూశారు. 1990 దశకం కంటే 1991-2003 లో ఆ శాఖ నివేదించిన స్థాయి అధికంగా వున్నట్లు ఈ పోలిక తెలుపుతున్నది. ఈ వ్యత్యాసం అటు తరువాత కాలంలో తగ్గడం ప్రారంభించింది. అంతేకాక, ఈ రెండు ధోరణులు ఒకేదిశగా పయనించాయి. ప్రయివేటు కంపెనీలు చేసే ఆర్ & డి వ్యయంలో పెరుగుదుల గణాంక వివరాల పనే అనడం సబబుగా తోచడంలేదు.

నాలుగు పరిశ్రమలు ఆర్ & డిలో అత్యధిక పెట్టుబడి పెట్టాయి. వాటిలో ఫార్మాస్యూటికల్, ఆటోమోటివ్ పరిశ్రమలు అగ్రస్థానంలో నిలుస్తాయి. వాస్తవానికి దేశంలో జాతీయ నూతన కల్పనల వ్యవస్థను ఫార్మాస్యూటికల్ పరిశ్రమే నడుపుతున్నదని కొన్నిసందర్భాలలో భావించారు.

జిఆర్ఇడి పెరగకపోయినప్పటికీ ప్రయివేటు రంగంలో ఫార్మాస్యూటికల్ పరిశ్రమే ఆర్ & డి కోసం అధిక మొత్తాన్ని వ్యయపరుస్తున్నది. ఈ ఒక్క ఉదాహరణ ఆధారంగా దేశంలోని యావత్ పారిశ్రామిక రంగం 1991 నుంచి మరింత నూతన కల్పనలను సృష్టిస్తోందని చెప్పడానికి తగినంత సాక్ష్యాధారాలు లేవు. కాని, దేశంలోని ఫార్మాస్యూటికల్ పరిశ్రమ ఎన్నెన్నో వినూత్న కల్పనలకు దారి తీసిందని చెప్పవచ్చు. ఈ వాదనను మరికొంత వివరిస్తాను. దరఖాస్తు చేసిన మంజూరైన పేటెంట్ సంఖ్యను ఈ సందర్భంగా ప్రస్తావించవలసి వుంటుంది.

**ఆ) పేటెంటు ధోరణులు**

దేశంలోని ఆవిష్కర్తలకు మంజూరైన పేటెంట్లు సంఖ్యానే నూతన కల్పన లేదా సాంకేతికాభివృద్ధికి ప్రామాణికంగా పరిగణిస్తారు. మనదేశంలోని ఆవిష్కర్తలు దేశంలోగాని లేదా విదేశాలలోగాని అంటే అమెరికా పేటెంటు అండ్ ట్రేడ్ మార్కు కార్యాలయం (యుఎస్‌పిటిఐ) నుంచి గాని పేటెంట్లను పొందవచ్చు. ముఖ్యంగా గత దశాబ్ద కాలంలో దేశంలోను విదేశాలలోను పేటెంటు పొందడం గణనీయంగా పెరిగింది. అయితే దేశంలోను యుఎస్‌పిటిఓలోను పేటెంటు కోసం దరఖాస్తు చేసుకున్న మూడింట రెండు వంతుల కంపెనీలు మన దేశం నుంచి తమ కార్యాకలాపాలను నిర్వహిస్తున్న విదేశీ కంపెనీలేనని ఈ పేటెంట్లు యాజమాన్యం గురించి జరిపిన సవివరమైన విశ్లేషణ వెల్లడించింది. మనదేశంలో సైన్సు, ఇంజనీరింగు రంగాలలో తక్కువ వ్యయానికి మానవ వనరులు లభ్యమవడం. మనదేశ పేటెంటు విధానంలో ట్రిప్స్ (టిఆర్‌పిఐఎస్) నిబంధన ద్వారా సమర్థమైన బౌద్ధిక

సంపద లభ్యమవడం పట్ల ఆ విదేశీ కంపెనీలు ఆకర్షితులయ్యాయి. బహుళ జాతీయ కంపెనీలు మనదేశంలో తమ ఆర్ & డి కార్యకలాపాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ, వాటి ఫలితాల ఆధారంగా పేటెంట్లను పొందుతున్నాయి. భారతీయ రిజర్వు బ్యాంకు రూపొందించిన కొన్ని అంచనాల ప్రకారం మనదేశంలో మొత్తం పారిశ్రామిక ఆర్ & డిలో 20శాతం మేరకు పరిశోధనలను విదేశీ కంపెనీలే నిర్వహిస్తున్నాయి. దీనిని బట్టి మనదేశం నూతన కల్పనలకు కాక, నూతన కల్పన కార్యకలాపాలకు ముఖ్యమైన స్థావరంగా మాత్రం అవుతున్నదని భావించవలసి వుంటుంది.

**ఇ) ప్రచురణల ధోరణులు**

థామసన్ రైటర్స్ వెబ్ ఆఫ్ సైన్స్ ప్రకారం, 2000 సంవత్సరం నుంచి దేశంలోని ప్రచురణ విషయంలో గణనీయమైన పెరుగుదల ఏర్పడింది. 1998లో 16,500 ప్రచురణలు మాత్రమే మనదేశంలో వెలువడ్డాయి. 2007 నాటికి 30వేల ప్రచురణలు వెలువడ్డాయి. ప్రచురణల పరంగా మన దేశం అత్యధిక వృద్ధిరేటును సాధించింది. వివిధ రంగాలలో వైవిధ్యమైన ప్రచురణలు వచ్చాయి. రసాయన శాస్త్రం వ్యవసాయ విజ్ఞానశాస్త్రం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

## విదేశీ టెక్నాలజీలపై ఆధారపడడం

ట్రిప్స్ (వర్తక సంబంధ మేధో పరహక్కులపై ఒప్పందం) అమలుపై జరిపిన చర్చలలో ఎన్నో ముఖ్యమైన ప్రకటనలను చేశారు. వీటితో మనదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ హక్కుల రివర్సు ఇంజనీరింగును అసాధ్యమయ్యే మేరకు కట్టుదిట్టం చేయగలమనేది ఆ ప్రకటనలలో ఒకటి. ఎం.ఎన్‌సిలు అభివృద్ధి చెందుతున్న దేశాలలో నెలకొనివున్న అనుబంధంకాని కంపెనీలకు మునుపటికంటె మరింత స్వేచ్ఛగా టెక్నాలజీని బదిలీ చేయడానికి ఈ పరిస్థితి దోహదపడుతుంది. ఇప్పుడు ట్రిప్స్ అమలుతో ఐపిఆర్ విధానాలు కట్టుదిట్టమవడంతో ఎంఎన్‌సిలు మనదేశంలోని వాటికి అనుబంధంకాని కంపెనీల మధ్య కుదుర్చుకునే సాంకేతికి సహకార ఒప్పందాల సంఖ్య బాగా పెరగవచ్చు.

ట్రిప్స్ అమలుకాలం, ఆర్థిక సరళీకరణ కాలం ఒకదానితో ఒకటి కలిసి వచ్చాయి. ఈ సరళీకరణలో భాగంగా ప్రభుత్వం షరతులను ఇది వరకే సడలించింది. తద్వారా, విదేశీ సంస్థలు భారతీయ కంపెనీల మధ్య పరస్పర సాంకేతిక సహకార ఒప్పందాలు మున్నెన్నడూ లేనివిధంగా లాంఛన ప్రాయ ఆమోద ప్రక్రియ ద్వారా ఈ సహకార ఒప్పందాలు జరుగలేదు. అంతేకాక రాయల్టీ చెల్లింపులు సాంకేతిక పరిజ్ఞాన రుసుములపై నిర్ణయించిన గరిష్ట పరిమితులను గణనీయంగా పెంచారు. అభివృద్ధి చెందిన దేశాల సంస్థల నుంచి టెక్నాలజీని దిగుమతి చేసుకునే నిమిత్తం భారతీయ కంపెనీలు అనుసరించే సంప్రదాయ పద్ధతికి అంటే అధిక సంఖ్యలో ఒప్పందాలు కుదుర్చుకునే పద్ధతికి - ఇవి దోహద పడి వుండేవి. దీనిని పరిశీలించడానికి వీలుగా ఎంఎన్‌సిలు, భారతీయ కంపెనీల మధ్య కుదిరిన లైసెన్సింగు కాంట్రాక్టుల సంఖ్యను గమనించడానికి రెండు వేర్వేరు పద్ధతులపై వివరాలను సేకరించాం. సహకార ఒప్పందాల మొత్తం సంఖ్యలోను, మొత్తం మీద ఎటువంటి ఈక్విటీ చెల్లింపులు చేయనవసరంలేని సహకార ఒప్పందాలు వాటిలోను ఇప్పుడు లభ్యమయ్యే వివరాలను సంకలనం చేశాం. సంపూర్ణ సాంకేతిక సహకారం ఒప్పందాల వాటా కొద్దికాలంగా క్రమేపి తగ్గిపోతున్నది.

భారతదేశంలో తమ స్వంత అనుబంధ సంస్థలను అనుమతించి నట్లయితేనే ఎంఎన్‌సిలు మనదేశంలోని కంపెనీలకు టెక్నాలజీలను బదిలీ చేయడానికి ఇష్టపడుతున్నాయని ఇది స్పష్టంచేస్తోంది.

మనదేశం నుంచి ఈ వివరాలను విదేశాల నుంచి అమెరికా ఎంఎన్‌సిలు పొందిన రాయల్టీ రాబడుల వనరులతో ఈ విషయాన్ని సరిచూసుకోవచ్చు. ఆ ఎంఎన్‌సిలు విదేశాలలోని తమ స్వంత అనుబంధ సంస్థల నుంచే మూడింట రెండు వంతుల రాబడులను పొందుతున్నామని తెలుస్తున్నది. మొత్తం సహకార ఒప్పందాల సంఖ్య (జిడిపిలో యూనిట్‌కు రాయల్టీ చెల్లింపు) పెరుగుతూ వుండగా ఈ అత్యధిక లావాదేవీలు అంతర్గత ఫర్మ్ బదిలీలుగా వున్నాయి. అంటే, ఎంఎన్‌సిలు వాటికి అనుబంధం కాని సంస్థల మధ్యకాకుండా ఎంఎన్‌సిలు మనదేశంలోని వాటి అనుబంధ సంస్థల మధ్య బదిలీలుగా వున్నాయి.

## ముగింపు

మనదేశంలో ముఖ్యంగా గత ఐదేళ్ళలో ఆర్థికవృద్ధి చోటు చేసుకున్నదని మనం గమనించాం. ఒక విధంగా చెప్పాలంటే, ఇది సరైన పద్ధతిలో జరగలేదు. కొన్ని ప్రాంతాలకు, కొన్ని ఆదాయ వర్గాలకు ఇతరులకంటే ఎక్కువ ప్రయోజనం చేకూరింది. ఆర్థిక వృద్ధిని మరింత సమగ్రపరచడానికి వీలుగా ప్రభుత్వం శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగం పట్ల ఎంతో శ్రద్ధచూపుతున్నది. పదకొండవ పంచవర్ష ప్రణాళిక (2007-2012) కాలంలోవ ఆ రంగానికి బడ్జెట్ కేటాయింపును అత్యధికంగా పెంచింది. సాంఘిక ఆర్థిక లక్ష్యాల దిశగా ప్రభుత్వ రంగంలో నూతన కల్పనలను సృష్టించడానికి కూడా ప్రభుత్వం ఎంతో కృషిచేస్తున్నది.

మనదేశం అంతరిక్ష పరిశోధన, జీవశాస్త్రాలు ముఖ్యంగా బయోఫార్మాస్యూటికల్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలలో ఎంతో ముందంజవేసింది. దేశీయంగా ప్రాముఖ్యత సంతరించుకున్నప్పటికీ, మనదేశ టెక్నాలజీ వ్యవస్థలో విదేశీ కంపెనీల ప్రమేయం ఎంతగానో పెరిగింది. శాస్త్ర సాంకేతిక విజ్ఞాన సిబ్బంది ప్రమాణాలు సంఖ్యను మెరుగుపరచాలన్నదే మనదేశం ఎదుర్కొంటున్న ముఖ్య సవాలు విధాన రూపకర్తలు ఈ సమస్యపట్ల శ్రద్ధ వహించడం అదృష్టమని చెప్పాలి. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికై అనేక శక్తివంతమైన చర్యలు తీసుకున్నారు. మనదేశ ఎస్‌టిఐ వ్యవస్థ భవిష్యత్తు అనేది అవి ఎంత బాగా విజయవంతం మవుతాయో అన్న విషయంపై ఆధారపడి వుంటుంది.

**జి.ఎం.ఎస్. రావు**

# వ్యవసాయ వృద్ధికి - మార్పులకు సమతుల్యత

**అంతర్జాతీయ స్థాయిలో వాతావరణానికి సంబంధించిన చర్చల్లో భారత్ మొదటినుండి అనుసరిస్తున్న వైఖరి ఒకటే -వ్యవసాయరంగానికి సంబంధించిన ఏ చర్చయినా దానిలో సానుకూల మార్పులు తెచ్చేదిశగా ఉండాలి తప్పితే, దానిని నిరుత్సాహపరిచే దిశగా సాగకూడదనీ, వ్యవసాయరంగం చాలా ప్రధానమైన రంగం కావడం వల్ల ఉద్గారాల తగ్గింపు అనేది చర్చనీయాంశం కానేకాదనీ ప్రభుత్వం భావిస్తున్నది. దాన్ని తగ్గిస్తే జనజీవనం మీద దుష్ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుందనేది దాని భావన. ఇది నిజమేనా? ఈ రంగంలో అభివృద్ధికి, సానుకూల మార్పులకూ, తగ్గింపునకు మధ్య సమతుల్యత సాధించే అవకాశం ఏమైనా ఉందా? అనేక విషయాలను చర్చించడమే ఈ వ్యాస లక్ష్యం.**

### వ్యవసాయ - వాతావరణం

దశాబ్దాలుగా పారిశ్రామికీకరణ జరిగిన తరువాత కూడా భారతదేశం వ్యవసాయ దేశంగానే మిగిలిపోయింది. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయం మీద ఆధారపడిన ప్రజలశాతం తగ్గగా, 1980-2011 మధ్య మన దగ్గర వ్యవసాయం విపరీతంగా పెరిగినట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉంటే స్థూలజాతీయోత్పత్తిలో (జిడిపి) వ్యవసాయరంగం వాటా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తగ్గుతూ వచ్చింది. జిడిపి సూచనలకు భిన్నంగా భారత ఆర్థిక వ్యవస్థలో విధాన నిర్ణయాల్లో ఇది చాలా కీలక పాత్ర పోషిస్తున్నది. దేశంలోని మొత్తం శ్రామికశక్తిలో సగం వ్యవసాయరంగానిదే. జనాభాలో మూడింట రెండువంతులమందికి ఉపాధికల్పిస్తోంది. కానీ చాలాకాలంపాటు మన ద్రవ్యోల్బణానికి మన ఆహారోత్పత్తులే ప్రధాన కారణమయి, పేదరికం మరింత పెరగడానికికూడా దోహదం చేసింది.

వ్యవసాయోత్పత్తులను భారీగా ఎగుమతి చేస్తున్న దేశంగా ఒకవైపు భుజకీర్తులు తగిలించుకుంటూ, మరొవైపు పప్పుధాన్యాలు, వంటనూనెలవంటి నిత్యావసర దినుసులను దిగుమతి చేసుకుంటున్నాం. ఆహారోత్పత్తుల్లో స్వయం సమృద్ధి అనేది కనుచూపుమేరలో ఉన్న లక్ష్యమే అయినా సునిశితంగా చూస్తే ఆహార భద్రత ఇప్పటికీ మనకు ఓ సవాలే.

వాతావరణమార్పులు మనకు ఎక్కువ. అవి తీవ్రంగా ఉన్నప్పుడు చూపే దుష్ప్రభావం వ్యవసాయంలో నిరాశా నిస్పృహలను మరింత పెంచుతుంటుంది. మనదేశంలోని మొత్తం సాగుయోగ్యమైన భూమిలో 70 క్షామపీడిత ప్రాంతం, 12 శాతం వరదలపాలు, 8 శాతం తుఫానులకు అర్పితం అదీగాక ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ దిగుబడి కూడా తగ్గుతుంటుంది. ముఖ్యంగా వరి పంటకాలం తక్కువ కావడంతో ఆసియా దేశాల్లో ఈ పరిణామం ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఎక్కువ ఉష్ణోగ్రతల ప్రభావంతో అధిక దిగుబడినిచ్చే గోధుమ గంగామైదాన ప్రాంతాల్లో సగానికి సగం పడిపోయే ప్రమాదముంది. అలాగే జొన్న 2020నాటికి 2-14 శాతం వరకు తగ్గవచ్చు. ఇక 2050,2080 నాటికి పరిస్థితులు మరీ దారుణంగా ఉంటాయి. ఇప్పటికే ఆహారంలో అభద్రత ఎదుర్కొంటున్న వారు 25కోట్లు మంది ఉన్నారు. భూమి, నీరు, విద్యుచ్ఛక్తివంటి వనరులు తగ్గుతున్న పరిస్థితుల్లో ఆహారోత్పత్తుల్లో స్థిరత్వం సాధించడం ఒక సవాలే!

వాతావరణంలో మార్పులకు ఈ రంగం ఎక్కువ ప్రభావితం అవుతుండడంతో, దేశం మొత్తంమీద ఉద్గారాలలో దీని వాటా 17.6శాతంగా ఉన్నది. ఎరువుల ఉత్పత్తి, విద్యుచ్ఛక్తి వంటి వ్యవసాయ సంబంధమైనవి పరిశ్రమలను కూడా కలుపుకుంటే గ్రీన్‌హౌస్ వాయువుల్లో (జిహెచ్‌జి) దీని వాటా 30 శాతంమేర ఉంటుంది.

**వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన ఉద్గారాలు**

| | |
|---|---|
| పశుగణాలు | 212.10 |
| వరిసాగు | 69.87 |
| నేల నిర్వహణ | 3.40 |
| నూర్పిళ్ళ తర్వాత మొదళ్ళ కాల్చివేత | 6.61 |
| ఎరువుల నిర్వహణ | 2.44 |
| మొత్తం | 334.41 |

**వ్యవసాయ విద్యుత్‌వినిమయం : పరోక్ష ఉద్గారాలు**

| | |
|---|---|
| విద్యుత్ వినిమయం | 130.63 |
| ఇతరత్రా ఇంధనాల వినిమయం | 33.66 |
| ఎరువుల ఉత్పాదనలో ఇంధనం | 20.57 |
| మొత్తం | 184.86 |
| రెండూకలిపి మొత్తం | 519.27 |

అందువల్ల ఒక ఆర్థిక కార్యకలపాలకింద దీన్ని చూస్తే ఇది ఉత్పాదకలో తక్కువగా, కర్బనాల (కార్బన్) తీవ్రతలో అత్యధికంగా ఉంటున్నది. ఇది స్థిరత్వానికి దారితీసే పరిణామం మాత్రం కాదు.

**వర్తమాన వ్యూహాలు :**

కర్బనాల స్థాయిని తగ్గించడానికి మనం విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు, రవాణారంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. మరి ఇదే ప్రాధాన్యత వ్యవసాయరంగానికి ఇస్తున్నామా?

వాతావరణ మార్పులకు సంబంధించిన జాతీయ కార్యచరణ సమితి స్థిర వ్యవసాయాభివృద్ధిని ప్రోత్సాహించడంలో భాగంగా ఒక జాతీయ బృందాన్ని నియమించింది(ఎన్ఎంఎస్ఎ). పంటలు, పశు గణాలకు సంబంధించి వాతావరణ మార్పులకు తగినట్లుగా భారత వ్యవసాయరంగానికి చెందిన ఉత్పాదక వ్యవస్థలో మార్పులు తీసుకురావడం దీని ఉద్దేశం. దీని లక్ష్యాలతో కొంతమేర విజయం సాధించినా, పరిష్కారాల అన్వేషణలో విఫలమైంది. వనరులను సమర్థవంతంగా ఉపయోగించగల టెక్నాలజీని ప్రోత్సాహించే క్రమంలో వ్యవసాయరంగంలోని అవాంఛనీయ పరిస్థితులకు స్వస్తి చెప్పలేక పోయింది. నీటి వినియోగసామర్థ్యాన్ని ప్రోత్సహించి, రసాయనిక ఎరువుల విశృంఖల వినియోగాన్ని విస్మరించింది. అసలు ఈ వ్యూహాలన్నీ చాలా మటుకు కొత్త టెక్నాలజీని కొనుగోలుచేయగల స్తోమతనున్న కామందులకు పనికివచ్చేవిగా ఉన్నాయితప్ప చిన్న, సన్నకారు రైతులకు అందుబాటులోకి తెచ్చేటట్లుగా లేవు.

ఈ వ్యూహాలన్నీ కొత్త సాంకేతిక వినియోగానికి ఉద్దేశించినవే అయినా దీన్ని ఎలా నిర్వహించాలన్న దానిపై స్పష్టత లేదు. రుణాలు పొందాలన్నా, పెద్ద సంఖ్యలో ఉండే సన్నకారు, మధ్యతరగతి రైతులు ఈ సాంకేతికతను అందిపుచ్చుకునే రుణ సౌకర్యాలు, భీమావంటి అంశాల్లో స్పష్టత లేదు. వ్యవసాయ విధానాన్ని అందరికీ విడమర్చి చెప్పగల మానవ, సంస్థాగత సామార్థ్యాలు కూడా కొరవడ్డాయి. ఇటువంటి అనిశ్చిత వ్యూహాలు వ్యవసాయరంగంలో స్థిరమైన అభివృద్ధిని సాధించలేకపోయాయి.

ఇక నీరు, విద్యుచ్ఛక్తి వినియోగాన్ని తగ్గించే వ్యూహాలదీ ఇంచుమించు ఇదే పరిస్థితి, వ్యవసాయ రంగంలో గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలను పరిశీలనలోకి తీసుకుంటే డిమాండ్‌ను తగ్గించడమే తరుణోపాయమని తోచింది. మరో సంకుచిత నిర్ణయం- వ్యవసాయ పంపుసెట్ల సామార్థ్యాన్ని పెంచితే సరిపోతుందన్నారు. అంటే ఇప్పుడున్న సెట్లను తొలగించాలి. వాటి స్థానంలో అత్యధిక రేట్లు చెల్లించి కొత్తవి తెచ్చి పెట్టాలి. పోనీ వీటి ఉపయోగంలో ఏమయినా విద్యుచ్ఛక్తి ఆదా అవుతుందా! ఏమో! లక్ష్యం అయితే కనుచూపుమేరలో కనిపించడంలేదు.

గతానుభవాలనుబట్టి చూస్తే, 1 కోటి 85లక్షల పంపుసెట్లను దేశవ్యాప్తంగా మార్చడం అంత తేలిక పనిగా కనిపించడం లేదు. ఒకవేళ డిమాండ్‌బట్టి విద్యుచ్ఛక్తి సరఫరాను నియంత్రించే విషయంలో విజయం సాధించినా, విద్యుచ్ఛక్తి పొదుపు మాత్రం గగనకుసుమమే. కొత్తపంపులు తక్కువ విద్యుచ్ఛక్తితో ఎక్కువ నీరుతోడగలవు. కానీ రైతులకు మొదట కావలసింది విద్యుచ్ఛక్తి కాదు, నీరు అది అందినంత లోతుకు పోయి తోడాలి. లోతుకుపోయే కొద్దీ పంపుసెట్ల సామర్థ్యం పెంచాలి. విద్యుచ్ఛక్తి వినిమయం కూడా పెరుగుతుంది.

**కర్తవ్యమేమిటి? :**

మరిప్పుడేం చేయాలి? పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా తక్కువ వనరులతో అభివృద్ధి స్థిరంగా ఉండేటట్లు చూసుకోగలగాలి. అది జరగాలంటే మన వ్యవసాయంలో వాతావరణానికి అనుకూలించే ప్రగతి వ్యూహాలను మనం సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. అది జరగాలంటే సామాజిక, ఆర్థిక, రాజకీయ, పర్యావరణ రంగాలు విడివిడిగా కాక సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుంది.

**పశుగణాల నిర్వహణ :**

విధానపత్రాల్లో ఎక్కువ కనిపించకపోయినా కలవరపడాల్సిన అంశం ఒకటుంది. అది వ్యవసాయరంగంలోని ఉద్గారాలలో 40శాతం పశువులకు సంబంధించినవి. పశుగ్రాసం, మందలో పశువుల సంఖ్య తగ్గింపు, పునరుత్పత్తి పద్ధతుల సక్రమ నిర్వహణవంటి చర్యల ద్వారా ఉద్గారాలను తగ్గించవచ్చు. పశుసంపదనూ పెంచవచ్చు.

**జలమే బలం :**

వ్యవసాయానికి నీరే ఆధారం. ఇప్పుడే సేద్యానికి నీరు తక్కువగా ఉంది. మున్ముందు ఇంకా తగ్గుముఖం పడుతుంది అదీకాక అస్తవ్యస్త సేద్యపు విధానాలతో ఉద్గారాల సంఖ్య కూడా పెరిగిపోతున్నది. దీనికి పరిష్కారం- బిందు లేదా తుంపర నీటితో సాగుచేయడం ఒక పద్ధతి కాగా వర్షాధారిత సాగుమరొకటి. మూడోది-భూగర్భ జలసంపదను పెంచుకోవడం. అలాగే పంపుసెట్ల సామర్థ్యంకూడా. దీనివల్ల ఉత్పాదకత దెబ్బతినకుండా నీటికొరత సమస్యను అధిగమించవచ్చు. పరోక్షంగా వ్యవసాయ విద్యుత్ వినియోగం తగ్గుతుంది. అలాగే వరద నీటి సాగుద్వారా విడుదలయ్యే మిథేన్ వాయువు ఉద్గారాల సంఖ్యకూడా తగ్గుతుంది.

**పాతపద్ధతులకే పోదాం:**

అభివృద్ధికి ఆధునీకరణే తారకమంత్రమైనా కొన్నిపాత పద్ధతులను పునరుద్ధరిచడం పలు విధాలా శ్రేయస్కమనిపిస్తుంది. భూమి చదునుచేయడంలో కానీ, పంటమార్పిడిలో కానీ, గడ్డినికుళ్ళ బెట్టంలో కానీ పాతపద్ధతుల వల్ల నీరు, ఎరువులవంటి వనరులు ఆదా అవుతాయి. అదనపుకూలీ భారాన్ని తట్టుకోలేక రైతులు వీటికి స్వస్తి చెబుతున్నా, వీటివల్ల బహుళ ప్రయోజనాలు అందరూ అర్థం చేసుకోవాలి. నూర్పిళ్ళు అయిన తర్వాత కుప్పలు తగలబెడుతుంటారు. దానితో వాతావరణం కలుషితం అవుతుంది. అలాకాక దానిని కప్పి ఉంచితే అదిమళ్ళీ ఎరువుగా సాగుకు పనికొస్తుంది. అలాగే కొన్ని రకాల చెట్లు పెంచితే నత్రజని ఎరువులు వాడాల్సిన అవసరం ఉండదు.

**వ్యవసాయ విధానాల పునరేకీకరణ:**

క్షేత్రస్థాయిలోల ప్రభుత్వం ప్రోత్సాహకాలద్వారా ఇటువంటి చర్యల అమలుకు ఉపక్రమించాలి. వ్యవసాయ విద్యుచ్ఛక్తి, ఎరువులవంటి విషయాల్లో మన దేశం అందిస్తున్న సబ్సిడీలు ప్రపంచ ప్రమాణాలతో పోలిస్తే తక్కువే అయినప్పటికీ అవి లోపభూయిష్టంగానే ఉంటున్నాయి. అందువల్ల వ్యవసాయంలో ప్రోత్సాహకాలను, పొదుపుకు సంబంధించి ఆహార సేకరణ, సబ్సిడీ విధానాలనన్నింటినీ పునరేకీకరించాల్సిన అవసరముంది. వాతావరణ అనుకూల విధానాల వల్ల ఈ రంగంలో ఉద్గారాలు తగ్గడమే కాక, ఉత్పత్తికూడా పెరుగుతుంది.

**- డి.పి.డి.**

# విజయపథంలో నడుస్తున్న కేరళ పంచాయతీలు

భారతదేశ అభివృద్ధి మన గ్రామాల అభివృద్ధిపై ఆధారపడి ఉంది. సంపదను సృష్టించి, పెంచి పోషించేవి మన గ్రామాలే. నేటికి 68.5% గ్రామాలలోనే జీవిస్తున్నారు. కాని గ్రామాభివృద్ధిని మరచుతున్నారు. అంటే కన్నతల్లిని మరచినట్లే అందుకే కవికృష్ణశాస్త్రీ అన్నట్లు "పల్లె పొమ్మంటుంది పట్టణం రమ్మంటుంది" అందుకే చదువుకొన్నవారు ఉద్యోగం ఎదుక్కొంటు పట్టణాలకు తరలిపోతున్నారు. ఈ స్థితిని ప్రభుత్వం, ప్రవేటు భాగస్వామ్యం ఈ స్థితిని మార్చగలగాలి. పట్టణాలలో జనాభా వత్తిడి ఎక్కువై కొరతలు ఏర్పడుచున్నాయి. ఆహారపు కొరత ధరలు పెరుగుదల, పారిశుద్ధ్యం, ఆరోగ్యంతోపాటు పలు సమస్యలకు దారితీస్తుంది. అందుకే కేంద్ర పంచాయతీ చట్టం సవరణలలో 73,74 రాజ్యాంగ సవరణలు గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని గ్రామ సర్పంచులకు లక్షరూపాయలు నగదు ప్రత్యక్షంగా అందజేయుటకు నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా గ్రామ సర్పంచు గ్రామసభ అనుమతితో కేంద్ర రాష్ట్ర పథకాలను అమలుచేయుటకు ప్రతినెల రెండుసార్లు గ్రామసభను సమావేశపరచి అందుకు గ్రామానికి కావలసిన త్రాగునీటివసతి, పారిశుద్ధ్యం, విద్యా, మధ్యాహ్న భోజన పథకం అమలు, కేంద్ర పథకాలైన 182 పైగా వాటిని గ్రామంలో అమలు చేయుటకు పంచాయతీరాజ్ చట్టం వెసులుబాటును కలిగించింది. ఆ వెసులుబాటులను గ్రామంలో అమలు చేయుటకు సర్పంచులకు అధికారం ఇవ్వబడింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు 29 అంశాలను గ్రామ పంచాయతీలకు అమలు చేయు అధికారంను 1994లోనే కట్టబెట్టింది. గ్రామంలో సర్పంచులే "కింగ్" లాంటి వారు. రోడ్డు వేయలన్నా, చెరువులు రిపేరు చేయలన్నా, మురుగునీటి కాలువలు ఏర్పాటు బహిర్భూమిలోకి వెళ్ళకుండ మరుగుదొడ్ల నిర్మాణం. ఇట్లా ఎన్నో అధికారాలను కల్పించింది. వాటిని అమలు చేయుటకు కేరళ ప్రభుత్వం 29 అధికారాలను 1994 లోనే గ్రామాలకు బదలాయించింది. మొట్టమొదటిగా సూక్ష్మప్రణాళిక ద్వార గ్రామంలో అమలుచేయడం జరిగింది. జిల్లా ప్రణాళిక ద్వార, బ్లాకు డవలప్‌మెంటు జిల్లాలను అభివృద్ధి చేయుటకు ప్రజల భాగస్వామ్యంతో అమలు చేయడం జరిగింది. దానితో కేరళలో పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో ముందుకు సాగింది.

అందుకు గ్రామస్థులు సహకరించడంతో గ్రామభివృద్ధి సాధ్యమైంది. కేరళగా గ్రామాలు క్లస్టర్ గ్రామాలు రహాదారుల వెంబడి ఎవరిపొలంలో వారే ఇళ్ళు నిర్మించుకోవడం ఆనవాయితీ. ఇంటిలో మురుగునీటిని ఇంటివెనుక పూల మొక్కలకు తరలించడం ద్వారా మురుగునీరు కాలుష్యంనకు పాల్పడకుండ మొక్కల పెంపకానికి ఉపయోగపడుతున్నాయి. మరుగుదొడ్ల నిర్మాణం ప్రతి ఇంటికి ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మరుగుదొడ్లకు ఫిట్స్/గుంతలు త్రవ్వుకోనడం (లేదా) ఫ్లష్‌లను ఉపయోగించే పద్ధతులు ఉపయోగించడం ద్వారా గ్రామాలలో కాలుష్యంకు తావు లేకుండను, చుట్టూ పచ్చని పొలాలు ఉండుట వలన కూడ పారిశుద్ధ్యంకు తగిన ఏర్పాట్లుతో నున్నాయి. ఇందుకు కారణం గ్రామాలలో జనాభా వత్తిడి అంతంత మాత్రమే. 2. కేరళ సమాజం, పౌరుడు అక్షరాస్యుడు కావడం వలన కూడ. 3. ప్రభుత్వ పథకాలను అమలుచేయుటకు అనువుగాతమను తాము తీర్చుదిద్దుకోవడంతో గ్రామ ఆదాయం పెంచుకోనడం 4. గ్రామాలకు ఆదాయం పెరగడం వలన స్వయం సమృద్ధి పొందడం 5. ఆదాయంలో మార్పుల వలన పంచాయతీ సర్పంచులకు రూ. 4500 నెలకు జీతం వార్డు సభ్యులకు కూడ తగిన రీతిలో జీతాలను పొందడం జరుగుతుంది.

కేరళలో గ్రామస్థాయిలో సూక్ష్మప్రణాళికలతో పాటు బ్లాక్ అభివృద్ధినిధులు, స్పాన్సర్స్ నిధులను హెచ్చించుట ద్వార గ్రామాభివృద్ధికి తగిన వనరులు లభ్యమవ్వడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో స్థానిక ప్రభుత్వాలకు విధిగా ఎం.పి.లాడ్స్ నుండి, ఎం.ఎల్.ఏ నిధుల నుండి ఆదాయం లభ్యం కావడంతో ఎన్నిక కాబడిన సభ్యులు తమవంతు సేవలను గ్రామాలకు, జిల్లాకు అందించునట్లు వారు చూచుకొంటారు. అందువలననే గ్రామాభివృద్ధిలో ముందుండి దేశంలోని మిగత గ్రామాలకు ఆదర్శంగా కేరళ గ్రామీణాభివృద్ధి శాఖ నడుస్తుందని చెప్పవచ్చును.

**- సి.ఎం.పి.**

**"బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టడం వలన బిడ్డ తల్లికి దగ్గరగా ఉంటుంది, అవసరమైన వెచ్చదనం కూడా పొందుతుంది" అన్నది ఈ సంవత్సరం సందేశంగా నిర్ణయించారు.**

"తల్లిపాలే బిడ్డలకి అవసరం. ఇతరులు తయారు చేసిన పాలు/ ఆహారం బిడ్డలకి వద్దు"



# తల్లి పాల ప్రాముఖ్యత

### తల్లిపాల ప్రోత్సాహానికి ప్రణాళికలు, పథకాలు

1993 సంవత్సరంలో తల్లిపాల ప్రోత్సాహకం కోసం "శిశు మైత్రి ఆసుపత్రుల పథకం" ప్రారంభించారు. ఈ ఆసుపత్రులలో 10 సూచనలతో తల్లిపాలు ప్రోత్సహించేవిధంగా చర్యలు తీసుకొన్నారు.

1. బడ్జెట్‌తో కూడిన ప్రణాళిక
2. తల్లిపాల ప్రాముఖ్యత, ప్రోత్సాహాన్ని ఆరోగ్య కార్యకర్తల పాఠ్యాంశాలలో చేర్చటం
3. యాజమాన్య సహకారం
4. ఆరోగ్య కార్యకర్తల ప్రత్యేక శిక్షణ
5. ఉన్నత స్థాయి పర్యవేక్షణ
6. అత్యవసర పరిస్థితులలో తల్లులకు సహకారం
7. హెచ్.ఐ.వి సోకిన తల్లులకు సహకారం
8. శిక్షణ పొందిన కౌన్సిలర్స్ ద్వారా తల్లులకు సహకారం
9. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ప్రసూతి శెలవు వంటి రాయితీలను ఖచ్చితంగా అమలు చేయడం.
10. ఐ.యం.యస్. చట్టం - 1992 (సంబంధిత పరిశ్రమల వ్యాపార పద్ధతులను క్రమబద్ధీకరించే తల్లిపాల ప్రత్యామ్నాయ చట్టం) మరియు సవరించిన చట్టం - 2003 ని ఖచ్చితంగా అమలు జరిగేటట్లు చూడటం.

### పై ప్రణాళిక అమలులో భాగంగా

- ఐ.యం.యస్. చట్టం 1992 మరియు సవరించిన చట్టం-2003 ని అమలు చేయటం.
- 2004లో 2006లో విడుదల చేసిన జాతీయ శిశువులు, చిన్నపిల్లల పోషకాహార మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు జరిగేటట్లు చూడటం.
- ప్రసూతి సెలవులను సంఘటిత, అసంఘటిత సెక్టారులో పనిచేసే ఉద్యోగులకు, కార్మికులకు, అందరికీ అమలు జరిగేటట్లు చూడటం.

ఈ విధానాల అమలుపై విస్తృతమైన ప్రచారం నిర్వహించటం, అమలు జరిగే విధానాన్ని పర్యవేక్షించి అభివృద్ధిని తీసుకొంటూ అవసరమైన దగ్గర తగిన సూచనలు ఇస్తూ తల్లిపాలను ప్రోత్సహించటానికి ప్రతి ఒక్కరూ పని చేయటం ద్వారా తల్లీ, పిల్లలని రక్షించటానికై పాటు పడదాం.

### తల్లి పాలను ప్రోత్సహిద్దాం

**అమూల్యమైన తల్లిపాల సంస్కృతి పునరుద్ధరణకు పాలిచ్చే తల్లులకు సహాయక గ్రూపుగా పనిచేద్దాం**

ప్రతి సంవత్సరం ఆగస్టు నెల మొదటి వారం రోజులను ప్రపంచ వ్యాప్తంగా 'తల్లి పాల వారోత్సవాలు'గా నిర్వహిస్తున్నారు.

బిడ్డకు ఇచ్చే అత్యంత విలువైన బహుమానం అయిన తల్లిపాలపై అవగాహన పెంపొందిద్దాం.

తల్లిపాల వారోత్సవాలను "వాబా" (WABA) సంస్థ ఆధ్వర్యంలో (WHO, UNICEF) సహకారంతో నిర్వహిస్తున్నారు. మన దేశంలో ఈ వారోత్సవాల నిర్వహణలో ("BPNI సంస్థ" కీలకమైన పాత్ర వహించి అన్ని రాష్ట్రాలలో సంబంధిత సిబ్బందికి విస్తృతమైన శిక్షణ అందిస్తోంది. తల్లులు ప్రసవించిన గంటలోపు తల్లిపాలు పిల్లలకి అందేటట్లుగా సహాయక గ్రూపుల ద్వారా (తల్లి తోబుట్టువులు, భర్త, అత్త, ఆడపడుచులు, ఇరుగు పొరుగు తోటి మహిళలు, వైద్య సిబ్బంది) తగిన సహాయ సహకారాలు అందించేటట్లు సమాయత్తం చేస్తుంది.

### 12 వ పంచ వర్ష ప్రణాళికలో (2012-2017) మన రాష్ట్రంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు.

| క్ర.సం. | | ప్రస్తుత పరిస్థితి | లక్ష్యం |
|---|---|---|---|
| 1 | శిశు మరణాలు (ఐఎమ్ఆర్) | 43 | 25 |
| 2 | మాతృ మరణాలు (ఎమ్ఎమ్ఆర్) | 134 | 61 |
| 3 | అనీమియా | 62.9 | 31 |

### ముర్రుపాలు/ తల్లి పాల ప్రాముఖ్యత

ప్రసవించిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టడం వల్ల దేశంలో సంభవించే 2,50,000 శిశు మరణాలను అరికట్టవచ్చును. ముర్రుపాలు పసుపు రంగులో ఉంటాయి. బంగారం కంటే కూడా ఇవి బిడ్డకు విలువైనవి. బిడ్డ పుట్టిన మూడు రోజుల్లో వచ్చే పాలను ముర్రు పాలు అంటారు.

### ముర్రుపాలు వలన బిడ్డకు కలిగే లాభాలు

- ముర్రుపాలలో విటమిన్ 'ఎ','సి','డి','ఇ','కె', ప్రోటీన్స్, ఖనిజ లవణాలు, క్రొవ్వులు మరియు చక్కెర పదార్థాలు బిడ్డకు కావలసిన సమతుల్యమైన మోతాదులో పుష్కలంగా ఉంటాయి
- బిడ్డకు మొట్టమొదటి వ్యాధి నిరోధక శక్తి ముర్రుపాల ద్వారా వస్తుంది.
- బిడ్డలో రోగ నిరోధక శక్తిని పెంచే, ఎదుగుదలకు దోహదం చేసే పౌష్టిక పదార్థాలు ముర్రుపాలలో 90% కంటే ఎక్కువగా ఉన్నాయి.
- ఈ వ్యాధి నిరోధక శక్తి బిడ్డకి నీళ్ళ విరేచనాలు మరియు ఇతర వ్యాధులు రాకుండా కాపాడతాయి.
- ముర్రుపాలు శిశువు ప్రేగులను శుభ్రం చేసే ప్రభావం కలిగి ఉంటాయి. ప్రేగుల్లోని బెలిరుబిన్‌ని విసర్జింప చేయడం ద్వారా బిడ్డకు కామెర్ల తీవ్రతను తగ్గిస్తాయి.
- బిడ్డ మెదడు అభివృద్ధి చెందుతుంది. ప్రతిభను పెంచుతాయి.
- ముర్రుపాలు త్రాగిన బిడ్డలో గుండె జబ్బులు, క్యాన్సర్, బి.పి., తీవ్ర శ్వాసకోశ వ్యాధులు, ఎలర్జీ మొదలగు వ్యాధులని ఎదుర్కొగల రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది. బిడ్డ జీవిత కాలాన్ని పెంచుతాయి.

### తల్లి పాల వలన బిడ్డ పొందే లాభాలు

- శిశువు పెరుగుదలకి, జ్ఞానేంద్రియాలు (చూపు, వాసన, వినికిడి, రుచి, స్పర్శ) ఉత్తేరించడానికి ఉపయోగం.
- బిడ్డలో భావపూరిత భద్రతాభావాన్ని, ప్రేమ, ఆప్యాయతలతో కూడిన బంధాన్ని పెంపొందిస్తాయి. ఇది బిడ్డ మానసిక అభివృద్ధిపై జీవితాంతం ప్రభావాన్ని కలిగిస్తుంది.
- ఈ పిల్లలు చదువులో బాగా రాణిస్తారు.
- తల్లిపాలు త్రాగిన పిల్లలలో తల్లిపాలు త్రాగని పిల్లలతో పోల్చి చూసినపుడు తెలివిలో 8 పాయింట్ల మేరకు ఐ.క్యూ ఎక్కువగా ఉంటుంది.
- బిడ్డకు కావలసిన ఇనుము, కాల్షియం తల్లిపాల ద్వారా అందుతుంది. కనుక బిడ్డకు రక్తహీనత రాదు.
- తల్లిపాలు పరిశుభ్రంగా ఉంటాయి. సరియైన వేడిని కలిగి ఉంటాయి. ప్రత్యేకించి తయారు చేయనవసరం లేదు. పిల్లలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయి.

### పాలు ఇవ్వటం వలన తల్లికి కలిగే ప్రయోజనాలు

- ప్రసవించిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు ఇవ్వటం వలన ప్రసవానంతరం రక్తస్రావం అరికట్టవచ్చు. దానివలన రక్త హీనతను తగ్గించవచ్చు
- కాన్పు అయిన వెంటనే బిడ్డకు పాలు పట్టడం మరియు తరచూ పాలు ఇవ్వడం వలన తల్లి రొమ్ముకు సంబంధించిన సమస్యలు, ముఖ్యంగా రొమ్ములు బరువెక్కడం, పాలు గడ్డలు కట్టడం లాంటి సమస్యలు రావు.
- బిడ్డకు, బిడ్డకు మధ్య ఎడంను కలుగ చేసే ప్రకృతి సిద్ధమయిన కుటుంబ నియంత్రణ సాధనంగా ఉపయోగపడుతాయి.
- తల్లి పాలివ్వడం వలన తల్లికి రొమ్ము, ఓవరీన్ కాన్సర్‌లు, ఆస్టియోపోరోసిస్ (ఎముకలు పటుత్వం కోల్పోవడం) లాంటి జబ్బులు రాకుండా ఉంటాయి. తల్లిలో రోగ నిరోధక శక్తి

పెంపొందుతుంది.

- డయాబెటిక్ తల్లులు బిడ్డకు తల్లిపాలు ఇవ్వటం వలన ఇన్సులిన్ తీసుకోవలసిన అవసరం తగ్గుతుంది.
- పాలు ఇవ్వడంలో తల్లికి ప్రశాంతత, సంతోషం కలుగుతాయి.

## కుటుంబానికి, సమాజానికి కలిగే ప్రయోజనం

- సంవత్సరం లోపు పిల్లల మరణాలు తగ్గుదల
- ప్రజారోగ్యం పెంపొందంట.
- కుటుంబంపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తాయి. మందులు, పాల సీసాలు పోతపాలు, నీరు మరియు ఇంధనం మొదలైనవి కొనాల్సిన అవసరం ఉండదు.
- పిల్లల అభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడుతాయి.
- పర్యావరణ పరిరక్షణ అభివృద్ధికి దోహదపడుతాయి.

***తల్లిపాల గురించి విస్తృతంగా మాట్లాడదాం, తల్లిపాలపై సమాచారాన్ని అందరికీ చేరవేద్దాం, ముఖ్యంగా యువత కోసం, యువత సహకారంతో ఆచరణ సాధ్యం చేద్దాం.***

ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం, 60% చిన్నపిల్లల మరణాలకు లోపపోషణే కారణం. ఈ మరణాలలో 2/3 వంతు మరణాలు బిడ్డలు మొదటి సంవత్సరం పూర్తి కాకుండానే జరుగుతున్నాయి, దీనికి ముఖ్య కారణం సరియైన శిశుపోషణ పద్ధతులు పాటించక పోవడమే. నవజాత శిశువు, శిశువులు, పిల్లల మరణాలను తగ్గించటానికి శిశు మరియు పిల్లల పోషణ పద్ధతులను ప్రతి ఒక్క తల్లీ పాటించే విధంగా ప్రోత్సహించాలి.

- బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి పాలు పట్టడం ద్వారా చంటి పిల్లల మరణాలను 22% తగ్గించవచ్చును.
- బిడ్డ పుట్టినప్పటి నుండి మొదటి 6 నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టడం ద్వారా 13-15% పిల్లల మరణాలను తగ్గించవచ్చును.
- 6 నెలలు నిండిన పిదప తల్లిపాలతో పాటుగా సురక్షితమైన, సరైన సమపాళ్ళలో ఇంటిలో వండిన మెత్తని అదనపు ఆహారం ఇస్తూ తల్లిపాలను 2 సంవత్సరాల వరకు, వీలైతే ఇంకా ఎక్కువ కాలం ఇవ్వటం వలన పిల్లల మరణాలను మరొక 6% తగ్గించవచ్చును.

## నవజాత శిశువులు, చిన్న పిల్లలకి ఆహారం ఇచ్చే పద్ధతుల ప్రస్తుత స్థితి

| క్రసం. | | ప్రస్తుత స్థితి |
|---|---|---|
| 1. | బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టటం | 40.2% |
| 2. | బిడ్డకి 6 నెలల వరకు కేవలం తల్లిపాలు త్రాగించటం | 46.4% |
| 3. | నెలలు నిండినప్పటి నుండి తల్లిపాలతోపాటు అనుబంధ ఆహారం పెట్టటం | 57% |

**తల్లిపాలు పట్టడమనేది బిడ్డ జీవనానికి ప్రకృతి సిద్ధమైన, శక్తివంతమైన సాధనం.**

## సహజమైన జీవక్రియ

సమాజ శ్రేయస్సును ఉద్దేశించి నిర్ణయించ బడిన సహస్రాభివృద్ధి లక్ష్యాలను (Millennium Development Goals - MDG) సాధించడానికి కూడా తల్లిపాలు ఎంతగానో దోహదం చేస్తాయి.

**యం.డి.జి-1** (ఆకలి మరియు పేదరికం నివారణ): ప్రతి బిడ్డకు పుట్టిన గంటలోపు తల్లిపాలు ప్రారంభించడం, 6 నెలల వయస్సు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వటం, అటు పిమ్మట ఇంటిలో వండిన మెత్తని గుజ్జు ఆహారం అందిస్తూ, తల్లిపాలు 2 సంవత్సరాల వయస్సు వరకు కొనసాగించడం శాస్త్రీయంగా రుజువైన పోషకాహార పద్ధతి. కుటుంబ ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా నిరుపేదైనా దీన్ని పాటించి ప్రతి బిడ్డ ఆకలిని తీర్చవచ్చును.

**యం.డి.జి-3** (లింగ వివక్ష లేకుండా): పైన చెప్పిన విధంగా ప్రతి బిడ్డ ఆడ/మగ అనే లింగ వివక్ష లేకుండా 2 సంవత్సరాల వయస్సు వరకు మంచి ఆహారం ఇస్తుంటే, పిల్లలు చక్కగా ఎదిగే అవకాశం ఉన్నది.

**యం.డి.జి-4** (పిల్లల మరణాల తగ్గుదల): యం.డి.జి-1 లో వివరించినట్లుగా పిల్లలందరికి తల్లిపాలు/అదనపు అనుబంధ ఆహారాన్ని తగు మోతాదులో సరైన టైముకి అందించినట్లయితే, సుమారు13-20% వరకు 5 సంవత్సరాలలోపు పిల్లల మరణాలు నివారించవచ్చు.

**యం.డి.జి-5** (తల్లి ఆరోగ్యం): ప్రాణాంతకమైన ప్రసవానంతర రక్తస్రావం, రక్తహీనత, ఊబకాయం, రొమ్ము క్యాన్సరు, అండాశయపు క్యాన్సరు మొదలగు ప్రమాదకర జబ్బుల నుండి రక్షణ కలగటమేకాక, తల్లికి సహజ గర్భనిరోధక శక్తి లభిస్తుంది. తల్లి ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో జీవించగల్గుతుంది.


తల్లి ప్రసవించిన వెంటనే తన బిడ్డకు పాలు ఇవ్వటానికి వీలుగా, అందుబాటులో ఉండే కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బంది మరింత చైతన్యంతో తల్లికి సమర్ధవంతమైన సహాయక గ్రూపుగా పని చేసి తల్లీ పిల్లల క్షేమానికి, సమాజ శ్రేయస్సుకి నడుం కట్టి మిలినియమ్ డెవలప్‌మెంట్ లక్ష్యాలను సాధిద్దాం. ■

# గాంధేయవాది వావిలాల గోపాలకృష్ణయ్య

స్వాతంత్ర్య సమరంలో, రాజకీయ రంగంలో, సంఘ సంస్కరణోద్యమంలో, వయోజన విద్యారంగంలో గ్రంథాలయోద్యమంలో ఎనలేని కృషిచేసిన ఆంధ్రుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. ఏ రంగంలో ఉన్నా గాంధేయవాదిగానే జీవితం గడిపారు. స్వార్థం ఎరగని మహా పురుషుడు ఆయన.

1906 సెప్టెంబర్ 17న గుంటూరు జిల్లా సత్తెనపల్లి గ్రామంలో జన్మించారు. తండ్రి పేరు నరసింహం, తల్లి పేరిందేవి. జాతీయ నాయకుడు గోపాలకృష్ణ గోఖలే స్ఫూర్తితో తమ నాల్గవ సంతానానికి గోపాలకృష్ణయ్య అని నామకరణం చేశారు తల్లిదండ్రులు. ప్రాథమిక విద్య సత్తెనపల్లి మిషన్ స్కూల్‌లో కొనసాగింది. ఉపాధ్యాయుడైన అద్దంకి యజ్ఞనారాయణ ఉపన్యాసాలు వావిలాలను బాగా ప్రభావితం చేశాయి.

### రాజకీయ రంగంలో.....



చిన్నతనంలోనే రాజకీయ రంగంలో ప్రవేశిస్తే స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొనవచ్చని వావిలాల నమ్మారు. 1920 ఆగష్టు 1న తిలక్ మరణించారు. ఆ రోజు దేశవ్యాప్తంగా మౌనంగా ఊరేగింపులు, బహిరంగ సభలు జరిగాయి. వావిలాలకు అప్పుడు 14 సంవత్సరాల వయసు. ఊరేగింపులో పాల్గొనటానికి తన దగ్గర ఖద్దరు లేదు. ఒక రైతు వద్ద గడ్డి మోపు, దానికి కట్టిన ఖద్దరు గుడ్డ చూశాడు. ఆ రైతు పేరు లడుసుయిల్లి నారయ్య. వావిలాల ఆ ఖద్దరు గుడ్డను తీసుకొని దానికి బదులు మల్లు గుడ్డను ఇచ్చాడు. ఊరేగింపులో పాల్గొన్నాడు.

1920 నాటికి జాతీయ ఉద్యమం శాసన ధిక్కారం, నిర్మాణ కార్యక్రమాల పైకి మళ్లింది. ఖద్దరు ప్రబోధం, రాట్నాలు నెలకొల్పడం, భీయవరపు నరసింహారావుతో కలసి సత్తెనపల్లిలో ఇంటింటికి వెళ్లి స్వరాజ్య భిక్ష అని బియ్యంగాని, జొన్నలు గాని మరేదైనా సేకరించటం వీటిలో నిమగ్నమయ్యాడు వావిలాల.

1921 లో గాంధీజీ నాయకత్వంలో సహాయ నిరాకరణోద్యమంలో వావిలాల పాల్గొని అరెస్టయ్యారు. 1923 డిసెంబర్‌లో కాకినాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ మహాసభలో కార్యకర్తగా పాల్గొన్నారు. గుంటూరులో 1930లో దేశభక్త కొండా వెంకటప్పయ్య, ఉన్నవ లక్ష్మీనారాయణ గార్ల నాయకత్వంలో ఉప్పు సత్యాగ్రహ శిబిరాలు ఏర్పాటయ్యాయి. వారు సత్తెనపల్లికి రాగానే వావిలాల అందులో చేరారు. జూన్ 5న అరెస్ట్ అయ్యారు. తొమ్మిది నెలల పాటు కఠిన కారాగార శిక్ష అనుభవించి 1931 లో విడుదలయ్యారు.

1942 లో క్విట్ ఇండియా ఉద్యమం నాటికి వావిలాల కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు, యుద్ధ నిధులు వసూలు చేయడాన్ని వ్యతిరేకించారు. ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ బాగా బలం పుంజుకుంది. అయినా, 1947 అసెంబ్లీ ఎన్నికలలో సత్తెనపల్లి నుంచి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.

మద్రాసు రాష్ట్రంలో ప్రకాశం ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధించింది. వావిలాలను అరెస్టు చేసి మద్రాసు జైలులో ఉంచారు. హైదరాబాద్ సంస్థానంపై పోలీసు చర్యను కమ్యూనిస్టులు వ్యతిరేకిస్తే, వావిలాల సమర్థించారు. వావిలాల అప్పటి నుండి కమ్యూనిస్టు పార్టీని వదిలి ఇండిపెండెంట్ గానే ఉన్నారు.

1952 నుండి 1972 వరకు రెండు దశాబ్దాల పాటు సత్తెనపల్లి నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 1967 మార్చిలో జరిగిన శాసనసభ ఎన్నికలలో వావిలాల పోటీ చేసి గెలిచారు. ఖర్చు చేసింది కేవలం 4 వేల రూపాయలు. శాసన సభ్యుడిగా తన జీతాన్ని స్వచ్ఛందంగా 10 శాతం తగ్గించుకున్నారు. తన నియోజక వర్గంలోని గ్రామాలలో తిరిగి అక్కడి ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళేవారు.

రాజకీయ రంగానికే వన్నె తెచ్చిన వ్యక్తి వావిలాల. ఏ పార్టీలోనూ సభ్యులుగా లేకుండా, ధనము, కార్యకర్తలు లేకుండా రాజకీయ రంగంలో ప్రవేశించడం అంత తేలిక కాదు. రాజకీయ రంగంలోనూ ఒక వ్యక్తి గానే సేవలు అందించారు. కొంత కాలం కమ్యూనిస్టులతో కలసి రైతు కూలీ, రైతు యువజనోద్యమాల్లో పాల్గొన్నారు.

### ప్రజాసేవే ముఖ్యం

ఏ నాయకుడికైనా ప్రజాసేవే ముఖ్యమని నిరూపించారు. అధికార భాషా సంఘానికి అధ్యక్షులుగా, స్వామి రామానంద తీర్థ విశ్వ విద్యాలయానికి ఉపాధ్యక్షులుగా, మద్య నిషేధ కమీషన్ అధ్యక్షులుగా పనిచేశారు. వావిలాల అయితే వేతనం తీసుకోలేదు. రెండవ తరగతిలోనే ప్రయాణం చేసేవారు.

వావిలాల విద్యా రంగానికే తన సేవలను అందించేవారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి కృషి చేశారు. వివిధ విశ్వవిద్యాలయాల సెనెట్ సభ్యులుగా ఉన్నారు. అధికార భాషగా తెలుగు అమలు చేయాలని ఆయన ఆశ. ఆ దిశగా కృషి చేశారు.

వావిలాల మద్యపాన నిషేధోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1934 లోనే దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుని సత్తెనపల్లి ఆహ్వానించి గ్రంథాలయ సభలు నిర్వహించారు. వావిలాల పట్టుదల మేరకు 1961 లో మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రంథాలయ శాఖను ఏర్పాటు చేసింది. వావిలాల ఆశయాలు కొనసాగించేదుకు 1991 నవంబర్‌లో వావిలాల ట్రస్టు ఏర్పడింది.

ఏ కళాశాల, విశ్వవిద్యాలయాల్లోనూ చదువుకోని వావిలాల ఆర్థిక, రాజకీయ సాంఘీక విషయాలపై పట్టు సాధించారు. తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ చాలా గ్రంథాలు, వ్యాసాలు రాశారు. ఆంధ్రపత్రిక, భారతి పత్రికలలో సహాయ సంపాదకులుగా పనిచేశారు.

పద్మభూషణ్, కళాప్రపూర్ణ బిరుదులు పొందిన వావిలాల 2003 ఏప్రిల్ 23న హైదరాబాద్‌లో కన్నుమూశారు.

*- డి.పి.డి.*

## ఆడపడుచులు-మాతృమూర్తులు

ఆడపడుచులు
ఈ సమాజ మాతృమూర్తులు
జన్మనిచ్చే తల్లులు
జగతికి ప్రాణాలు
మన ఆడపడుచులు
ఆడ పిల్లలను
అందరు ప్రేమించాలి
పోషించాలి
అవని మాతలను కాపాడాలి
గర్భమునందే
పరీక్షలు చేసి
ఆడపడుచులు
పుట్ట కుండ చేసే
దుశ్చర్యలు మానుకోవాలి
మనకు జన్మనిచ్చే
ఆడపిల్లలను కాపాడాలి !!



**చొల్లేటి ప్రభాకర్,** ఐ.ఎ.ఎస్.
స్పెషల్ సెక్రటరీ & కమీషనర్
పంచాయతీరాజ్ శాఖ
తెలంగాణ ప్రభుత్వం

## స్వయం సహాయక మార్గం

స్వయం సహాయక భావన
స్వయం ఉపాధికి మార్గం
స్వతంత్ర జీవనానికి సంకేతం
స్వయం నిర్ణయాధికారం
స్వాలంబనకు పునాది
సంఘటిత శక్తికి నిదర్శనం
స్వయం సహాయక మార్గం
పరస్పర సహకారానికి నాంది
జీవన స్థితిగతుల మార్పుకు దోహదకారి
జన్మభూమి జన చైతన్యానికైతే
జనభాగస్వామ్యానికి నిదర్శనం కావాలి
స్వయం సహాయక పునాది
పారదర్శకత విలువలకు
సంక్షేమాభివృద్ధికి మూలం
నిరంతర కృషి సమాజానికి స్ఫూర్తి
ప్రజాస్వామ్య భావుటాకు ఆయువు

## పార్టీలు - ప్రజలు

పార్టీలు ఎన్ని ఉన్నా !
ప్రభుత్వాలు ఎన్ని మారినా !
బడుగు బతుకులు మారలేదుగా !
బ్రతుకు కష్టం తప్పలేదుగా !
బ్రతుకుదెరువు ఆరాటం !
నిత్యజీవన పోరాటం !
అట్టడుగు వర్గాలు
మనమెంత మందిమున్నా !
మనదంతా బానిస బ్రతుకులే కదా !
చెప్పుకొని మురవడానికి
కోట్లు మనమన్నా !
అనుకొని ఏడవడానికి
నిత్య దరిద్రులమన్నా !
జనం కోట్లాది మందిమైనా !
గొంతు మాత్రం విప్పలేము !
నాయకత్వం వహించలేము !
పాలించే హక్కు సంపాదించలేము !
ప్రభుత్వమంటే ప్రజలని
ప్రజలే ప్రభుత్వమని
చాటి చెప్పుతారు !
పేద ప్రజలే దేవుళ్ళు అంటారు !
ప్రతి రాజకీయ పార్టీ నాయకులు

# వాటర్ గ్రిడ్ పథకం ద్వారా తెలంగాణ గ్రామాలకు 2017 కల్లా త్రాగునీటి సరఫరా: కెటీఆర్



**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాం అన్ని గ్రామాలకు 2017 కల్లా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులో భాగంగా పైపుల ద్వారా త్రాగునీటి సరఫరా చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటుందని పంచాయతీరాజ్ శాఖ మరియు ఐటి శాఖల మంత్రి కె. తారకరామరావు అన్నారు.**

**ఆయన అక్టోబర్ 27న న ఎ.ఎం.ఆర్ -అపార్డులో జరిగిన పైపులు ఉత్పత్తిదారులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ చెప్పారు.**

9 జిల్లాలు 26 సబ్- గ్రిడ్స్‌గా విభజించి ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరా చేయడం లక్ష్యంగా కెసిఆర్ ప్రభుత్వం నిర్ణయించిందని కె.టి.ఆర్ అన్నారు.

రాష్ట్రం నుండి గుజరాత్ రాష్ట్రానికి టీంగా వెళ్ళి అక్కడ మంచి నీరు సరఫరా ఎట్లా జరుగుతుందని అధ్యయనం చేసి వచ్చిందని చెబుతూ వారి విధానం మన కంటే భిన్నంగా ఉందని మన రాష్ట్రానికి కావలసిన పైపులు, తయారు చేసే విధానం 2017 కల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించి పంచాయతీరాజ్ శాఖా మంత్రి కె. తారక రామారావు చెప్పారు.

అంతర్జాతీయ ప్రమాణాలు పాటించే స్థానిక కంపెనీలనే వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టులో భాగస్వామ్యం చేస్తామన్నారు. అదే విధంగా ఈ ప్రాజెక్టులో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని ముందు తరాలకు ఉపయోగపడే విధంగా చేయాలని తెలిపారు. వాటర్‌గ్రిడ్‌ను మూడున్నర ఏళ్ళలో పూర్తి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఇందుకు అవసరమయ్యే నిధులను ఈ ఏడాది బడ్జెట్‌లోనే కేటాయించనున్నట్లు మంత్రి చెప్పారు.

అంతకుముందు పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జె. రేమాండ్ పీటర్ మాట్లాడుతూ, గ్రామాలలో త్రాగునీటిని సరఫరా చేసి పూర్తి స్థాయిలో ప్రభుత్వం గ్రామ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యు. ఎస్ & ఎస్ అధికారులు సురేందర్‌రెడ్డి, ఉమాకాంతరావు, అడ్వజర్, వివిధ కంపెనీల నుండి వచ్చిన పైపుల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

*- సి.ఎం.పి.*

# సమయపాలన పాటించాల్సిందే



గురువారం ఉదయం 10గంటలకు తెలంగాణ సచివాలయంలోని డి.బ్లాక్‌లో ఆకస్మిక తనిఖీ చేపట్టి హాజరుపట్టీలను పరిశీలిస్తున్న మంత్రి కేటీఆర్

సచివాలయంలోని ముఖ్యకార్యదర్శి నుంచి గ్రామ స్థాయి కార్యదర్శి వరకు సమయపాలన పాటించాల్సిందేనని పంచాయతీరాజ్, ఐటి శాఖమంత్రి శ్రీ కె. తారకరామరావు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల ఉదారంగా వ్యవహరిస్తున్న... సమయపాలన పాటించకపోతే సహించేదిలేదని అన్నారు.

సచివాలయం 'డి' బ్లాకులో పి.ఆర్ శాఖా విభాగాలను అక్టోబర్ 30 న ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అట్టడుగు స్థాయి ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందించడంలో పంచాయతీరాజ్ శాఖ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, అందుకే తమ శాఖ నుండి సమయపాలన పాటించేలా ప్రయత్నిస్తున్నామని శ్రీ కె. తారక రామారావు చెప్పారు.

*- సి.ఎం.పి.*

# గ్రామ కార్యదర్శులు చిత్తశుద్ధితో పనిచేయాలి

**గ్రామ కార్యదర్శులు తమ విధులను, బాధ్యతలను సక్రమంగా నిర్వహించేందుకు కావలసిన మెటీరియల్‌ను వారి శిక్షణలో అందజేసేందుకు శిక్షణా మెటీరియల్‌ను తయారు చేయాలని అపార్డ్ టిఓటి లకు తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీ జె. రేమాండ్ పీటర్ అన్నారు. ఆయన అక్టోబర్ 27న ఎ.ఎం.ఆర్ -అపార్డులో సి.డి.పి.ఎ వారు 2 రోజులు నిర్వహించే సదస్సులో ముఖ్య అధితిగా పాల్గొని ప్రసంగించారు.**

నేడు మన గ్రామాలు ఎదుర్కొనే సమస్యలను గ్రామ కార్యదర్శులు నిస్వార్థంగా చిత్తశుద్ధితో పరిష్కరించాలని, పని చేస్తూ ప్రజా పంపిణీని సక్రమంగా నిర్వహిస్తే చాలావరకు సమస్యలు పరిష్కారం అవుతాయని రేమాండ్ పీటర్ అన్నారు. అదే విధంగా గ్రామ కార్యదర్శి కార్యాలయాలు మిని కలెక్టరేట్స్‌గా పనిచేస్తే ప్రజల అవసరాలను తీర్చవచ్చునని ఆయన అన్నారు. నేటి నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం విధానాలు అమలు చేయటం ద్వారా మరి కొద్దికాలంలో వారి సమస్యలన్ని తీరతాయని అన్నారు.

సెర్ప్ సి.ఇ.ఓ. ఎ. మురళి మాట్లాడుతూ, గ్రామ కార్యదర్శులను మోటివేట్ చేసేందుకు శిక్షణలో అందించే మెటీరియల్ తోడ్పడాలని అన్నారు.

ఆయన టిఓటి లను ఉద్దేశించి మాట్లాడుతూ, ఉపాధి కల్పనలో, వివిధ పథకాలు అమలు చేయటంలో శిక్షణ పాత్ర బాగా ఉపకరిస్తుందని పేర్కొన్నారు గ్రామాల కార్యదర్శుల ధృక్పథంలో మార్పు తెచ్చే విధంగా రూల్స్, రెగ్యులేషన్స్‌ను విపులీకరించవలసి ఉందని శ్రీ మురళి అన్నారు.



ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య సిడిపిఎ సెంటర్ హెడ్ ప్రొ. సూర్యనారాయణ, మరో జాయింట్ డైరెక్టర్ శిక్షణ శ్రీ సి. రంగా, శిక్షణ మెటీరియల్స్‌ను తయారు చేసే ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ టిఓటి కార్యక్రమం రెండు రోజులు జరిగింది.

*- సి.ఎం.పి.*



# భారత్ నిర్మాణ్ సారథులు

**పల్లె ప్రజల సామాజిక ఆర్థిక ప్రగతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయి. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు జిల్లా, మండల, గ్రామస్థాయిలో అధికార యంత్రాంగం ఉన్నా ప్రణాళికాలోపం, పారదర్శకత లేకపోవడం, సిబ్బంది కొరత వంటి కారణాలతో ప్రభుత్వ పథకాలు పక్కదారి పడుతున్నాయి.**

**ఈ నేపథ్యంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడానికి, మరియు పథకాలపై అవగాహన కల్పించేందుకు కేంద్రప్రభుత్వం 'భారత్ నిర్మాణ్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న యువత స్వచ్ఛంద సహకారంతో ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేయాలని భావించింది.**

ఈ తరుణంలో రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల నుండి ఎలాంటి వేతనాలు, అధికారం ఆశించకుండా జిల్లాలోని వందలాది మంది యువతీ యువకులు భారత్ నిర్మాణ కార్యక్రమంలో పని చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. అలా వచ్చిన వారి నుండి 18 సంవత్సరాలు పైబడి, అక్షరాస్యులై ఉండి రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా, అందరితో కలివిడిగా ఉంటూ ప్రజలను చైతన్యం చేసే నైపుణ్యం కలవారిని ఎంపిక చేశారు.

ఇలా జిల్లాలోని 33 మండలాల్లో 194 గ్రామాల నుండి 2,306 మంది వాలంటీర్లుగా నియమించబడ్డారు.

ఇటువంటి భారత్ నిర్మాణ్ వాలంటీర్లు గ్రామాల్లో చేపట్టవలసిన కార్యక్రమాలపై అవగాహన కల్పించటంలో ఆంధ్రప్రదేశ్ అకాడమి ఆఫ్ రూరల్ డవలప్‌మెంట్ (అపార్డ్) పాత్ర ఎంతో ఉన్నతమైనది. ఎంపిక చేసిన కార్యకర్తలను అపార్డుకు తీసుకువచ్చి రెండురోజులు వసతి, భోజన సదుపాయంతో పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

శిక్షణ అనంతరం గ్రామాలకు వెళ్ళిన వాలంటీర్లు సామాజిక పింఛన్లు, గృహవసతి, రేషన్‌కార్డులు, ఉపాధిహామీ, వాటర్‌షెడ్, ఎన్ఎఫ్‌బిఎస్, ఆమ్ ఆద్మీ ఉద్యాన పథకాలు, నిర్మల్ భారత్ అభియాన్, జాతీయ గ్రామీణ త్రాగునీటి పథకం, సమగ్ర శిశు అభివృద్ధి, బంగారుతల్లి, జాతీయ గ్రామీణ ఆరోగ్యపథకం, విద్యార్థులకు ఉపకారవేతనాలు వంటి 57 రకాల ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో అర్హులైన వారికి చేర్చేందుకు ఈ కార్యకర్తలు కృషి చేయనున్నారు. ప్రజలు మధ్యవర్తులు, దళారులను ఆశ్రయించకుండా ఈ వాలంటీర్లు తగిన సాయం అందిస్తారు.

దీని ద్వారా వాలంటీర్లకు మేలు చేకూరుతోంది. ప్రధానంగా గ్రామాల్లో ప్రజలతో మమేకం కావడంతో వివిధ రకాల వ్యక్తిత్వాలపై అవగాహన ఏర్పడుతుంది. విస్తృత పరిచయాలతో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి.

స్వచ్ఛంద సేవ ద్వారా ఆత్మ సంతృప్తి లభిస్తుంది తమ శక్తి సామర్థ్యాలు, నైపుణ్యాలపై ఆత్మ విశ్వాసం పెరుగుతోంది. తప్పొప్పులు గుర్తించడం సమాజానికి మేలు కలిగించే పనులు చేయడం ద్వారా ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిగా గుర్తింపు లభిస్తుంది.

### దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు

గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి గ్రామాభివృద్ధి జరగాలంటే ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం ప్రజలకు చేరాలి. అయితే ఈ ప్రభుత్వ పథకాలు సక్రమంగా ప్రజలకు అందాలన్నా, గ్రామంలో సమస్యలు పరిష్కారం కావాలన్నా, గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా ప్రభుత్వ కృషికి తోడు భారత్ నిర్మాణ్ వాలంటీర్ల స్వచ్ఛంద సేవ కూడా తోడైతే అభివృద్ధి వేగవంతం అవుతుంది.

*- రుద్రయ్య, డి.టి.ఎమ్. రంగారెడ్డి జిల్లా*

# ఒక స్వచ్ఛ భారత్ గ్రామం ఇదిగో....




స్వచ్ఛ భారత్ నినాదం ఆ ఊర్లో ఎవరికీ తెలీదు.

"గాంధీ జయంతి నాడు రోడ్లు ఊడ్చారా?" అని అడిగితే - లేదని సమాధానం చెప్పారు.

"దేశ ప్రధానితో సహా అందరూ చెత్తను తొలగిస్తున్నారు కదా?" అంటే...

"ఆ రోజు అసలు ఏ పని చేయకుండా విశ్రాంతి తీసుకున్నాం. ఎందుకంటే ప్రతీ రోజూ మా ఊరిని శుభ్రం చేయడమే మా పని కదా..." అంటారు వారు.

కరీంనగర్ జిల్లా, కొహెడ్ మండలం, రామచంద్రాపూర్ ప్రజల చైతన్యం ఇది.

వాళ్లు ఊర్లోని మురికిని, చెత్తను తొలగించడమే కాదు, ప్రతీ హృదయంలో ఉన్న కాలుష్యం తొలగించారు. కుల, వర్గ పరమైన చెత్తను నిర్మూలించారు. నిజమైన స్వచ్ఛ భారత్ అంటే ఏమిటో పద్నాలుగేళ్ల క్రితమే ఈ దేశానికి చూపించారు. వంద శాతం వ్యక్తిగత టాయిలెట్లు సాధించిన అప్పటి ఉమ్మడి రాష్ట్రంలోని ఏకైక పంచాయితీ ఇది.

*సిద్ధిపేట - వరంగల్ హైవే రోడ్డును మరమ్మత్తు చేస్తున్న బి.ఎన్.వి.లు*



నోరు మంచిదవుతే ఊరు మంచిది అంటారు. మరి ఊరు బాగుంటే మనమంతా బాగుంటాం. పిల్లలు సంతోషంగా చదువుతారు, పెద్దలు ఆరోగ్యంగా ఉంటారు. భవిష్యత్ తరాలకు భరోసా ఉంటుంది. ఇలా ఆలోచించి ఆ యువతీ యువకులంతా సొల్లు కబుర్లకు ఫుల్‌స్టాప్ పెట్టి తమ ఊరును బాగు చేద్దామనుకున్నారు. అభివృద్ధంటే రోడ్లు, భవనాలే కాదు, గ్రామాలు పచ్చగా వెలగాలి, స్వచ్ఛంగా పెరగాలి, పరిశుభ్రమైన గాలి నీరుతో తులతూగాలనే నిజాయితీ ఆలోచనలున్న వకుళాభరణం భాను ప్రకాశ్ వారికి దిశా నిర్దేశం చేశారు.

కరీంనగర్ జిల్లాలో కనీస సౌకర్యాలు లేని గ్రామం రామచంద్రాపూర్. ఆ పల్లెకు సర్పంచ్‌గా వకుళాభరణం భానుప్రకాశ్ బాధ్యతలు చేపట్టగానే అక్కడ మార్పు మొదలైంది. పాత్రికేయునిగా, దంతవైద్యుడిగా కొంతకాలం నగరాల్లో బతికిన భానుప్రకాశ్ తన సొంత ఊరుకి వచ్చినపుడల్లా అక్కడి ప్రజల ఇబ్బందులు చూసి చలించిపోయేవాడు. ఎలాంటి సౌకర్యాలు లేని గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పట్టణ జీవితాన్ని వదిలి రామచంద్రాపూర్‌లో అడుగుపెట్టాడు.

ఆయన స్ఫూర్తిదాయకమైన నాయకత్వం వల్ల ఆ మారుమూల పల్లెటూరుకు నేడు గ్రామీణ పారిశుద్ధ్యంలో ఆదర్శప్రాయంగా నిలిచింది.

మొత్తం 2000 జనాభా ఉన్న ఆ గ్రామంలో ఇవాళ ప్రతీ ఇంటికీ మరుగుదొడ్లు ఉన్నాయి.

పర్యావరణం, పారిశుద్ధ్యం పట్ల శ్రద్ధ తీసుకున్నందుకు 'శుభ్రం' అవార్డు అందుకున్నారు. సమిష్టి నాయకత్వం ద్వారా మార్పులు తీసుకువచ్చి, ప్రాథమిక స్థాయిలో గ్రామీణ పరిపాలను సమూలంగా మార్చేసిన కొత్తతరం నాయకుడు భాను ప్రకాశ్. ఈ గ్రామంలో 30 మంది యువతీయువకులు వకుళాభరణం భానుప్రకాష్. నాయకత్వంలో భారత్ నిర్మాణ్ వాలంటీర్లుగా గ్రామాభివృద్ధికి కృషిచేస్తున్నారు.

1999లో రామచంద్రాపూర్ గ్రామంలో సరైన రవాణా సౌకర్యాలు లేవు. కరీంనగర్‌కి వెళ్లే ప్రధాన రహదారికి చేరుకోవాలంటే పది కిలోమీటర్లు నడిచి పోవాల్సిందే! మధ్యలో రామాలయం దగ్గరున్న పెద్ద వాగును కూడా దాటి పోవాలి. ప్రైమరీ పాఠశాల తప్ప చిన్నారులకు వేరే విద్యావకాశాలు లేవు. అలాంటి సమయంలో వకుళాభరణం భానుప్రకాశ్ తన సొంత గ్రామానికి తోడ్పడాలనే ఆలోచనతో రామచంద్రాపూర్‌లో 'సుప్రజ సేవా సమితి'ని ఏర్పాటు చేసి గ్రామాభివృద్ధికి నడుం బిగించారు.

గ్రామం బాగుపడాలంటే ముందు విద్యార్థుల భవిష్యత్‌ని తీర్చి దిద్దాలనే ఆలోచనతో తమ గ్రామంలోని ప్రైమరీ స్కూల్‌ని ఉన్నత పాఠశాలగా మార్చి పదోతరగతి వరకు తమ గ్రామంలోనే చదువుకునే అవకాశం కల్పించారు.

'అక్షర యజ్ఞం' పేరుతో రాత్రి పాఠశాలలు ఏర్పాటు చేసి 18 ఏళ్లలోపు వారికి క్లాసులు నిర్వహించి, డ్రాప్ అవుట్స్‌ని స్కూల్‌కి పంపే ఏర్పాట్లు చేశారు. స్కూల్‌కి టీచర్ల కొరత ఉన్నప్పుడు గ్రామస్థుల భాగస్వామ్యంతో ప్రైవేట్ టీచర్లను నియమించి విద్యార్థుల చదువుకు ఆటంకం లేకుండా చూశారు. ఫలితంగా రామచంద్రాపూర్ పాఠశాలలో పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదే పాఠశాలలో చదివిన 50 మంది నేడు బిటెక్, బిఇడి, ఎంసీఏ, ఏంబీఏ చదివేస్థాయికి ఎదిగి రెడ్డీల్యాబ్స్ లాంటి సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్నారు.

## విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం

భారత్ నిర్మాణ్ వాలంటీర్లు పర్యవేక్షణలో మధ్యాహ్న భోజనం పథకం సక్రమంగా అమలయ్యేలా చూస్తున్నారు. స్కూల్ ప్రారంభానికి ముందు తరువాత విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించి చదువులో



ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై గ్రామంలోని వ్యాపారస్తులకు తెలియజేస్తున్న బి.ఎన్.విలు

'మీకోసం - మేము' కార్యక్రమంలో భాగంగా నిరుపేద వికలాంగునికి సహాయం చేస్తున్న బి.ఎన్.వి.లు



వెనుకబడకుండా చూస్తున్నారు. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇంటెల్ సంస్థ గ్రామీణ అభివృద్ధి కోసం అపార్డ్ చేస్తున్న కృషిని అభినందిస్తూ భారత్ నిర్మాణ్ వాలంటీర్ల కోసం ల్యాప్‌టాప్‌లు ఉచితంగా అందచేశారు. దానిలో భాగంగా రామచంద్రాపూర్ గ్రామానికి కూడా ఒక ల్యాప్‌టాప్ అందింది. దీని ద్వారా భారత్ నిర్మాణ్ విద్యార్థులకు లెక్కలు, ఇంగ్లీష్ సులభంగా బోధించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్ ద్వారా ఆ సిలబస్‌ని విద్యార్థులకు అందిస్తున్నారు.

## ఆరోగ్యం

ఒకప్పుడు రవాణా సౌకర్యంలేక అనారోగ్యం పాలైతే ఎన్నో ఇబ్బందులు పడిన ఈ గ్రామస్థులు క్రమంగా అభివృద్ధి పథం వైపు పయనిస్తూ నేడు తమ గ్రామంలోనే ఆరోగ్య కార్యకర్తలను ఏర్పాటు చేసుకున్నారు. భారత్ నిర్మాణ్ వాలంటీర్ల సహాయంతో వివిధ సంస్థలు ఇక్కడ ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ గ్రామీణుల్లో ఆరోగ్య చైతన్యాన్ని కల్గించారు.

## నేత్రదానంలో ప్రథమం

ఐ క్యాంపులు నిర్వహించి నేత్రదానంపై అవగాహన కల్పించడంలో వకుళాభరణం భానుప్రకాశ్ చేసిన కృషి ఫలితంగా సంపూర్ణ నేత్రదాన గ్రామంగా దేశంలోనే మొదటి స్థానం పొందింది.

మహిళల ఆరోగ్యంపై అవగాహన కలిగించే కార్యక్రమాలు నిర్వహించి వందశాతం ఆసుపత్రిల్లోనే ప్రసవం జరిగేలా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడంలో బిఎన్‌విలు విజయం సాధించారు. అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి, ప్రతీ సంవత్సరం సామూహిక సీమంతాలు చేస్తున్నారు.

అశావర్కర్లు, అంగన్‌వాడీల సమన్వయంతో భారత్ నిర్మాణ్ వాలంటీర్లు మహిళలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహనా కార్యక్రమాలు, స్కూల్‌లో విద్యార్థుల కోసం హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నారు.

## మద్యం షాపు తొలగింపు

మద్యపానం మాన్పించడానికి చైతన్య సదస్సు నిర్వహించి తాగుడువల్ల కలిగే అనారోగ్య, సామాజిక సమస్యలను గ్రామీణులకు

*పాఠశాలలో శ్రమదానం చేస్తున్న బాల బి.ఎన్.విలు*



వివరిస్తున్నారు. స్ఫూర్తి పొందిన ప్రజలంతా ఏకమై రామచంద్రాపూర్‌లో మద్యం షాపును తొలగించారు.

రామచంద్రాపూర్ ప్రజల దాహం తీర్చే ఏకైక జీవజలం మోయతుమ్మెద వాగు మాత్రమే! సకాలంలో వానలు లేక ఆ వాగు కూడా ఎండిపోయింది. గ్రామస్థులంతా కలిసి వాగులో బోర్లు, ఓపెన్ వెల్స్ వేసి పైప్‌ల ద్వారా గ్రామంలోని ఇంటింటికీ నీళ్లను అందిస్తున్నారు. వాగులోని ఇసుక పొరల్లో సహజంగానే ఫిల్టర్ అయిన నీళ్లు గ్రామస్థులకు అందుతున్నాయి. దీనికి తోడు ప్రజల భాగస్వామ్యంతో, పంచాయితీ సహకారంతో 2010లో రెండున్నర లక్షల వ్యయంతో మినరల్ వాటర్ ప్లాంట్‌ని కూడా ఏర్పాటు చేసుకున్నారు. 3 రూపాయలకే ఇరవై లీటర్ల మంచి నీళ్లు గ్రామస్థులందరికీ అందుతున్నాయి.

వంట గ్యాసు ఉన్నప్పటికీ ప్రతీ ఇంట్లో పొగరాని పొయ్యిలను స్వచ్ఛంద సంస్థల సాయంతో ఏర్పాటు చేశాయి. నెడ్‌కాప్ సాయంతో కొన్ని కుటుంబాలు బయోగ్యాస్, గోబర్‌గ్యాస్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసుకున్నారు.

## వందశాతం మరుగుదొడ్లు

ఈ గ్రామానికి డ్రైనేజీ సిస్టం లేకపోయినప్పటికీ ప్రతీ ఇంట్లో మొక్కలను పెంచుతూ వాడిన నీటిని మొక్కలకు పారేలా చేస్తున్నారు. ఇంకుడు గుంతలు తవ్వి వాన నీటిని పొదుపు చేస్తున్నారు. ప్రతీ వీధి చివర చెత్తబుట్టలను ఏర్పాటు చేశారు. ఎక్కువ చెత్తను కంపోస్టు ఎరువుగా తయారుచేయడం ద్వారా చెత్తను కూడా సద్వినియోగం చేస్తున్నారీ గ్రామస్థులు. ప్రతీ ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డిని ఏర్పాటు చేసుకోవడంలో గ్రామస్థులకు బిఎన్‌విలు సహకరించారు. ఫలితంగా వందశాతం మరుగుదొడ్లు ఉన్న గ్రామంగా గుర్తింపు పొంది నిర్మల్ గ్రామ పురస్కారం పొందారు.

## పూరిళ్లు లేని గ్రామం

రామచంద్రాపూర్ గ్రామ జనాభా 2,100 ఆంధ్రప్రదేశ్‌లో పూరిళ్లు లేని గ్రామాలంటూ ఉంటే ఈ గ్రామం ముందువరసలో ఉంటుంది. ఇందిరమ్మ ఇళ్ళపథకం సంపూర్ణంగా విజయవంతం అయింది ఇక్కడే!

69 శాతం బీసీలు, 30 శాతం ఎస్సీలు, ఒక్క శాతం ఓసీలున్న ఈ గ్రామంలో అందరూ వ్యవసాయం మీదే ఆధారపడి బతుకున్నారు. విభిన్న సామాజిక వర్గాలున్నప్పటికీ గ్రామాభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా పనిచేయడం విశేషం. ఈ గ్రామం ముఖద్వారంలోనే కాకతీయుల కాలం నాటి రామాలయం వుంది.

2001 వరకు ఈ దేవాలయంలోకి దళితులకు ప్రవేశం లేదు. భానుప్రకాష్ చొరవతో దేవాలయంలోకి ప్రవేశం కల్పించారు. గ్రామస్థుల సహకారంతో 33/11 కె.వి. సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసుకున్నారు. దీనికోసం రైతులంతా కలిసి ఎకరం భూమినిచ్చారు. దీంతో వీరి విద్యుత్ సమస్యలు తీరాయి.

## అందరి చూపు రాంచంద్రపూర్ వైపు....

తమ గ్రామాన్ని అభివృద్ధి పరచుకోవడమేకాక తమ చుట్టూ ఉన్న గ్రామాల్లో కూడా చైతన్యం పెంచేలా రామచంద్రాపూర్ బిఎన్‌వి (భారత్ నిర్మాణ్ వాలంటీర్లు) లు కృషి చేస్తున్నారు. ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లోని 16 గ్రామాల్లో భారత్ నిర్మాణ్ వాలంటీర్లకు, శిక్షణ నిచ్చే కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ను గుర్తించి వారికి అభివృద్ధి ఫలాలు అందేలా కృషిచేయడానికి అక్కడి యువతను తీర్చిదిద్దే ప్రయత్నం చేశారు.

## గ్రామవిధాన మండలి

దేశంలో ఎక్కడా లేని కొత్తవిధానం మాజీ సర్పంచ్ భానుప్రకాష్ ఏర్పాటు చేశారు. అదే గ్రామ విధానమండలి, దీన్లో రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి పట్ల ఆసక్తి వున్న 15 మంది సభ్యులు ఉంటారు. వీరికింద వివిధ కమిటీలు అభివృద్ధి పనులను సమీక్షిస్తాయి. వీరికి సహాయకులుగా బిఎన్‌విలు వ్యవహరిస్తారు.



రాంచంద్రాపూర్ గ్రామభివృద్ధిలో గ్రామవిధాన మండలి కూడా విశేష కృషి చేసింది.

పాలకులు స్మార్ట్‌సిటీలంటూ సింగపూర్ వైపు చూస్తుంటే, ఈ తెలంగాణ పల్లె సాధించిన ప్రగతిని చూడడానికి ఇతర రాష్ట్రాల ఐఎఎస్‌లు ఇక్కడికి వచ్చి ఈ స్మార్ట్ విలేజీలో పాఠాలు నేర్చుకుంటున్నారు. ఎన్ఐఆర్‌డి డైరెక్టర్ జనరల్ ఎంవీ రావు కూడా ఈ గ్రామం సందర్శించి వీరు చేస్తున్న కృషిని గుర్తించి ఇక్కడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం కంప్యూటర్‌ని బహూకరించారు.

ఇక్కడ ప్రతీ గడప అభివృద్ధికి నమూనాగా కనిపిస్తుంది.

– *శ్యాంమోహన్, ఫ్రిలాన్స్ జర్నలిస్టు,*
*94405 95858*





నీటిబోర్ల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను శుభ్రం చేయుట మరియు
నీటి విలువ గురించి అవగాహన కల్గిస్తున్న తాళ్ళఖమ్మం పహెడ్ బి.ఎన్.వి.లు.



పారిశుధ్యంపై అవగాహన
కార్యక్రమంలో పాల్గొన్న
గోపాలపురం మండలం
వాదాలకుంట గ్రామస్తులు.

# భారత్ నిర్మాణ్ వాలంటీర్ల






మొక్కలు నాటే కార్యక్రమం తలపెట్టిన పశ్చిమ గోదావరి జిల్లా
జి. పంగిడి గూడెం గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చాడ మండల
కార్యాలయంలో జరిగిన
భారత్ నిర్మాణ్ వాలంటీర్ల శిక్షణకు
హాజరైన గ్రామస్తులు




డ్రైనేజి పూడికను తీస్తున్న రంగారెడ్డి జిల్లా
బాసిర్‌బాద్ మండలం,
నంద నాయక్ తండా బి.ఎన్.వి.లు.








మందమర్రి మండల
కార్యాలయంలో జరిగిన
భారత్ నిర్మాణ్ వాలంటీర్ల
శిక్షణకు హాజరైన గ్రామస్తులు

# అపూర్వ విజయాలు



మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న
కామగిరి గ్రామ
భారత్ నిర్మాణ్ వాలంటీర్లు





విపత్తుల సమయంలో నీరు
మరియు పారిశుద్ధ్యంపై
తీసుకోవలసిన జాగ్రత్తల పై
అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న
తూర్పు గోదావరి జిల్లా
అయినవల్లి మండలం, వీరవల్లి పాలెం
గ్రామస్తులు ఎ.ఎన్.ఎమ్.లు, ఇతరులు.



# గ్రామాభ్యుదయమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వరాల జల్లులు

భరోసా, భద్రత, భవితలు నవ్యాంధ్ర నిర్మాణానికి తారక మంత్రాలుగా భావించి, ముందుకు సాగుతానని, ప్రజల సహాయ సహకారాలు అందుకు సదా అవసరమని, ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల ను సమాన దృష్టితో చూసి, అభివృద్ధిలో సమాన భాగస్వామ్యం కల్పిస్తానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు హామీ యిచ్చారు.

మహాత్మాగాంధీ 150 వ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి 110వ జయంతిని పురస్కరించుకొని, నవ్యాంధ్ర రాజధాని విజయవాడలో ఏర్పాటయిన పలుకార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.



అక్టోబరు 2న విజయవాడలో పాదయాత్ర ప్రారంభించిన ముఖ్యమంత్రి నగరంలోని పలు ప్రాంతాలు పర్యటించి, వీధి వీధిని పరిశీలించి, అక్కడి ప్రజానీకం అవసరాలను అడిగి తెలుసుకొన్నారు. అనుకోకుండా విచ్చేసిన ముఖ్యమంత్రిని చూసి కొందరు ఉబ్బి తబ్బిబ్బయితే అనురాగంతో, అప్యాయంగా పలుకరించి, యోగ క్షేమాలు తెలుసుకొన్న ముఖ్యమంత్రి తీరుకు కొందరు పులకించిపోయారు.

గతంలో రెండు విడతలుగా, తొమ్మిదేళ్ళ పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన చంద్రబాబు నగరంలో కాలుపెట్టని ప్రాంతాలకు సైతం కాలినడకన, పలుశాఖలకు చెందిన అధికారులను, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు, దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర లాంటి రాష్ట్ర మంత్రుల ను, జిల్లా కలెక్టరు యం. రఘునందనరెడ్డి, విజయవాడ పోలీసు కమీషనర్ ఎ.వి. వెంకటేశ్వర రావు లాంటి ముఖ్య అధికారులను కూడా ముఖ్యమంత్రి వెంటబెట్టుకొని దాదాపు మూడు కిలో మీటర్ల పాదయాత్ర నిర్వహించటం విజయవాడ నగర వాసులు మరుపురాని, మర్చిపోలేని అపురూప ఘట్టంగా భావిస్తున్నారు.

దేశ ప్రధాని నరేంద్రమోది ఢిల్లీ నగరంలో 'స్వచ్ఛభారత్'ను ప్రారంభించిన అక్టోబరు 2 న ముఖ్యమంత్రి విజయవాడలో 'స్వచ్ఛ భారత్'కు బాసటగా, స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను ప్రారంభించటం పట్ల పలువురు హర్షామోదాలు వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన నందమూరి తారక రామారావు పేరిట పలు పథకాల

ను చంద్రబాబునాయుడు ప్రారంభించారు.

యన్.టి. ఆర్. భరోసా పథకం, యన్.టి.ఆర్. ఆరోగ్య పథకం, యన్.టి.ఆర్. సుజల స్రవంతి పథకం, జన్మభూమి -మా ఊరు పథకం, విద్యుత్ పొదుపు పథకం, పారిశుద్ధ్య పథకం లాంటి వాటిని ముఖ్యమంత్రి విజయవాడలో ప్రారంభించి, నవ్యాంధ్ర రాజధానిగా విజయవాడను తీర్చిదిద్దటానికి నడుం బిగించారు.

యన్.టి.ఆర్. భరోసా పథకంలో వృద్ధులకు పెన్షన్ మొత్తాన్ని నెలకు రూ. 200 ల నుంచి రూ. 1000 లకు పెంచుతున్నట్లు గతంలో చంద్రబాబునాయుడు చేసిన ఎన్నికల ప్రకటనను విజయవాడలో మొట్టమొదట అమలు చేసి, ప్రజలకిచ్చిన హామీని కార్యరూపంలోకి తెచ్చారు. వృద్ధుల పింఛన్ రూ. 1000 కి పెంచుతూ, జంగమ్మ అనే వృద్ధురాలను, కృష్ణ అనే 80 ఏళ్ళ వృద్ధుణ్ణి, సుభద్రమ్మ అనే వితంతువుల ను స్వయంగా వేదిక పైకి ఆహ్వానించి, పెన్షన్‌కు సంబంధించి వెయ్యి రూపాయల చెక్కులను వారికి అందించి, వారి వారి మనోభావాలను అడిగి తెలుసుకున్నారు.

గోవిందు అనే వికలాంగ యువకుడి పెన్షను 500 ల నుంచి 1500 రూపాలయలకు పెంచిన బ్యాంకు చెక్కును అతనికి వేదిక మీదనే అందించారు. పెన్షన్ పొందటానికి అర్హులైనవారు ఒక్కరు కూడా ఏకారణం చేతనైనా అందుకోకుండా వుండటానికి వీల్లేదని, అనర్హులు పెన్షన్ పొందటానికి కూడా వీల్లేదని ముఖ్యమంత్రి సభా ముఖంగా వివరణ యిచ్చారు. పెన్షన్‌దారులు ఇకపై అధికారాల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి వుండదని, ఉద్యోగుల జీతాలు మాదిరి ప్రతినెలావారి అకౌంటుల్లో ఆ మొత్తాలు జమచేయబడతాయని, ఆ విషయం వారికి నేనే స్వయంగా ఫోను చేసి చెపుతానని, అందుకోసం ప్రతి పెన్షన్‌దారులు ఒక సెల్‌ఫోను ప్రభుత్వం తరుపున అందిస్తానని ప్రేక్షకుల కరతాళ ధ్వనుల మధ్య ముఖ్యమంత్రి ప్రకటించారు.

ప్రజల ఆరోగ్యమే దేశ సౌభాగ్యానికి మూలమన్న ముఖ్యమంత్రి యన్.టి.ఆర్. ఆరోగ్య పథకం కూడా విజయవాడలోనే ప్రారంభించారు. నిరుపేదలు అనారోగ్యాల పాలైనపుడు ఖరీదైన వైద్యం చేయించటం కోసం, ప్రభుత్వం రూ. 2 లక్షలు మాత్రమే ఆర్థిక సాయం అందించేదని, ఇపుడు దాన్ని రూ. రెండున్నర లక్షలకు పెంచుతున్నామని యన్.టి.ఆర్. ఆరోగ్య పథకం ప్రాధాన్యతను ముఖ్యమంత్రి వివరించారు.

త్రాగునీటి కోసం రాష్ట్రంలోని చాలా రాష్ట్రాలలో ప్రజలు అవస్థలు పడుతున్నారని, నవ్యాంధ్రప్రదేశ్‌లోని ఏ మనిషి మంచినీటి కోసం ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, అందుకోసమే యన్.టి.ఆర్. సుజల స్రవంతి పథకం ప్రవేశపెడుతున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. 20 లీటర్ల మంచి నీరును కేవలం 2 రూపాయలకు అందించటమే ఈ పథకం ప్రధానోద్దేశ్యమని చెప్పారు.

కొన్ని జిల్లాల్లో ఈ మంచి నీటి అవసరం నామమాత్రంగా వున్నా, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో మంచినీటి కోసం ప్రజలు కిలో మీటర్ల ప్రయాణించాల్సిన దుస్థితిని రూపుమాపాలనే ఉద్దేశ్యంతో ఈ పథకం ప్రారంభించబడిందన్నారు. విద్యుత్ కొరతను అధిగమించి, నవ్యాంధ్రప్రదేశ్‌ను వెలుగుల్లో వికసింపజేయటానికి విద్యుత్ పొదుపు పథకం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. తక్కువ విద్యుత్‌తో వెలుగులు నింపే యల్.ఇ.డి.బల్బులను కేవలం 10 రూపాయిలకే ఇచ్చే ఏర్పాట్లు చేశామని, నాల్గువందల రూపాయల ఖరీదు చేసే ఈ బల్బులను పది రూపాయలకు అందజేయటం వల్ల, ప్రభుత్వంపై ఆర్థిక భారం పడటం సహజమని, ఏ గ్రామంలోనూ, ఏ పరిశ్రమ విద్యుత్‌కోతలు వుండకూడదనే లక్ష్యంతో ఈ పథకం ప్రారంభిస్తున్నట్లు చెపుతూ, ఈ విధంగా ఆదా కాబడిన విద్యుత్‌తో బోరులకు 7 నుంచి 9 గంటలు విద్యుత్‌ను అందించటం సాధ్యమౌతుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. పాదయాత్రలో భాగంగా కొన్ని ప్రదేశాల్లో ఆగి రోడ్ల వెంట మొక్కలు నాటారు. పారిశుద్ధ్య పనివారితో కలిసి ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి మురుగు కాల్వల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించారు.

'నీ వూరు, నీ గ్రామం బాగుంటే నీ రాష్ట్రం బాగుంటుంది. మన రాష్ట్రాలు బాగుంటే మనదేశం బాగుంటుంది' ఆ సదుద్దేశ్యంతోనే ప్రధాని 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారని, మనం కూడా వారి స్ఫూర్తితో ముందుకు సాగి మన పరిసరాలను పరిశుద్ధంగా తయారుచేయాలన్నారు.




మన వీధిలో మురికి చెత్త పేరుకుపోతే, ఈగలు, దోమల్లాంటి రోగ కారకాల ఉత్పత్తి పెరుగుతాయని, అవి మనం తినే ఆహార పదార్థాలను కలుషితం చేయటం వల్ల మన ఆరోగ్యమే దెబ్బతింటుదన్న విషయం ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. మన పరిసరాలను, మన గ్రామాలను, మన రాష్ట్రాన్ని కూడా పారిశుద్ధ్యంగా చేయగలిగితే, ప్రపంచంలో పారిశుద్ధప్రదేశ్‌గా ఆంధ్రప్రదేశ్ వెలుగొందటం తథ్యమని ముఖ్యమంత్రి సగర్వంగా ప్రకటించారు. ప్రతి వారూ వారానికి రెండు గంటలు, ఏడాదికి 100 గంటలు పారిశుద్ధ్యం కోసం కేటాయిస్తే, మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యంల సాధించవచ్చన్నారు. దృష్టిని ఆ వైపుకు మరల్చాల్సిన బాధ్యత నాయకుల పైన, అధికారుల పైన వుందన్నారు.

రైతులు, డ్వాక్రా మహిళల భవితకు భద్రత కల్పించే పథకాల వివరాలు కూడా వెల్లడించారు. రైతుల శ్రేయస్సు ప్రతిపాదించింది. రుణమాఫీ పథకం కాదని, రుణ విముక్తి పథకమని, అందుకోసం రైతుసాధికారత వ్యవస్థకు తుది మెరుగులు దిద్దుతున్నామని చెప్పారు.

రుణమాఫీ విషయం నోచుకోక కాకతాలీయంగా, అనాలోచనతో ప్రకటించలేదని రైతుల కష్టాలను, వారి ఆర్థిక ఇబ్బందులను దగ్గర నుంచి పరిశీలించినపుడే రైతులకు మేలు చేసి, వ్యవసాయానికి చేయూత నిచ్చే చర్యలు చేపట్టాలనే ఆలోచన వచ్చిందని చంద్రబాబు నాయుడు చెప్పారు.

63 ఏళ్ళ వయస్సులో ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా, 208 రోజులు పాటు పాదయాత్ర జరిపి, 2800 కిలోమీటర్ల సుదీర్ఘ ప్రయాణంలో వేలాది మంది ఆర్థిక ఇబ్బందులు, అవస్థలు పరిశీలించానని, ఆ పరిశీలనే రైతులను, ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు చేయూతనివ్వాలనే తలంపుకు కారణమన్నారు. రుణమాఫీకి రాష్ట్రం లోటుబడ్జెట్‌తో వుండటం కారణమని, రైతులకు తాత్కాలిక లబ్ధి చేకూర్చటం కోసం పంట రుణాలను రీషెడ్యూల్ చేయమన్నా ఆర్.బి.ఐ. కి వున్న ఇబ్బందుల కారణంగా, అది నెరవేరలేదు అలాగే కేంద్ర ప్రభుత్వం తక్షణసాయం అందించటానికి కొన్ని ఇబ్బందులు ఉండటంతో కేంద్రం ముందుకు రాలేక పోయిందన్నారు. రైతుల్ని రుణ విముక్తుల్ని చేయటం ధ్యేయంగా, ప్రభుత్వం ముందుకు సాగుతుందని, రైతులు తీసుకొన్న పంట రుణాలలో 20 శాతం అక్టోబరు 22న, దీపావళి కన్నా ఒకరోజు ముందే బ్యాంకులకు జమ చేసి, రైతుల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపుతామన్నారు.

ఇక డ్వాక్రా మహిళల విషయం ప్రస్తావిస్తూ, తాను ముఖ్యమంత్రిగా వున్నప్పుడే ఈ వ్యవస్థకు నాంది పలికానని, ఇప్పుడు రాష్ట్రంలో సుమారు 7,60,000 మించి ఈ సంఘాల్లో సభ్యులుగా వున్నారని, వారందరకూ ఆర్థిక వెసులుబాటు కల్పించి, అందరినీ రుణ విముక్తుల్ని చేయటం ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చెప్పారు.

పాదయాత్రలో ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు. మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు పాదయాత్ర కొనసాగింది. ఎండ తీవ్రత ఎక్కువగా వున్నా లెక్క చేయకుండా ప్రజలు ఉత్సాహంగా, ముఖ్యమంత్రి వెంట నడిచారు. అనంతరం ఏర్పాటయిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి సుదీర్ఘ ప్రసంగం, దాదాపు గంటకు పైగా చేశారు. సభకు మహిళలు ఎక్కువగా విచ్చేసి, ముఖ్యమంత్రి ప్రసంగానికి పలుమార్లు చప్పట్లతో హర్షం తెలియజేశారు. అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధుల చేత మాత్రమే కాకుండా, మీడియా చేత కూడా చంద్రబాబునాయుడు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించటం ఈ కార్యక్రమానికి ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చింది.

## విజయవాడే రాజధాని

ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని ఎంపిక విషయంలో ఎన్నో ప్రతి బంధకాలు, మరెన్నో వత్తిళ్ళు ఎదురయ్యాయని, వాటన్నింటిని అధిగమించి, విజయవాడనే రాజధానిగా ప్రకటించానని, కృష్ణానదికి ఇరువైపులా రాజధాని విస్తరిస్తుందని ముఖ్యమంత్రి రాష్ట్ర భారీనీటి పారుదల శాఖ కార్యాలయం అతిథి గృహంలో ఏర్పాటయిన మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. రాజధానిని ప్రపంచ స్థాయి నగరంగా మార్చటానికి మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నట్లు చెప్పారు.

ఎ.పి.కి ప్రత్యేక హోదాయిచ్చే విషయం కేంద్రం పరిశీలనలో వుందని, అలాగే రెవెన్యూ లోటును భర్తీ చేయటానికి కూడా కేంద్రం సుముఖత వ్యక్తం చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. విద్యారంగంలో



సంస్కరణలు అవసరమని అభిప్రాయపడిన ముఖ్యమంత్రి సంక్షేమ హాస్టళ్ళను రెసిడెన్సియల్ విద్యాలయాలుగా మార్చే ఆలోచనతో వున్నట్లు చెప్పారు. నాలుగేళ్ళలో రైతును రుణ విముక్తి కల్పిస్తామని మరో మారు స్పష్టంగా చెప్పారు.

రాజధానికి అవసరమైన భూమి సేకరణ విషయంలో భూముల స్వంతదారులు సహకారం అందించాల్సిన అవసరం వుందన్నారు. వత్తిళ్ళకు తలొగ్గి ప్రకాశం లేదా ఇతర ప్రాంతాల్లో ఎక్కడైనా రాజధాని ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖత కనబరచివుంటే, తక్కువ ధరకే భూములు లభించి, ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గేదని, అలా కాకుండా రాష్ట్ర ప్రజలందర్నీ సమదృష్టితో చూడటం వల్లనే విజయవాడ రాజధానిగా నిర్ణయం జరిగిందని, భూముల విషయంలో స్వంత దారులు పట్టు పట్టం సరికాదన్నారు.

## త్వరలో ఎ.పి.కి ప్రత్యేక హోదా!

ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం పరిశీలన జరుపుతుందని, అలాగే రెవెన్యూ లోటును తీర్చే దిశగా కేంద్రం ముందుకు సాగుతుందని, ఈ నెల 15 తర్వాత అదనపు నిధులు ఎ.పి.కి కేటాయిస్తామని కేంద్ర ఆర్థిక, పరిశ్రమల, వాణిజ్య పన్నుల శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

రాష్ట్ర విభజన తర్వాత ఎ.పి. రూ.16,200 కోట్లు లోటుతో వున్న విషయం కేంద్రానికి తెలుసని, అది త్వరలోనే పరిష్కారమౌతుందని నిర్మలా సీతారామన్ అన్నారు. ఆర్.బి.ఐ. స్వయం ప్రతిపత్తి గల సంస్థ కావటం వల్ల, వత్తిడి తెచ్చి రుణాల రీషెడ్యూల్ చేయించటం సాధ్యం కాలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రాల అవసరాలన్నీ తీర్చటం సాధ్యం కాని విషయమని, అందుకు అధ్యయనం, పరిశీలన పూర్తి స్థాయిలో జరిగితే వీలవుతుందన్నారు.

కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారని, బి.జె.పి., తెలుగుదేశం అనే బేధభావం లేకుండా సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని కేంద్ర మంత్రి చెప్పారు.

*- దాసరి ఆళ్వార స్వామి*
*ప్రీలాన్స్ జర్నలిస్టు*

# ప్రకృతి వైపరీత్యాల సమయంలో త్రాగునీటి నిర్వహణ గ్రామ పంచాయితీ చేపట్టవలసిన చర్యలు



**ముఖ్యంగా నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత విషయంగా మిగిలిన సమయాలలో కంటే విపత్తుల సమయంలో గ్రామ పంచాయితీలు ఎక్కువ దృష్టి సారించాలి.**

ఈ విపత్తుల వలన ఆస్తి నష్టం. జన నష్టం కలగడమే కాకుండా నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య సౌకర్యాలకు కూడా నష్టం వాటిల్లుతుంది. అందువలన నీటి సరఫరాకు, పారిశుద్ధ్యానికి అంతరాయం కలగడమే కాకుండా తాత్కాలికంగా త్రాగునీటి సరఫరా మరియు మురుగు నీట సరఫరాలు నిలిచి పోతాయి.

### విపత్తుల సమయంలో త్రాగేనీటి సరఫరా, నిర్వహణలో గ్రామ పంచాయితీల పాత్ర ఏమిటి?

గ్రామ పంచాయితీలు విపత్తుల సమయంలో ముఖ్య భూమికను పోషిస్తాయి. ఈ సమయంలో గ్రామ పంచాయతీలు,



- పూర్వపు విపత్తులను దృష్టిలో ఉంచుకొని ముందుగానే రాబోయే విపత్తులకు అనుగుణంగా అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాలి.
- విపత్తుల సమయంలో వచ్చినటువంటి విపత్తు తాకిడిని ప్రభావాన్ని తెలుసుకోవాలి.
- విపత్తుల తాకిడి తర్వాత సరైన దిద్దుబాటు చర్యలను తీసుకోవాలి.

### విపత్తుల సంభంవిచక ముందే తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి?

- ప్రతి గ్రామ పంచాయితీ "గ్రామీణ విపత్తుల నిర్వహణ కమిటీ" ని ఏర్పాటు చేసుకోవాలి. ఈ కమిటీ గత విపత్తుల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని 'గ్రామీణ విపత్తుల నిర్వహణ ప్రణాళిక' ను తయారు చేసుకోవాలి. నీటి సరఫరా, పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రతకు సంబంధించి ఏఏ ప్రాంతాలలో నష్టం కలిగే వీలుందో గుర్తించాలి. అలాగే పూర్వపు విపత్తుల సమయంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చేతి పంపు ప్లాట్‌ఫామ్, పబ్లిక్ కుళాయిల ఎత్తులను పెంచేలా జాగ్రత్తలు తీసుకోవాలి. పంచాయితీ విపత్తులను ఎదుర్కొనే దిశగా ఏఏ అంశాలను "ఎక్కడ, ఎప్పుడు, ఎలా" నిర్వహించాలో ముందస్తుత ప్రణాళికతో ఉండాలి.
- విపత్కర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు, పారిశద్ధ్యం సౌకర్యాల పరంగా ప్రజల మద్ధతులో గ్రామపంచాయతీకి అనువైన గ్రామ నీటిభద్రతా ప్రణాళికను తయారుచేసుకొని, అమలుపరచాలి.
- గ్రామ పంచాయతీ విపత్తుల ప్రణాళికలో త్రాగునీటి నిల్వలకు సంబంధించిన ప్రదేశాలను ముందుగానే ఎంచుకోవాలి. విపత్తుల సమయంలో గ్రామీణ విపత్తుల ప్రణాళిక సంఘం సుదూర ప్రాంతాల నుండి మంచి నీటి సరఫరా కోసం వాహనాలు/ నీటి ట్యాంకర్లను సిద్ధం చేసుకోనేందుకు ప్రణాళికను రచించాలి.
- విపత్తుల సమయంలో రేడియో/టివిల ద్వారా వచ్చేటటువంటి విపత్తుకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకుంటూ, అందుకు అనువుగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగిన చర్యలను చేపట్టాలి.
- పైపుల ద్వారా నీటి సరఫరా జరుగుతున్న ప్రదేశాలలో పైప్‌లైన్‌లో మలుపుల, వంపుల వద్ద ఏర్పడిన లీకేజీలు, మరియు హానికర

ప్రదేశాల గురించి వాటి నివారణకు తగు ఏర్పాట్లు చేసుకోవాలి.

- త్రాగునీటి వనరుల వద్ద ముందుగానే పారిశుద్ధ్య సౌకర్యాలకు సంబంధించిన సర్వే నిర్వహించి తగు చర్యలను తీసుకోవాలి.
- వ్యర్థ పదార్థాల నిర్వహణకు సంబంధించిన స్పష్టమైన చర్యలు తీసుకోవాలి.
- విపత్తుల సమయంలో అవసరమైన పనిముట్లు, ఆయుధాలు మరియు వస్తువులను అందుబాటులో ఉంచుకొని కావాలసిన సాంకేతిక సిబ్బందిని గుర్తించి అన్నివేళలా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలి.
- విపత్తుల సమయంలో త్రాగునీటి నాణ్యత కోసం హెచ్2ఎస్ వయల్స్, బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ టాబ్లెట్స్ మొదలగునవి తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవాలి.
- విపత్తుల సమయంలో నీటి బావులు, చెరువుల చుట్టూ ఉన్న ప్రదేశాలలో క్రిమిసంహరకాలను (సున్నము బ్లీచింగ్ పౌడర్ మొ.) వెదజల్లెందుకు అందుబాటులో ఉంచుకోనే విషయంగా అప్రమత్తంగా ఉండాలి.
- విపత్తుల సమయంలో త్రాగునీటి నిర్వహణకు సంబంధించి నీటిని వేడి, చేయడం, క్లోరినేషన్ చేయడం మరియు చేతులు శుభ్రపరుచుకోనే పద్ధతుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి.
- వరదలు/ కరువుల ఒక రోజులో ఏర్పడేవి కావు. కాలగమనంలో సంభవిస్తాయి. కనుక విపత్తుల నివారణకు భూగర్భ జలశాక వారి సాంకేతిక సహాయంతో నీటి వనరుల పెంపుకు తగు ప్రణాళికను రూపొందించుకొని, అమలు పరచాలి.
- ఈ చర్యలు అన్నింటిని గ్రామ పంచాయితీ, త్రాగునీటి సరఫరా శాఖ ఇంజనీర్ల సహకారంతో, తగు సమన్వయంతో నిర్వహించాలి.

## విపత్తు సమయంలో తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి?

- విపత్తు సమయంలో నీటి సరఫరాను నిర్లక్ష్యం చేయరాదు. ఎందుకంటే ఇది పారిశుద్ధ్యం మరియు ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలను వేగవంతం చేస్తుంది. అంతేకాక, పైన చెప్పిన అంశాలను ఓ ప్రణాళిక ప్రకారం అమలు చేసిన యెడల ఆస్తి నష్టం, జన నష్టం జరగకుండా కొంత వరకు నివారించవచ్చును.
- ఈ సమయంలో నీటి నాణ్యత మరియు నీటి పారిశుద్ధ్యంను కాపాడేందుకు బహిరంగ మలవిసర్జన చేయకుండా చర్యలు





తీసుకోవాలి. కనుక ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు గానూ, అవసరం కొరకు "తాత్కాలిక మరుగుదొడ్లను" ఏర్పాటు చేయాలి(ట్రెంచ్‌ల ఏర్పాటు).

- అదే విధంగా సురక్షిత త్రాగునీటిని ట్యాంకర్ల ద్వారా ప్రతి కుటుంబానికి సరిపడు పరిమాణంలో సేకరించి, సరఫరా చేయాలి.
- అదే విధంగా ప్రజల నిత్య అవసరాల కోసం కూడా సరిపడు నీటిని సరఫరా చేయాలి. అలా చేయడం వలన పారిశుద్ధ్యం మరియు ఆరోగ్యం చెడి పోకుండా ఉంటుంది.

## విపత్తుల తర్వాత తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి?

- విపత్తు తర్వాత గ్రామపంచాయితీ మొదటగా తాజాగా పారిశుద్ధ్య సర్వే నిర్వహించి జరిగిన నష్టాలు, ప్రమాదాలను లెక్కించి వాటి తొలగింపు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి. అదే విధంగా నీటి సరఫరా విషయంలో ఎక్కడెక్కడైతే మార్పులు, చేర్పులు మరియు మరమ్మత్తులు అవసరమో గుర్తించి వెంటనే పూర్తి చేయాలి. మరియు కాలువల నిర్మాణాలను గమనించి వాటి పునరుద్ధరణకు ఆర్‌డబ్ల్యుఎస్ఎస్ ఇంజనీర్ల సహాయంతో నిధులు సమకూర్చుకోవాలి.
- తర్వాత గ్రామ నీటి సరఫరా కమిటీ విపత్తుల వలన చనిపోయిన జంతువుల కళేభరాలను, వ్యర్థాలను తొలగించి, సురక్షితంగా వాటిని ఖననం చేయడం, పూడ్చడం వంటి చర్యలు చేపట్టాలి.
- ఈ విపత్తుల ద్వారా వచ్చిన అనుభవాలను రికార్డు చేసి భవిష్యత్తులో పాఠాలుగా పనికి వచ్చేందుకు వీలుగా భద్రపరచాలి. వాటి ఆధారంగా విపత్తు నిర్వహణ ప్రణాళికను మరియు సమర్థవంతంగా తయారు చేయాలి.
- అతి త్వరగా త్రాగు నీటిని అందించాలి. అలా చేయడం వలన పారిశుద్ధ్యం పాడవకుండా, ఆరోగ్యం దెబ్బ తినకుండా ఉంటుంది. బలహీన వర్గాలను, మహిళలను, పిల్లలను, వికలాంగులను, నిరుపేదవర్గాల వారిని దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలి.

విపత్తుల రానే రాకుడదు. వస్తే అతి తక్కువ నష్టం జరిగేందుకు మనమందరం సిద్ధంగా ఉండాలి.

**ఎ. నాగేశ్వరరావు & పి. మాధురి,**
**నీరు మరియు పారిశుద్ధ్య కేంద్రం, ఎ.ఎం.ఆర్. - అపార్డ్**




# స్థానిక ప్రభుత్వాల్లో మహిళా ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యం

**73వ రాజ్యాంగ సవరణ తదనంతర కాలంలో పంచాయితీరాజ్ సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరిగి మహిళల్లో మార్పు వచ్చింది. రాజ్యాంగం తన ప్రవేశికలో ఇచ్చిన సామాజిక న్యాయం, ఆర్థికాభివృద్ధి సమానత్వ వాగ్దానం ప్రతిఫలించి మహిళలకు కూడా నాయకత్వం మరియు నిర్ణయాధికారాల్లో స్థానం పటిష్ట పరచబడింది. దేశ స్వాతంత్ర్యానంతరం ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో ప్రముఖ పాత్ర పోషించిన మహిళలకు దేశ జనాభా ప్రాతినిధ్యం మేరకు జరగవలసిన ప్రయోజనం జరగాలనే ప్రముఖ ఆశయంతో, లక్ష్యంతో మహిళలను స్థానిక ప్రభుత్వాలలో ప్రజాప్రతినిధులకు 50% రిజర్వేషన్లు కల్పించడం వల్ల మహిళా ప్రజా ప్రతినిధులు ఎన్నిక కావడం సంతోషించదగ్గ విషయం. అయితే, వీరిలో ఎంతమంది మహిళా ప్రజాప్రతినిధులు పురుషాధిక్యత ప్రపంచాన్ని ఎదిరించి, తమ స్వంత ఆలోచనలను, నిర్ణయాలను తీసుకుంటున్నారన్నది ప్రశ్నార్థకం? మహిళలు కేవలం ఎన్నికై, వారి తరపున వారి భర్తలు, కుటుంబ సభ్యులు, నిజమయిన నిర్ణయాధికారం చలాయిస్తున్నంత కాలం మహిళల సాధికారత అసాధ్యం. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన గ్రామీణ గృహిణులు నేడు సగర్వంగా రాజకీయాల్లో ప్రవేశించి గ్రామీణాభివృద్ధిలో భాగస్వామ్యులవుతున్నారు. ఇది మహిళా సాధికారతకు ఒక ముందడుగు.**



అయితే పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళలు దేశరాజకీయాల్లో కొంతమేరకు వెనుకంజలో ఉన్నప్పటికీ గ్రామ, మండల,జిల్లా స్థాయి ప్రతి నిధులుగా ఉన్న మహిళలు పరిపాలనలో ఆశించిన స్థాయిలో పాలనా వ్యవహారాల్లో తమదైన ముద్రవేస్తూ గ్రామాల అభివృద్ధిలో పురుష ప్రజాప్రతినిధుల కంటే ముందుకు దూసుకెళ్తున్నారు.

గృహసంబంద బాధ్యతలు, భర్తలేక కుటుంబ సభ్యుల ఆధిపత్యం, అక్షరాస్యత లేకపోవడం, అధికారుల నుండి సరైన సహకారం లభించకపోవడం, బలమైన వర్గాల ఆధిపత్యం, లైంగిక వేధింపులు, పురుషాధిపత్యం, ఇతర సామాజిక అవరోధాలు మొదలగు కారణాలవల్ల ఎన్నికైన ప్రారంభంలో మహిళా ప్రజాప్రతినిధులు తమ విధులను స్వతంత్ర్యంగా, నిర్భయంగా నిర్వహించలేకపోయినప్పటికీ కాలక్రమేనా వీటన్నింటిని అధిగమించి పాలనా పరమైన మెలకువలను తెలుసుకుని ప్రజలు తమకు అందించిన అధికారపగ్గాలును స్వేచ్ఛగా నిర్భయంగా చట్టపరమైన నిబంధనల మేరకు నిర్వహించి సఫలీకృతులవు తున్నారనటంలో ఎటువంటి సందేహం లేదు. మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామాలు ఎన్నో ప్రయోజనాలు చేకూరి అభివృద్ధి దిశగా పయినిస్తున్నాయి. తప్పని పరిస్థితిల్లో రాజకీయాల్లోకి వచ్చామే గాని, ఆ రాజకీయాలు, పరిపాలన మాకేం తెలుసు అనే బావనలో నుండి బయటికి వచ్చి మంచి పరిపాలను అందిస్తున్నారు. మహిళల స్థానంలో భర్తో, కొడుకో, తండ్రో, అన్నో, తమ్ముడో ఎవరో ఒకరు అధికారం



చెలాయిస్తే అవహేళనలు, అవమానాలు, అపహాస్యాలు, అపనిందలు తప్పవు. ఎన్నికైన ప్రతి ఒక్క మహిళా ప్రజాప్రతినిధి గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారు. విభిన్న వ్యక్తులతో, సంస్థలతో అధికారులతో ఎంతో హుందాగా వ్యవహరిస్తున్నారు. గ్రామానికి కావలసిన ప్రణాళికలు రూపొందించడంలో, వాటి అమలులో మహిళా ప్రజాప్రతినిధులు ఎంతో చాకచాక్యంతో వ్యవహరిస్తున్నారు. ఆర్థిక పరమైన వనరులను సద్వినియోగం చేయడంలో మహిళా ప్రజాప్రతినిధులది





అందివేసినచేయి. తద్వారా గ్రామపాలనలో ఆడంబరాలు తగ్గి ఆర్థిక నిర్వహణ మెరుగుపడుతుంది.

మహిళా ప్రజాప్రతినిధులు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామాల్లో పారిశుద్ధ్య వసతుల కల్పన, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం, మంచినీటి సరఫరా, ప్రజాఆరోగ్యం, విద్యారంగం ముఖ్యంగా బాలికల విద్య, వయోజన విద్య, మద్యపానం అరికట్టడం, అన్ని రంగాల్లో స్త్రీల భాగస్వామ్యం, మొదలగు రంగాల్లో గణణీయమైన ప్రగతి సాధిస్తున్నారు. స్వయం సహాయక బృందాలకు తగిన ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను చాకచక్యంతో పరిష్కరిస్తున్నారు. గ్రామవార్డు సభ్యుల్ని కలుపుకుని గ్రామం అంతటా పర్యటించి ప్రజాసమస్యలను తెలుసుకుని ప్రజలకు అవసరమగు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. సమావేశాల్లో, సదస్సుల్లో గ్రామ అభివృద్ధికై ప్రజలను, యువతను ఉత్తేజపరిచే సందేశాలు ఇవ్వడం జరుగుతుంది. నిధుల ఖర్చు చేయడంలో దేనికి ప్రాధాన్యత ఇవ్వాలనే అంశంపై మహిళా ప్రజా ప్రతినిధులు నిర్ణయించుకోగల్గుతుండంతో పాటు ఖర్చుచేసిన నిధులకు జవాబు దారీ తనంతో వ్యవహరించడం జరుగుతుంది.

ప్రతి మగవాడి విజయం వెనుక ఒక మహిళ సహకారం ఉంటుందని భావించినప్పటికీ ప్రతి అభివృద్ధి చెందిన గ్రామం వెనుక ఆ గ్రామ మహిళా ప్రజాప్రతినిధి వుంటుందని రుజువు చేస్తున్నారు. మన మహిళా ప్రజాప్రతినిధులు, ఏదిఏమైనప్పటికీ భావి భారతదేశ నాయకుల్ని రూపొందించే కార్యక్షేత్రలైన పంచాయితీరాజ్ సంస్థలలో మహిళా నాయకత్వం బలపడాలి. పురుషులతో సమానంగా ఉన్న మహిళలు కూడా ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలు పంచుకోవాలి. అప్పుడే మహిళలు దేశ రాజకీయాల్లో కూడా సముచిత స్థానం దక్కించుకో గల్గుతారు. అప్పుడే దేశం పురోగమన దిశగా పయనిస్తుంది. భారతదేశంలో రాజకీయ రంగంలో కీలక భూమిక వహించిన మహిళలు తమ శక్తితో దేశ రాష్ట్రపతి, ప్రధాని, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు మీద అత్యున్నత పదవులు చేపట్టి పురుషులకు ఏ మాత్రం తీసిపోకుండా రాణించారు. ప్రభుత్వాలు మహిళా సాధికారతకు ఎన్ని చట్టాలు చేసినా వారి రాజకీయ పురోభివృద్ధికి ఎన్ని అవకాశాలు కల్పించినా, వాటిని సక్రమమయిన పంథాలో ఉపయోగించుకొని, తమ రాజకీయ సత్తాను చాటుకోవలసింది మాత్రం మహిళలే. ప్రపంచంలో నేడు మహిళలు అనేక రంగాల్లో దూసుకుపోతున్నారు. పురుషాధిక్య ప్రపంచంలో పోటిని తట్టుకుని, ఎదుర్కోగల శక్తిని మహిళలు కూడా గట్టుకోవాలి. అలా జరిగినపుడే మహిళలకు ఆశించిన సాధికారత ఒనగూడగలదు.


**కె. యాదయ్య,**

**జాయింట్ డైరెక్టర్, ఎ.ఎం.ఆర్.-అపార్డ్**

జి.ఓ.ఎమ్.ఎస్.నె. 25 జి.ఎ.డి. (సర్వే-సి ) డిపార్ట్‌మెంట్

తేది. 3.2.2004

ఆఫీసులో ప్రభుత్వం నిధులు దుర్వినియోగం అయినట్లు గుర్తించిన వెంటనే ఆంధ్రప్రదేశ్ ఫైనాన్సియల్ కోడ్ ఆర్టికల్స్ 5, 273, 294, 300, 301, 302 ప్రకారం చర్య తీసుకోవలసిన బాధ్యత ఆయా ఆఫీసు అధికారులపై ఉంటుంది. అయితే తగుచర్యలు తీసుకోవటంలో జాప్యం జరుగుతుందని గుర్తించిన మీదట ప్రభుత్వం ఈ క్రింది ఉత్తర్వులను జారీ చేసింది. (జి.ఒ. యం. ఎస్.నెం. 25 జిఎడి తేది. 3.2.2004)

☆ ప్రభుత్వం లేదా అకౌంటెంట్ జనరల్ నిర్ణయించిన ప్రకారం అకౌంట్ పుస్తకాలను నిర్వహిస్తూ, వాటిని తరచు తనిఖీ చేయ వలసిన బాధ్యత ఆయా ఆఫీసు అధిపతులకు ఉంటుంది. తన క్రింది ఉద్యోగులు చేసే తప్పుడు లెక్కలు, మోసాలకు ఆఫీసు అధిపతి బాధ్యత వహించవలసి ఉంటుంది. (ఆర్టికల్ 5 ఎ.పి. ఎఫ్.సి)

శాఖాపరమైన చర్యలు ఎ.పి సి.సి. ఎ రూల్సు 1991 ప్రకారం తీసుకోవాలి.

☆ **నేర విచారణకు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయుట:** ప్రజాధనం ధనపహరణ జరిగినపుడు సంబంధిత అధికారిపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయాలి. (ఆర్టికల్ 303 ఎ.పి.ఎఫ్. సి) కోర్టులో విచారణకు వచ్చినప్పుడు సాక్ష్యానికి సంబంధించిన ఋజువుల గూర్చిన పూర్తి సమాచారాన్ని కోర్టుకు అందజేయాలి..

☆ నేరానికి సంబంధించిన పూర్తి వివరాలు, దీనికి సంబంధించిన వ్యక్తులు, ఏ పద్ధతుల ద్వారా అపరాధం చేసారో అనే విషయాన్ని ఫిర్యాదుతో అధీకృత అధికారి తెలియజేయాలి. నేర విచారణకుగాను కార్యాలయపు నివేదికలు, రిజిష్టర్లు అసలు కాపీలు విచారణ శాఖకు అందజేసి వాటి నకలు జిరాక్సు కాపీలు తత్సబంధ శాఖాధికారి ఉంచుకోవాలి.

☆ శాఖాధికారులు నేరానికి సంబంధించిన పూర్తి వివరాలు స్థానిక పోలీసులకు/నేరపరిశోధనాధికారులకు వారి పరిశోధనకు తగిన

# ప్రభుత్వ నిధుల దుర్వినియోగం తీసుకోవలసిన చర్యలు

☆ తన వ్యక్తిగత సొమ్ము విషయంలో ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకుంటాడో అదే జాగ్రత్త ప్రభుత్వ సొమ్ము విషయంలో కూడా తీసుకోవాలి. కాబట్టి ఎటువంటి అజాగ్రత్త, మోసపూరిత చర్యల వల్ల కలిగే నష్టానికి ప్రభుత్వ ఉద్యోగి వ్యక్తిగతంగా బాధ్యత వహించ వలసి యుంటుంది. (ఆర్టికల్ 273 ఎ.పి.ఎఫ్.సి)

☆ నిధుల దుర్వినియోగం జరిగినదని గుర్తించిన వెంటనే సరైన నివేదిక ఎంత మేరకు ప్రజాధనం నష్టపోయింది తెలియజేసే వాస్తవిక రి పోర్టు శాఖాధికారికి - ప్రభుత్వానికి పంపాలి. వెంటనే శాఖ విచారణ ప్రారంభించాలి. విచారణలో అకౌంటెంట్ జనరల్ వద్ద ఉన్న ఓచర్లు, డాక్యుమెంట్లను కూడా కోరవచ్చును (ఆర్టికల్ 300 ఎ.పి.ఎఫ్.సి).

☆ ప్రభుత్వోద్యోగి నిధులు దుర్వినియోగం చేసినట్లు పరిపాలనాధికారి భావిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవటంతో పాటు, నష్టం కల్గిన సొమ్ము పాక్షికంగా లేదా పూర్తిగా సదరు ప్రభుత్వోద్యోగి నుండి వసూలు చేయాలి. పదవీ విరమణ చేస్తే పెన్షను నుండి రాబట్టాలి.

☆ ఆలస్యంగా జమ చేయటం మరియు నిధులు దుర్వినియోగం చేయటం వంటి అంశాలను నిర్దిష్టంగా పరిశీలించాలి.

6. ప్రభుత్వోద్యోగి ఉద్దేశ్యపూర్వంకగా ప్రభుత్వానికి నష్టం కల్గించాడని నిర్ధారించుకున్నప్పుడు పైన వివరించిన ఆర్టికల్ 301, 302 ప్రకారం చర్యలు తీసుకోవాలి.

☆ నిధుల దుర్వినియోగం చేసిన అధికారికి ఆంధ్రప్రదేశ్ సి.సి. ఎ రూల్సు 1991 8(1) (సి) ప్రకారం వెంటనే విధుల నుండి తప్పించాలి.

☆ **శాఖాపరమైన విచారణలు - నేరారోపణలు తెలియజేయుట:** నిధుల దుర్వినియోగం, మోసపూరిత చర్యలు, ధనాపహరణ వలన ప్రభుత్వానికి నష్టం వాటిల్లినప్పుడు సదరు ప్రభుత్వ ఉద్యోగికి సంబంధించిన విచారణలు మూడు లేదా నాల్గు నెలలలోపు

సహాయ సహకారాలు అందించాలి. నేరపరిశోధనకు ఇటువంటి నేర సంబంధ కేసులు నిర్వహించటంలో అనుభవమున్న అధికారులకు ఈ పనిని అప్పగించి నేర పరిశోధనకు సహకరించాలి.

☆ నిధుల దుర్వినియోగానికి సంబంధించిన కేసులు అధిక సంఖ్యలో వున్నట్లయితే ఆయా శాఖలలో ఈ కేసులకు సంబంధించి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం నిర్ణయించింది.

☆ విచారణ పూర్తయి ఛార్జిషీటు సమర్పించిన తరువాత సమగ్రమైన విచారణ నేరపరిశోధన శాఖ వారు జరపనందున నేరానికి సంబంధించిన కేసు ఆగిపోకుండా వెంటనే పునర్విచారణకు చర్యలు గైకొనటానికి పబ్లిక్ ప్రాసిక్యూటరు చర్యలు తీసుకోవాలి. ఈ కేసులన్నీ ప్రతి సంవత్సరం రెండు పర్యాయాలు 30/6, 31/12 తేదీలలో సాధారణ పరిపాలనా శాఖ (సర్వీసు) విభాగం సమీక్ష చేస్తుంది.

☆ **నేరస్తుని యొక్క ఆస్తులు జప్తుచేయుట:**

ఎ) నేరస్తునికి సంబంధించిన, స్థిర చరాస్తులు వారి కుటుంబ సభ్యులు - బంధువుల-స్నేహితుల పేరిట వున్నదానికి సంబంధించిన పూర్తి వివరాలు తత్సంబంధ శాఖాధికారి సేకరించి చట్టపరంగా వాటిని స్వాధీనపరచుకొనటానికి చర్యలు తీసుకోవాలి.

బి) నేరం చేయటం ద్వారా సొమ్ము, ఇతర ఆస్తులు కలిగినట్లు ప్రభుత్వం భావిస్తే సదరు ఆస్తులను జప్తు చేయవచ్చును.

సి) జిల్లా జడ్జి సదరు ఆస్తులను జప్తు చేయటానికి మధ్యంతర ఉత్తర్వులు జారీచేసి ఆ సొమ్మును బ్యాంకులో డిపాజిట్లు చేయటానికి తగు అధికారం కలిగిఉన్నారు.

డి) నిధుల దుర్వినియోగానికి సంబంధించిన సొమ్ము విలువ కంటే జప్తు చేసిన ఆస్థుల విలువ తక్కువగా వుంటే జిల్లా జడ్జి దానికి సమానమైన విలువ ఆస్తికి నేరస్తుడు బదలాయించిన ఆస్తుల

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతు సాధికార సంస్థకు శ్రీకారం

**రైతులకు రుణ విముక్తి కల్పించడంతోపాటు, భవిష్యత్తులో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి అన్నదాతకు అండగా నిలిచే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రైతు సాధికారత సంస్థను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన రాజధానిలో ఏర్పాటు చేశారు.**

అంతేకాక ఈ సంస్థకు తొలివిడతగా రూ. 5 వేల కోట్లు విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ సంస్థ ముఖ్యంగా బ్యాంకులు నుంచి



రుణఖాతాలు వివరాలు తెప్పించుకుంటుంది. అందులో భాగంగానే ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వానికి 75 లక్షల రైతు ఋణ ఖాతాలు వివరాలు అందాయి. ఇంకా 2 లక్షల ఖాతాల వివరాలు రానున్నాయి. వచ్చిన ఖాతాల్లో ప్రభుత్వం అడిగిన సమాచారం లేని వాటిని తిరిగి బ్యాంకులకు పంపి పూర్తి సమాచారం తెప్పించుకునే ప్రక్రియ చేపడుతుంది.

ఎంతమందికి ఒకటికి మించిన ఖాతాలు ఉన్నాయో లెక్క తేల్చనుంది. అంతేకాక అభ్యంతరాలు స్వీకరిస్తుంది. ఇప్పటికే బ్యాంకుల వారిగా ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పరిష్కార కమిటీలకు రైతులు అభ్యంతరాలు చెప్పుకోవచ్చును. ఈ ప్రక్రియ అంతా పూర్తయిన తర్వాత తొలివిడతగా 20 శాతం మొత్తాన్ని బ్యాంకుల ద్వారా రైతుల ఖాతాల్లో జమచేయనున్నారు. మిగతాది 4 వాయిదాల్లో పదిశాతం వడ్డీతో చెల్లిస్తుంది. దీంతో ప్రతి రైతుకూ రూ. లక్షన్నర దాకా పంట ఋణ భారం తీరుతుంది.

రుణవిముక్తి అర్హత పొందే కుటుంబాల సంఖ్య దాదాపు 30 లక్షల దాకా వుండవచ్చు అని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు అంచనా. ఈ సాధికార సంస్థ వ్యవసాయ మిషన్‌కు అనుసంధానంగా ఉంటుంది. ఇది కేవలం రుణవిముక్తికీ పరిమితం కాకుండా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే ఆధునిక పద్ధతులతో కూడిన సంస్థగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంది.

*- సి.ఎం.వి.*

ను స్వాధీనం చేసుకోవటానికి జప్తు ఉత్తర్వులు ఇవ్వాలి.

ఇ) ఏ కోర్టు పరిధిలో నేరం జరిగిందో ఆ కోర్టు నేరస్థునికి సంబంధించిన ఆస్తిపాస్తుల జప్తుకు ఆ కోర్టు ఆదేశాలిస్తుంది.

ఎఫ్) జిల్లా జడ్జికి అవినీతి నిరోధక చట్టం 1998 ప్రకారం నేరస్తుని ఆస్థిని జప్తు చేయటానికి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వటానికి పూర్తి అధికారం ఉంది.

జి) ఆస్తిని జప్తుచేయటానికి యిచ్చిన మధ్యంతర ఉత్తర్వుల యొక్క కాలపరిమితి మూడు నెలల పాటు అమలులో ఉంటుంది. కానీ దీనిని అవినీతిని అరికట్టటానికి అవినీతి నిరోధక చట్టం ప్రకారం 1 సంవత్సరం పెంచవచ్చును.

హెచ్) నేరం రుజువైన సందర్భంలో సదరు నేరస్తునికి సంబంధించి జప్తు చేసిన ఆస్తులు కోల్పోవును.

*(పి.డి. యాక్ట్ -1998 సబ్ సెక్షన్ (3))*

☆ నిధుల దుర్వినియోగం వలన ప్రభుతత్వానికి నష్టం కలిగినపుడు రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం భూమి శిస్తు బకాయి వసూలుకు సంబంధించినట్లుగానే భావించి ఏ అధికారి దుర్వినియోగం చేసిన సొమ్ము జమచేయటంలో విఫలమయ్యాడో అతని ఆస్తులను జప్తు చేయవచ్చును.

☆ నిధుల దుర్వినియోగం జరిగిన కేసులలో నేరం రుజువైన సందర్భంలో ప్రభుత్వాధికారిని ఉద్యోగం నుండి తప్పని సరిగా బర్తరఫ్ చేయాలి. పెన్షనర్ అయితే పెన్షన్ నుండి వసూలు చేయటం-శాశ్వతంగా పెన్షను, గ్రాట్యూటీ నిలుపుదల చేయాలి.

☆ క్రిమినల్ కోర్టుచే అధికారి దోషిగా నిర్ధారింపబడినపుడు అతని అప్పీలు గురించి వేచి వుండకుండా అతనిని సర్వీసు నుండి బర్తరఫ్ చేయాలి. ఇటువంటి సందర్భాలలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషనును సంప్రదించవలసిన అవసరం లేదు. ఈ మధ్య కాలంలో ఎవరైనా అధికారి పదవీ విరమణ చేస్తే అతని పెన్షను, గ్రాట్యుటీ నిలుపుదల చేయాలి. ఈ ఆదేశాలను అమలు పరచటంలో ఎవరైనా అధికారి విఫలమైతే దానివల్ల ప్రభుత్వానికి నష్టం కలిగినపుడు ఆ అధికారి బాధ్యత వహింపవలసి ఉంటుంది.

☆ నిధుల దుర్వినియోగమైన కేసులకు సంబంధించి అవలంబించే పద్ధతులను గూర్చి విజిలెన్స్ కమీషనరును సంప్రదించాలి.

☆ శాఖాధికారులు నియమకాలిక తనిఖీలు చేసి ఆర్థిక సంబంధమైన అంశాలు, అకౌంట్లు నిధుల దుర్వినియోగానికి సంబంధించిన కేసులు పరిశీలించాలి.

☆ ఆర్థిక శాఖ ప్రత్యేకంగా నిధుల దుర్వినియోగానికి సంబంధించి పెండింగ్‌లో వున్న కేసులను వాటి పరిష్కార పురోగతిని తెలియజేసే నివేదికలకు సంబంధించిన వివిధ శాఖలకు సంబంధించిన గణాంక వివరాలు సేకరించి వీటిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆయా శాఖల సెక్రటరీలతో సమీక్ష జరపటానికి నివేదికలు అందజేయాలి.

☆ ప్రతి శాఖకు సంబంధించిన కార్యదర్శి వారి శాఖకు సంబంధించి ప్రతినెలా నిధుల దుర్వినియోగానికి సంబంధించి కేసులు సమీక్ష చేసి పూర్తి వివరాలతో ఆర్థిక శాఖకు నివేదికలు పంపాలి. దీనిపై ప్రభుత్వ కార్యదర్శి ప్రతి ఆరు నెలలకు సమీక్ష చేసి కేసుల పరిష్కారంలో జరుగుచున్న జాప్యానికి సంబంధించి ఆటంకాలు తొలగించే అంశంపై సమీక్ష చేయాలి.

◆

# భారతదేశ భవిష్యత్తు బాలలపైనే ఉంది



**భారతదేశంలో ఎక్కువమంది యువ జనాభా ఉన్నారు. వారిలో పద్దేనిమిది సంవత్సరాల లోపు వారు ఎక్కువ మంది ఉన్నారు. ప్రపంచంలోని పిల్లల జనాభా 1/3 వంతు భారతదేశంలోనే ఉన్నారు. అంటే మన దేశం ఎంతో ఉన్నతమైన మానవవనరుల సంపదను కలిగిన దేశంగా చెప్పకొనవచ్చును. ఈ యువ జనాభా వలన భారత్‌కు సేవలు అందించే వారు ఎక్కువ కాలం ఉంటారు. చైనా, అమెరికాలో కంటే భారతదేశంలోనే యువ జనాభా ఎక్కువ ఉన్నారు. అయినా వారిని కాపాడేందుకు సరియైన వసతులు లేవు. మంచి వసతులను అభివృద్ధి పరచుకొని మన బాల బాలికలను మంచి మార్గంలో తీర్చిదిద్ది మన దేశం పేరు ప్రతిష్ఠలలో ప్రపంచ దేశాలలో ఇనుమడించుకోవాలి. అందుకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు మరింత కృషి చేయాలి.**

మన దేశంలో 1000లో 16 మంది పిల్లలు ఒక సంవత్సరం నిండకుండానే చనిపోతున్నారు. 1000 మందిలో 11 మంది బాల బాలికలలు 5 సంవత్సరాలు నిండకుండానే చనిపోతున్నారు. ప్రపంచంలో తక్కువ జననాల్లో 35% మన దేశంలో ఉన్నారు. 40 % మంది బాల బాలికలు సరియైన పౌష్టికాహారం లేక బాధపడుతున్నారు.

పాఠశాలలకు వెళ్ళే బాల బాలికలలో చాలా మంది మధ్యలోనే చదువు మానేసి కుటుంబ పనులకు సహాయంగా వెళుతున్నారు. 100 మంది పిల్లలలో 19 మంది బడికి వెళ్ళకుండా మిగిలిపోతున్నారు. పేదరికం సౌకర్యాలు లేకపోవడం వలననే ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ప్రతి 100 మంది బడికి వెళ్ళే పిల్లల్లో 70 మంది మధ్యలోనే పాఠశాలకు వెళ్ళడం కూడా మానివేస్తున్నట్టు లెక్కలు తెలుపుతున్నాయి.

100 బాల బాలికలు బడి మానివేసే వారుంటే, వారిలో 66 మంది ఆడపిల్లలే ఉండటం మంచిది కాదు. వారిని చదువుకునేట్లు చేసే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి. మన దేశంలో మహిళలు విద్య చాలా తక్కువగా ఉంది. 72% మహిళలు నిరక్షరాస్యులుగా ఉన్నటు గణాంకాలు వివరిస్తున్నాయి. ఎన్ని చర్యలు తీసుకొన్నా మహిళలలో అక్షరాస్యతా శాతం పెరగడం లేదు.

భారతదేశంలో 65% మంది ఆడపిల్లలు 18 సంవత్సరాలలోపే పెళ్ళిళ్ళు అవుతున్నాయి. అందువలన మహిళలలో పిల్లలు పుట్టే వయస్సు ఎక్కువగా ఉండటం వలన జనాభా అధికంగా ఉందని నిపుణులు చెబుతున్నారు.

లైంగిక పరమైన దౌర్జన్యం ఆడపిల్లలపై మరింత ఎక్కువగా ఉందని, 16 సంవత్సరాలలోపు బాలికలపై లైంగికపరమైన దౌర్జన్యం జరుగుతుంది ప్రతి 155 నిముషాలకు ఒక బాలిక లైంగిక వేధింపుల బారిన పడుతున్నా యున్ఎన్‌డిపి పేర్కొంది.

ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో రక్షణలు బాలికలకు కల్పించబడ్డాయి. ఇండియాలో అధికంగా వేధింపులకు గురి అవుతున్నది. బాలికలే భారత రాజ్యాంగం పిల్లల రక్షణ కొరకు ఎన్నో ఆర్టికల్‌ను రాజ్యాంగంలో పొందుపరచారు. రాజ్యాంగంలోని 15 వ ఆర్టికల్ ఆడపిల్లల పరిరక్షణ ప్రత్యేక రక్షణలు కల్పించింది.

ఆర్టికల్ 24 ప్రకారం 14 సంవత్సరాలు నిండని పిల్లలను కార్మికులుగా పనులలో పెట్టకూడదని నిషేధించింది. ఆర్టికల్ 39లో సమానమైన అవకాశాలను అందరికి కల్పించింది. ఆర్టికల్ 45లో ఆదేశ సూత్రాల్లో బాల బాలికలను ఉచితం, తప్పనిసరి. విద్యా సౌకర్యాలు కల్పించింది. 14 సంవత్సరాలు లోపు పిల్లలకు ఉచిత విద్య సౌకర్యాల ను స్వేచ్ఛగా ఉపయోగిచవచ్చును. బాల కార్మికుల నిషేధపు చట్టాన్ని 1974 చట్టం ప్రకారం కఠినమైన పనులతో పని చేయించకుండా సేవకు దూరంగా ప్రతీ ఐసిడిఎస్‌ల ద్వారా పరిరక్షంచాలని పేర్కొంది.

పేదరిక రేఖకు దిగువున వున్న జనాభా లో 50% మంది బాల బాలికలు చదువుకు దూరంగాను పనులలో ఉంచడం జరుగుతుంది. వీరిలో మహిళల శాతం తగ్గుతుంది. 1000 మంది పురుషులకు 972 మంది మహిళలే ఉంటున్నారు. మహిళలు, బాల బాలికలలో చదువును పెంచేందుకు 'సర్వశిక్ష అభియాన్' ద్వారా వీటిలో అక్షరాస్యతను పెంచేందుకు ఎన్నో చర్యలు తీసుకొంది.

బాల కార్మికులు శాతం ఇండియాలో రోజు రోజుకు పెరుగుతుంది. 1991లో 28 మిలియన్ల మంది బాల కార్మికులుగా ఉంటే, 2001 నాటికి బాల కార్మికుల సంఖ్య 12.59 మిలియన్లకు తగ్గారు. బాల బాలికల్లో అంగవైకల్యం కలిగి ఉన్నారు. వీరు 2001 లో అంగవైకల్యం కలిగిన పిల్లల్లో 2.19 కోట్లు కాగా, 2012కు వీరి సంఖ్య 2.13 కోట్లకు తగ్గింది. బాలల్లోని అంగవైకల్యంకు తగిన సౌకర్యాలను కల్పించటానికి చర్యలు తీసుకొంది. బాల బాలికలు ఆంధ్రప్రదేశ్‌లో 46% ఇమ్యూనైజేషన్ చేసిన వీరిలో 79% మంది రక్తహీనతతో బాధపడుతున్నట్లు లెక్కలు తెలుపుతున్నాయి. ఏది ఏమైనా బాల బాలికల భవిషత్ కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలి.

*- డా॥ కె. ఆసయ్య*

# బాలల హక్కులకై పోరాడిన వారికి అరుదైన నోబెల్ శాంతి పురస్కారం



**భారతీయ బాలల హక్కుల కార్యకర్త కైలాస్ సత్యార్థికు, పాకిస్తాన్ బాలిక మాలాలా యూసఫ్ జాయ్‌కు సంయుక్తంగా 2014 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మకమైన నోబెల్ శాంతి బహుమతి "రాయల్ అకాడమీ ఆఫ్ స్వీడిష్" ప్రకటించింది.**

ఒక సామాన్యమైన బాలల హక్కుల కోసం పోరాడిన సామాజిక కార్యకర్తకు ఈ ప్రతిష్టాత్మకమైన గౌరవం చాలా అరుదైన విషయం మరియు అందరూ గర్వించదగినది, అభినందించదగినది.

కైలాస్ సత్యార్థి జనవరి 11న, 1954 సంవత్సరంలో మధ్యప్రదేశ్‌కు చెందిన విదిష జిల్లాలో జన్మించారు. ఆయన సామ్రాట్ అశోక టెక్నోలాజికల్ ఇనిస్ట్యూట్ నుండి విద్యుత్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రులయ్యారు. తర్వాత హై ఓల్టేజ్ ఇంజనీరింగ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కూడా చేశారు. తర్వాత భోపాల్ ల్లోని కళాశాలలో కొద్ది సంవత్సరాలు అధ్యాపకునిగా పనిచేస్తూ 1980లో అధ్యాపక వృత్తి వదిలి, బాలల కోసం పని చేయడం ప్రారంభించారు.

కైలాస్ సత్యార్థి బాలల హక్కుల కోసం "బచ్‌పన్ బచావో" (బాల్యాన్ని రక్షించండి ) అనే పేరుతో సంస్థను స్థాపించి, ఈ సంస్థ ద్వారా బాలల హక్కుల కోసం అవిరామంగా కృషి చేసారు. ఈయన బాలల హక్కులైన విద్య, ఆరోగ్యం, సంరక్షణ, పునరావాసం, చైల్డ్‌ట్రాఫికింగ్, బాలల హింసపై వ్యతిరేకత, బాలకార్మికులు, వెట్టిచాకిరి మొదలైన అంశాలపై అవిశ్రాంతిగా కృషి చేసారు. "బచపన్ బచావో" సంస్థ ద్వారా మురికి వాడల్లో బాధ్యతలతో సతమతమవుతున్న బాలలను, వీధి బాలలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు నడుం బిగించారు. అనాథ బాలల కొరకు నిరంతరం కృషి చేసారు. వీరి కార్యక్రమాలన్నీ ఢిల్లీ మూల కేంద్రంగా పనిచేస్తూ మీడియాకు ప్రచారాలకు దూరంగా ఉన్నప్పటికి ప్రతిష్టాత్మకమైన నోబెల్ శాంతి బహుమతి లభించడం ఆయనకు గల కార్యదక్షతకు నిదర్శనం

కైలాస్ సత్యార్థి "అందరికి విద్య"లో భాగంగా యూనెస్కోలో సభ్యునిగా ఉన్నారు. యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీలో ఇంటర్నెషనల్ లేబర్ కాన్ఫెరెన్స్‌లో ప్రసంగించారు. స్వచ్ఛంద సంస్థలో పని చేసే వ్యక్తికి ఇటువంటి అవకాశం రావడం చాలా అరుదైన విషయం. ఇదే కాకుండా అనేకమైన ప్రపంచ సదస్సులో కూడా వీరు పాల్గొని బాలకార్మిక వ్యవస్థ, బాలల విద్య గురించి ప్రసంగించారు. కైలాస్ సత్యార్థి అనేకమైన అంతర్జాతీయ బాలల కమిటీల్లో కూడా సభ్యులుగా ఉన్నారు. (ఉదా: సెంటర్ ఫర్ విక్టమ్స్ ఆఫ్ టార్చర్ (యు.ఎస్.ఏ), ఇంటర్‌నేషనల్ కోకా ఫౌడేషన్, జెనీవా.)

కైలాస్ సత్యార్థి చేస్తున్న పోరాటంలో అనేక సార్లు వీరిపై, సిబ్బందిపై కూడా దాడులు జరిగాయి 17 మార్చి, 2011 సంవత్సరంలో ఢిల్లీలోను బాలల వెట్టిచాకిరి కొరకు పనిచేస్తున్నప్పుడు వీరిపై దాడి జరిగింది. 2004 లో సర్కస్‌లో పనిచేస్తున్న బాలలను రక్షించే క్రమంలో కూడా వీరిపై వీరి సిబ్బందిపై దాడులు జరిగాయి. ఎటువంటి దాడులకు, బెదిరింపులకు భయపడకుండా కైలాస్ సత్యార్థి ముందుకు సాగారు.

కెర్రీ కెనడీ ప్రపంచ వ్యాప్తంగా మానవహక్కుల కోసం పోరాడిన 50 మంది ప్రముఖుల్ల సేవలు గురించి స్పీక్ ట్రూత్ టు పవర్ అనే పుస్తకంలో కొనియాడారు. ఆ 50 మంది ప్రముఖుల్లో కైలాష్ సత్యార్థి ఒకరు. వీరికి అమెరికా మాజీ ప్రధాని బిల్ క్లింటన్ ద్వారా అరుదైన గౌరవం లభించింది.

### కైలాస్ సత్యార్థికి లభించిన గౌరవాలు

- నోబెల్ శాంతి బహుమతి 2014
- డెఫెండర్స్ ఆఫ్ డెమోక్రసీ అవార్డ్ - 2009 యుస్ఏ
- అల్ఫోన్ సో కామిన్ ఇంటర్నేషనల్ అవార్డ్( 2008, స్పెయిన్)
- మెడల్ ఆఫ్ ద ఇటాలియన్ సౌనెట్ (2007, ఇటలీ)
- హీరోస్ యాక్టింగ్ టు ఎండ్ మెడర్నన్ టే స్లెలీ(2007, యుఎస్ఏ)
- మెడల్ ఫర్ వర్క్ ఎగైనెస్ట్ చైల్డ్ లేబర్, మెచిగాన్ యూనివర్సిటీ - 2002
- ఫెడిరిచ్ ఎబెర్ట్ స్టెఫ్టింగ్ అవార్డ్ (1999, జెర్మనీ)
- లా హాస్రటాలెట్ అవార్డ్ (1999, స్పెయిన్)
- డి గుడెన్ వింపుల్ అవార్డ్( 1998, నెదర్లాండ్)
- రాబర్ట్ ఫ్. కెనడీ హుమన్ రైట్స్ అవార్డ్ (1995,యుఎస్ఏ)
- దట్రమ్ పీటర్ అవార్డ్ (1995, యుఎస్ఏ)
- ద అచనర్ ఇంటర్న్షనల్ పీస్ అవార్డ్ (1994, జర్మని)

బచపన్ బచావో ఆందోళన (బిబిఏ) స్వచ్ఛంద సంస్థను 1980 లో స్థాపించి బాలల హక్కుల కోసం నిర్విర్యాముగా కృషి చేసారు. ఈ సంస్థ ద్వార బాలలకు నాణ్యమైన విద్యను అందించడం, బాలల సంరక్షణకు ప్రముఖంగా కృషి చేసారు. తద్వారా 2013 వరకు 82, 800 మంది బాలలను వెట్టిచాకిరి, బాలకార్మిక వ్యవస్థ, చైల్డ్ ట్రాఫికింగ్ నుండి కాపాడారు.

మలాలా యూసఫ్ జాయ్, 17 సంవత్సరాల పాకిస్థాన్ బాలికకు అరుదైన ఇటువంటి గౌరవం దక్కడం పాకిస్థాన్ లో గల ప్రతి బాలిక గర్వించదగిన విషయం ఆమె స్ఫూర్తి, ధైర్యం బాలికలందరికి మార్గదర్శకం 2012 అక్టోబర్ మలాలపై లూహ్రిన్ ఇ- తాలిబన్ పాకిస్తాన్ ముష్కరులు కాల్చారు. అదే సమయంలో ఆమెతో పాటు వున్న మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. తాలిబన్లు ఈమెను చంపాలని



ప్రయత్నించారు. బాలికల విద్య కొరకు ఆమె పోరాడినందుకే ఉగ్రవాదులు ఆమెపై దాడికి పాల్పడ్డారు. అనంతరం అమెలండన్‌లో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ క్రమంగా కోలుకున్నది. మలాలా కుటుంబం ప్రస్తుతం వెస్టుమిడ్ లాండ్స్‌లో ఉంటున్నారు. తండ్రి పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో విద్యా విభాగంలో పనిచేస్తున్నారు. మలాలా తాలిబన్ల దాడిని ఎదుర్కొని ధైర్యంగా నిలబడింది, బాలికల విద్య కోసం తన పోరాటం కొనసాగించింది. అనంతరం ఆమె ఐక్యరాజ్యసమితిలో బాలికల విద్యహక్కు పై ప్రసంగించింది. నోబెల్ బహుమతి అందుకోబోతున్న అతి పిన్న వయస్కురాలు మలాలా ఆమె పోయిన సంవత్సరం సఖోరోవ్ హ్యూమన్ రైట్స్ అందుకున్నారు.

కైలాస్ సత్యార్థి, మలాలా యూసఫ్ జాయ్‌లు వారు నమ్ముకున్న సిద్ధాంతం కోసం వెనకడుగు వేయకుండా ధైర్యంగా బాలల హక్కుల కోసం పోరాడినందుకు అరుదైన ఈ నోబెల్ శాంతి పురస్కారం వారి కృషికి, పట్టుదలకు నిదర్శనం వారు చూపిన మార్గం, చొరవ, శ్రమా ఎంతో మంది బాలబాలికల జీవితాల్లో వెలుగునింపింది, భవితను అందించింది, అందరికి ఆదర్శ ప్రాయమైంది.

వీరు చేస్తున్న కృషి అందరికి స్ఫూర్తి దాయకం అందుకే ఈ సంవత్సరం బాలల దినోత్సవం పురస్కరించుకొని పాకిస్తాన్‌లో వున్న బాలల అందరి ద్వారా వారికి నీరాజనం

**- రాపాక ఝాన్సీరాణి, అపార్డ్.**



# విపత్తుల నిర్వహణ

**హుద్ హుద్ తుఫాను వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంభవించిన నష్టంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం మొదటి నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం హుద్‌హుద్ తుఫానులో 46 మంది ప్రాణాలు కోల్పోయారు. 1,35,252 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. 20,93,508 కుటుంబాలు ఈ తుఫాను ప్రభావం వల్ల నష్టపోయాయి. నాలుగు జిల్లాలోని 484 గ్రామాలపై తుఫాను ప్రభావం పడి ఆ గ్రామాలకు తీవ్ర నష్టం సంభంవించింది. 2831 పశువులు ప్రాణాలు కోల్పోయాయి. 22,14,000 టన్నుల ఆహార వాణిజ్య పంటలు తీవ్రంగా నష్టపోయాయి. 41, 269 గృహాలు దెబ్బతిన్నాయి.**

ఊహాతీతంగా అకస్మాత్తుగా సంభవించి సామాన్య మానవుడి దైనందిత జీవనాన్ని అస్తవ్యస్తం గావించే విపత్తులు సంభవించినపుడు ఆ ప్రాంతం మిగతా ప్రపంచంతో సంబంధం కోల్పోతుంది. విద్యుత్ సరఫరా ఉండదు. ప్రసార వ్యవస్థ, కమ్యూనికేషన్లకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. విపత్తులకు గురి అయిన ప్రజలు భయభ్రాంతులకు లోనవుతారు. అభద్రతా భావం చోటు చేసుకుంటుంది. ఫలితంగా ఉద్రిక్తతకు, ఆందోళనలకు లోనవుతారు. విశ్వవ్యాప్తంగా సంభవించే విపత్తులను ప్రముఖంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

1. ప్రకృతి సంబంధమైనవి.
2. మానవుడు సృష్టించినవి.

తుఫానులు, సునామీలు, వరదలు కరువు కాటకాలు, భూకంపాలు, అంటురోగాలు, ప్రకృతి సృష్టించిన విపత్తుల కోవకు చెందుతాయి. మానవుడు సృష్టించే విపత్తులలో ఉగ్రవాదుల దాడులు, పరిశ్రమలలో సంభవించే ప్రమాదాలు, యుద్ధాలు, విమాన, రోడ్డు, రైలు ప్రమాదాలు, మత సంఘర్షణలు ప్రముఖమైనవి. ఆధునిక మానవుడు శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధించిన ప్రగతి ఫలితంగా కొన్ని రకాలు ప్రకృతి పరమైన విపత్తులను ముందుగానే కనుగొని ఆస్తినష్టం, ప్రాణనష్టం ఎక్కువగా సంభవించకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవడం జరుగుతుంది.



భారత వాతావరణ శాఖ వారు శాటిలైట్‌లు అందించే సమాచార సహకారంతో తుఫానుల రాకను ముందుగానే పసిగట్టి సమాచారం అందించడం వలన తుఫాను తాకిడికి గురి అయ్యే ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారి ప్రాణాలను రక్షించడం జరుగుతుంది. హుద్ హుద్ తుఫాను గురించిన సమాచారం ముందుగా లభించడం వల్లనే ప్రాణనష్టం ఎక్కువగా జరుగకుండా తగు జాగ్రత్తలు గైకొనడం జరిగింది.

ప్రపంచంలో ఉన్న ఆరు తుఫాను సంభంవించే ప్రాంతాలలో హిందు మహాసముద్రం ఒకటి. భారతదేశంలో 5700 కిలోమీటర్ల కోస్తా తీరం ఉంది. బంగాళాఖాతంలో సంభవించే వాయుగుండాల వలన ఈ ప్రాంతాలలో నివసించే ప్రజలు తరుచుగా తుఫాను తాకిడికి గురి అవుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉభయగోదావరి, కృష్ణా, నెల్లూరు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తరుచుగా తుఫాను భారిన పడి నష్టపోతున్నాయి. ఇటీవల సంభవించిన హుద్ హుద్ తుఫాను విశాఖపట్నం ప్రజలకు అనేక కష్టలు తెచ్చిపెట్టింది. చెట్లు కూలిపోయాయి. విద్యుత్ ప్రసారానికి తీవ్ర అంతరాయం కలిగింది. అనేక ఇళ్ళు నేలమట్టమయ్యాయి. వ్యవసాయరంగానికి, పారిశ్రామిక రంగానికి తీవ్ర నష్టం సంభవించింది. తుఫానులు సంభవించినుప్పడు పడవలు, వలలు పోగొట్టుకొని జాలర్లు ఎక్కువగా నష్టపోతారు.

భారతదేశంలో ఉన్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 25 ప్రాంతాలు ప్రకృతి భీభత్సాల భారిన పడుతున్నాయి. సగటున 18.6 మిలియన్ల హెక్టారుల భూభాగం వరద తాకిడికి గురి అవుతుంది. ప్రతి సంవత్సరం మనదేశంలోని ఏదో ఒక ప్రాంతంలో 16 శాతం తరుచుగా కరువు బారిన పడుతోంది. కరువు సంభవించడం వలన ప్రతి ఏటా దాదాపు యాభై మిలియన్ల ప్రజలు ఇక్కట్ల పాలవుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా మనదేశంలో ప్రతి సంవత్సరం సగటున 3663 మంది మృత్యువు పాలవుతున్నారు. అతివృష్టి, అనావృష్టి రెండూ తెలుగు రాష్ట్రాల ప్రజలను భయపెడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తరుచుగా అతివృష్టి, తెలంగాణా రాష్ట్రంలో అనావృష్టి వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

### విపత్తు నిర్వహణ

విపత్తు నిర్వహణలో ప్రధానంగా మూడు అంశాలు ఉన్నాయి. 1. విపత్తు నివారణ 2. విపత్తును ఎదుర్కొవడానికి సంసిద్ధత 3. విపత్తు అనంతరం సహాయం పునరావాస కార్యక్రమాలు చెపట్టడం.

శాస్త్రీ య పరిశోధనల ఫలితంగా విపత్తులను ముందుగా పసిగట్టే ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సమాచారం, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జి.డి.ఎస్) మరియు జియోగ్రాఫికల్ పొజిషనింగ్ సిస్టమ్ (జి.పి.ఎస్) వంటి అత్యాధునిక సమాచార వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా విపత్తు సంభవించే ప్రాంతాలను కొంతవరకూ ముందుగానే గుర్తించవచ్చు.



వరదలు, తుఫాన్లకు గురయ్యే ప్రాంతాల చిత్రపటాలను రూపొందించుకోవచ్చు. రిమోట్ సెన్సింగ్ సాధనం ద్వారా ఉపగ్రహాల నుంచి సేకరించే సమాచారం ముఖ్యంగా తుఫాన్లు, కరువు, భూకంపాల వంటి విపత్తులను గుర్తించి అవసరమయిన చర్యలు గైకొనడానికి వీలు కలుగుతుంది. విపత్తులకు సంబంధించిన సమాచారం ముందుగానే లభించే అవకాశమున్నందున విపత్తులను ఎదుర్కోవడానికి అవసరమయిన చర్యలు అనివార్యంగా గైకొనాలి. అవసరమైన మేర ప్రజలకు నిత్యావసర వస్తువులను, ఆహారధాన్యాలను సమకూర్చుకొని భద్రపరచాలి.

ప్రమాదానికి గురి అయ్యే ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు పంపించే ఏర్పాటు చేయాలి. విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి అవసరమయిన ప్రణాళికలను రూపొందించుకోవాలి. విపత్తుల సమయంలో ప్రజలకు అత్యవసర ఆరోగ్య సేవలు, మంచినీరు, పారిశుద్ధ్యం వంటి అత్యవసర సేవలు అందుబాటులో వుండేలా చర్యలు గైకొనాలి. విపత్తుల అనంతరం సహాయ పునరావాస కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి. బాధితులకు మానవతా దృక్పథంతో తగిన సహాయం అందచేయాలి. పునరావాస కార్యక్రమాల అమలులో ప్రభుత్వానికి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహాయాన్ని అందించాలి.

హుద్ హుద్ తుఫాను సంభవించిన ప్రాంతాలను సందర్శించడానికి ప్రధానమంత్రి నుండి శాసనసభ్యులు, వి.ఐ.పి.లు వచ్చారు. వీరి రాకలోని ఆంతర్యం మంచిదే అయినా విపత్తులు సంభవించిన ప్రాంతాలకు తరుచుగా వి.ఐ.పిలు రావడం వల్ల సహాయ కార్యక్రమాలకు తీరని ఇబ్బంది ఏర్పడుతుంది.

తహసీల్దారు మొదలుకొని జిల్లా కలక్టరు వరకు విఐపిల వెంట ఉండడం వలన సహాయం పునరావాస కార్యక్రమాలు ఇబ్బందులకు గురి అవుతాయి. వి.ఐ.పి. లు దూరం నుండే సహాయ పునరావాస కార్యక్రమాలను సమీక్షించాలి. హుద్ హుద్ తుఫాను బాధితులకు తమ వంతు సహకారాన్ని మన రక్షణ అందించింది.

భారత వైమానిక దళానికి చెందిన విమానాలు 41 టన్నుల ఆహారాన్ని విజయవాడ నుండి 17 టన్నుల ఆహారాన్ని, రాజమండ్రి నుండి తుఫాను బాధితా విశాఖపట్టణానికి తరలించడం జరిగింది. నావికాదళం 11 కమ్యూనిటీ కిచన్లను ఏర్పాటు చేసి గృహాలను కోల్పోయిన విశాఖపట్నం, అనకాపల్లి, సీతమ్మదార ప్రాంతాలలోనే ప్రజలకు ఆహారాన్ని సమకూర్చారు.

విపత్తులు సంభవించినప్పుడు తీసుకునే సహాయ పునరావాస కార్యక్రమాలకు ఎంత ప్రాముఖ్యం ఇస్తారో అంతే ప్రాముఖ్యం విపత్తుల నిర్వహణకు ఇవ్వాలి. విపత్తుల సమయంలో ఉద్యోగ స్వామ్యం నిస్వార్ధంగా, ఓర్పుతో, సమర్థిత భావంతో, మానవతాదృష్టితో పనిచేయాలి.


- *డా॥ పులకంటి మోహనరావు*

*అసోసియేట్ ప్రొఫెసర్, రైల్వే డిగ్రీ కళాశాల, సికింద్రాబాద్*

# GOVERNMENT OF TELENGANA ABSTRACT

**MGNREGS Act 2005 – Designating MPDOs as Programme Officers, MGNREGS and providing an active role for Mandal Parishads and Gram Panchayats – Orders – Issued.**

---

**PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (RD.I) DEPARTMENT**

G.O.MS.No. 15. Dated: 31-10-2014

Read the following:-

1. NREGS Act 2005.
2. G.O.Rt.No. 126, PR&RD (RD.II), Dept. dt:27.01.06
3. G.O.Ms.No.28, PR&RD (E.VII.1), Dept. dt:28.01.06
4. G.O.Rt.No.507, PR&RD (E.VII.1), Dept. dt:28.11.06
5. G.O.Ms.No. 276 PR&RD (RD.II), Dept. dt:19.6.2007
6. G.O.Ms.No.80, PR&RD (RD.II) Dept, dt:22.03.2006.
7. Fax Message from Prl. Secretary, RD, No.472/PSRDP/ 2013, Dt:01.03.2013.
8. Proposal of CRD, single file No.540/RD/EGS-Admn/2014 received on 14.08.2014.
9. Operational Guidelines of MGNREGA, 2013.

******

**O R D E R:**

Mahatma Gandhi National Rural Employment Guarantee Act, 2005 provides for the enhancement of livelihood security of the households in rural areas of the country by providing atleast one hundred days of guaranteed wage employment in every financial year to every household whose adult members volunteer to do unskilled manual work. The Act also guarantees certain rights to the wage seekers and further aims to create durable assets in rural areas.

2. As per Section 15 of MGNREGS Act, 2005 the State Government shall appoint a person who is not below the rank of Block Development Officer as Programme Officer. Under the above Act, the Programme Officer has to play vital role and discharge several important duties related to delivering the rights of wage seekers guaranteed under various provisions of the Act. In delivering these rights the role of Programme Officer is crucial. Further the MGNREG Act, 2005 also envisages active role for Panchayat Raj Institutions.

3. In the year 2007, the State Government have designated the Mandal Parishad Development Officers as Programme Officers, EGS for better implementation of the scheme, but at present they are not acting as Programme Officers, MGNREGS.

4. In this context, the Commissioner, Rural Development in the reference 8th read above brought to the notice of the Government that at present the MGNREGS in the State is being implemented by a set of contractual employees. At the Mandal level Additional Programme Officers are acting as Programme Officers, MGNREGS and below them Engineering Consultants/Junior Engineers, Technical Assistants, Computer Operators and Field Assistants, who are all on contract basis are implementing the Scheme. Approximately an amount of Rs.3000 crores expenditure is being incurred per annum under the MGNREGS Programme. There are many reported instances of mismanagement of the Scheme in all the districts. Therefore there is urgent need to position Government Officers at Mandal level as Programme Officers, MGNREGS as stipulated in the MGNREGS Act, 2005 for better Administrative control and accountability. Further there is a need to entrust the PRI functionaries a greater role and responsibility in MGNREGS for its effective implementation and for ensuring better supervision and transparency.

5. Therefore the Government after careful consideration of the proposal of the Commissioner, Rural development hereby designate the MPDOs as Programme Officers, MGNREGS for the effective implementation of the programme and to satisfy the requirements of MGNREGS Act, 2005. Further, it has been decided to strengthen the role of Panchayat Raj institutions in MGNREGS as stipulated in the Act, by entrusting appropriate roles in the implementation of MGNREGS to the functionaries of Mandal Parishads at Mandal level and Gram Panchayat at Village level.

6. The Mandal Parishad Development Officers as Programme Officers, EGS shall be responsible for total implementation of the MGNREGS and report to PD, DWMA and Additional DPC for the purpose of implementation of MGNREGS.The Panchayat Secretary at GP level is responsible for implementation of the schemeat GP level. The services of staff working in Mandal Parishad and at Gram Panchayat shall also be utilised for effective implementation of the scheme. All the personnel drafted to work under EGS so far shall work under the control of MPDOs and Panchayat Secretaries as the case may be. The important roles and responsibilities of various functionaries in the implementation of MGNNREGS is annexed to this order. The Commissioner, Rural Development shall issue further guidelines on this depending on requirements of the scheme from time to time.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)**

**J.RAYMOND PETER**
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner, Rural Development, Telangana, Hyderabad.
The Commissioner, (PR&RE), Telangana, Hyderabad.

Copy to
The Chief Executive Officer, SERP, Telangana, Hyderabad. The Director, SSAAT, Hyderabad.
All the District Collectors in the State.
All the Chief Executive Officers, Z.P. in the State. All the Project Directors, DWMA in the State.
All the Project Directors, DRDA in the State.
All the District Panchayat Officers in the State.

//FORWARDED::BY ORDER//

SECTION OFFICER

Annexure to G.O.MS.No. 15. ,Dated:31-10-2014

**Roles and Responsibilities of MGNREGS functionaries**

| S.No | Name of the Functionary | Roles and Responsibilities |
|---|---|---|
| 1 | MPDO and PO,MGNREGS | • Report to Project Director, DWMA and Additional District Programme Coordinator.<br>• Coordinate with Asst Project Director in the implementation of MGNREGS<br>• Roles prescribed for PO in the MGNREG Act, 2005.<br>• Ensure that anyone who applies for work gets employment within 15 days.<br>• Issue Job Cards.<br>• Preparation of labour budget.<br>• Consolidation of all GP plans in the Mandal.<br>• Assess the work demand and ensure sufficient shelf of works to meet the Labour Budget.<br>• Monitoring and supervising implementation of works taken up by GPs and other implementing agencies within the Mandal.<br>• Ensuring prompt and fair payment of wages to all wage seekers and payment of unemployment allowance in case employment is not provided on time<br>• Maintaining proper accounts of the resources received, released and utilized<br>• Redressing grievances within the Mandal.<br>• Ensuring conduct of social audits and following up on required actions.<br>• Liaison with Banks and Post Offices in opening up of new accounts and making regular and timely payments to labour. Liaison between GPs and Mandal as also between Mandal and District for all correspondence and communication<br>• To involve all functionaries of Mandal and Gram Panchayat in implementation of MGNREGS entrust suitable responsibilities from time to time.<br>• Exercise control over all EGS functionaries working at Mandal level and send reports to competent authorities for taking disciplinary action in appropriate cases. . |
| 2 | EO(PR&RD) | • Preparation of Mandal plan and compilation of all GPs for approval by respective PRIs<br>• Inspection of Musters and worksite facilities.<br>• Monitor the field work of APO, EC and TAs. |
| 3 | AE(PR) | • Works entrusted by MPDO from time to time |
| 4 | Supdt. | • All establishment matters of MGNREGS.<br>• All the accounts of MGNREGS.<br>• Maintain payment watch register.<br>• Monitor the payment cycle.<br>• Monitor the work of CO. |
| 5 | Sr.Asst/Jr.Asst | • Maintenance and Custody of records of MGNREGS with the assistance of CO |
| 6 | Addl PO | • Shall be under administrative control of Programme Officer and technical control of Asst.PD.<br>• Shall assist the MPDO in discharging all his functions as PO, MGNREGS.<br>• Exercise control on EC/TAs/CO/FA<br>• Issue of work commencement letters.<br>• Complete management of Muster Rolls and M.Books<br>• Timely pay order generation in coordination with all FA, CO, TA & ECs.<br>• Responsible for filing software problems of the Mandal in Request Tracking System (RTS) in online. |
| 7 | Engineering Consultant/<br><br>Junior Engineer | • Preparation of estimates for MI tanks and check dam/check wall.<br>• Technical approvals and revised technical approval within their powers of sanction.<br>• Shall maintain Technical Approval Register.<br>• Shall keep the sanctioned estimates of all the works in his custody.<br>• To make field visits in the entire mandal and guide Technical Assistants, Field Assistants/Mates in giving mark outs to works.<br>• Check measurements of works in M. Book as well as through eMMS.<br>• Closure of completed works. |

| | | |
|---|---|---|
| 8 | Technical Asst | • Identification of new works and preparation of estimates for all works except MI tanks and check dams/check walls in the standard templates.<br>• Responsible for ensuring quality and quantity works.<br>• Measurement of works in M.Books and through e-MMS.<br>• Ensure mark outs at the worksites by FAs and build the capacities of FA and Mates in giving mark outs.<br>• Collect the muster roll from the work site in person and hand over to EC / check measurement officer physically.<br>• Custodian of current M.Books. M-Books of closed works shall be hand over to Addl.Programme Officer. |
| 9 | Computer Operator-Cum-Accounts Assistant | • Software transactions like generation of estimates, work commence letters, e-Muster printing, Muster entries, generation of payorders, generation of FTOs with the approval of competent authorities and all data entry operations.<br>• Assist on maintenance and custody of all records of MGNREGS at Mandal level.<br>• Maintain inventory register of all furniture, accessories, computers in MGNREGS.<br>• Responsible to keep all computers, printers, and other electronics accessories pertaining to MGNREGS in working condition.<br>• Assist the APO in filing the Change Requests in Request Tracking System (RTS).<br>• Assist in Social Audit and other Audits. |
| 10 | Panchayat secretary | • Responsible for implementation of MGNREGS at Gram Panchayat.<br>• Preparation of GP plan, implementation and monitoring of works in coordination with Sarpanch and ward members.<br>• Coordinate the conduct of Gram Sabha for approval of Plans.<br>• Coordination of all stakeholders of MGNREGS at GP level.<br>• Exercise control on FA.<br>• Receive and process application for new job Cards.<br>• Receive work demand applications and issue dated receipts.<br>• Issue of work commencement letters.<br>• Ensure 100% opening of works on demand.<br>• Responsible for timely payment of wages.<br>• Head of GP Computer Centre(GCC) |
| 11 | Field Asst | • Mobilize wage seekers and farmers in identification of works to meet the labour Budget.<br>• Mobilize wage seekers to apply for work Demand to ensure 100% entitlements provided in the Act in coordination with Village Organization of SHGs.<br>• Visit work sites every day to verify the muster attendance.<br>• Update Job Cards regularly<br>• Responsible to distribute wage slips to all wage seekers through Mates.<br>• Responsible to maintain of work site facilities through mates.<br>• Effective communication to all SSS groups/ federations on changes introduced in the programme from time to time.<br>• under administrative control of Panchayat Secretary.<br>• Under technical control of Technical Asst.<br>• Maintain all prescribed registers |

**J.RAYMOND PETER**
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

# GOVERNMENT OF TELANGANA ABSTRACT

**MGNREGS – Telangana – Convergence works under MGNREGS - Construction of Agricultural Produce Storage Godowns cum Drying Platforms – Guidelines - Orders – Issued.**

**PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (RD.I) DEPARTMENT**

G.O.MS.No. 16. Dated: 31-10-2014

Read the following:

1. MGNREG Act 2005.
2. Meeting with group of Ministers held on 26.06.2014.
3. Lr.No. 5548/DEE(T)/EGS/2013, Dt. 22.07.2014 of the Technical Advisor, RD, Hyderabad.
4. Lr.No. 12/KRUSHE/2014, Dt. 05.07.2014 of the Chief Executive Officer, SERP, TS, Hyderabad.
5. Lr.No.457/EGS/DEE(T)/2014, Dt:13.08.2014 of Commissioner, Rural Development.

******

**O R D E R:**

The Mahatma Gandhi National Rural Employment Guarantee Act, 2005 provides for the enhancement of rural livelihood security of the households in rural areas of the country by providing at least one hundred days of guaranteed wage employment in every financial year to every household, whose adult members volunteer to do unskilled manual work.

2. Keeping in view the fact that the agricultural produce brought by farmers to IKP procurement centres is exposed to unexpected rains and farmers are suffering huge losses due to lack of storage Godowns, the Commissioner, Rural Development has submitted proposal in the reference 5th read above for the Construction of Agricultural Produce Storage Godowns cum Drying Platforms under MGNREGS at the active IKP centers where sufficient land is available.

3. In the reference 4th read above, the Chief Executive Officer, SERP, Telangana has furnished the details of 997 IKP procurement centers in the state. At present for 292 IKP procurement centers, the land is available for constructions of Agricultural Produce Storage Godown cum Drying Platforms and identification of land is under progress for other centres.

4. Creation of productive assets of prescribed quality and durability is one of the core objectives of the MGNREGS and the category of works to be taken are detailed under Schedule I of the Act.

5. Construction of Agricultural Produce Storage Godown / Food Grain Storage Structures work is permitted under Category- C&D of works of Schedule-I, for implementing the provisions of the National Food Security Act 2013.

6. In the reference 3rd read above,the Technical Advisor, Rural Development, Hyderabad has prepared and furnished the designs, plans and estimates in respect of Agricultural Produce storage Godowns cum Drying Platform.

7. Government after consideration of the matter, hereby accorded permission for Construction of Agricultural Produce Storage Godowns cum Drying Platforms under MGNREGS at active IKP centres for improving the storage facilities of agricultural produce including food grains in rural areas to ensure remunerative market price to the farmers subject to the availability of material component under MGNREGS at District level, and observance of provisions of MGNREGS. Detailed guidelines are given in the annexure appended to this G.O.

8. The construction of Agricultural Produce Storage Godowns cum Drying Platforms shall be executed by the Panchayat Raj Engineering Department in non-ITDA areas and Tribal Welfare Engineering Department in ITDA Areas.

9. The Commissioner, Rural Development shall issue guidelines from time to time for implementation of the Project.

10. A copy of this order is available on the internet and can be accessed at the address, www.goir.telangana.gov.in .

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)**

**J.RAYMOND PETER**
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner, Rural Development, Telangana, Hyderabad
The Chief Engineer, Panchayat Raj, Telangana, Hyderabad
The Chief Engineer, Tribal Welfare, Telangana, Hyderabad.
All the District Collectors and District Programme Coordinators, MGNREGS
All the Project Directors, DWMA & Addl. District Programme Coordinators, MGNREGS
All the Project Directors, DRDAs and Additional District Programme Coordinators, MGNREGS
All the Chief Executive Officers, ZPs and Additional District Programme Coordinators, MGNREGS.
The Project Officer, ITDA and Additional District Programme Coordinators of EturuNagaram (Warangal), Bhadrachalam (Khammam) and Utnoor (Adilabad)

Copy to:
The Prl. Secretary, Finance (W&P) Dept., Govt. of Telangana, Hyderabad. The Prl. Secretary, RD, Govt. of Telangana, Hyderabad.
The Prl. Secretary, Tribal Welfare Dept., Govt. of Telangana, Hyderabad.
The Director Agriculture Marketing Dept., Govt of Telangan, Hyderabad. The Chief Executive Officer, SERP, Telangana, Hyderabad.
The Additional CQCO., Telangana, Hyderabad
The Superintending Engineers of Panchayat Raj –Telangana Districts. The Superintending Engineers of Tribal Welfare – Telangana Districts PS to Prl. Secretary, RD, Govt. of Telangana, Hyderabad
PR&RD (Gent) Dept., (2 copies) SF/SC.

//FORWARDED::BY ORDER//

SECTION OFFICER

## Annexure to G.O.MS.No. 16. Dated :31-10-2014

The following guidelines are issued for taking up Construction of Agricultural Produce Storage Godowns cum Drying Platforms works under MGNREGS.

### I. Administrative sanction:

a. The work shall be approved by the Gram Sabha, Gram Panchayat, Mandal Parishad and Zilla Parishad as required under the Act.
b. The District Collectors & DPC of MGNREGS shall accord administrative sanction, based on the availability of the land at the active IKP centers and availability of sufficient material component under MGNREGS in the district.
c. Sanction shall be accorded under 40%material component at district level as the works are implemented through line departments.
d. District wise No. of works permitted to be taken up during 2014-15 based on expected availability of material component and land availability is as follows.

| S.No. | District | No. of works (Godowns) permitted to be taken up during 2014-15 |
|---|---|---|
| 1 | Adilabad | 12 |
| 2 | Karimnagar | 13 |
| 3 | Khammam | 6 |
| 4 | Mahabubnagar | 9 |
| 5 | Medak | 38 |
| 6 | Nalgonda | 44 |
| 7 | Nizamabad | 11 |
| 8 | Warangal | 11 |
| 9 | RangaReddy | 0 |
| | **TOTAL** | **144** |

### II. Technical Sanction:

Technical Sanction shall be accorded by the Superintending Engineer, Panchayat Raj/Tribal Welfare Dept., as per the rules in vogue. A separate Register for technical sanction shall be maintained at Superintending Engineer level.

### III.Work specification:

a. Safe Bearing Capacity (SBC) of soil: 100kN/m2/150kN/m2/ 200kN/m2
b. Type of Foundation: VRCC M20 Grade
c. Depth of Foundation: 1.50mt below ground level or based on soil condition
d. Leveling course: PCC(1:5:10) 150mm thick below footing
e. Basement Height: 0.70mt above ground level
f. Basement – Random Rubble Masonry in CM (1:6)
g. Basement filling: sand / gravel
h. Clear floor height: 4.50mt from floor level to the bottom of the Truss.

i. VRCC M20 Grade concrete for Footings, Pedestal, Columns, Plinth Beams, rat protection slab 100mm thick, Tie Beams, Roof Beams, lintels & sunshades.
j. Reinforcement – HYSD – Fe 415
k. Super structure – Brick Masonry with Rat trap bond in CM(1:6) / with normal Brick Masonry in CM(1:8)/ Laterite stone/fly ash bricks/stone block masonary
l. Flooring – Bottom layer with PCC(1:5:10) 150mm thick & top layer with PCC(1:2:4) 50mm thick, over a well compacted basement filling.
m. Plastering – a) Single coat 20mm thick in CM(1:4) for external walls.
b) Single coat 12mm thick in CM(1:4) for internal walls.
c) Single coat 8mm thick in CM(1:4) for sunshades
n. Painting – Water proof cement paint in two coats over primer of exterior grade in one coat.
o. MS Rolling Shutters
p. Windows - Seasoned Salwood frame and shutters with fixtures q. MS Ventilators with Glazing
r. Roofing - Proflex sheeting/truss with GI sheeting

## IV. Costing:

A model estimate has been prepared for guidance. If any additional provisions are required, they may be included and furnished to the Commissioner, Rural Development for providing the software. There shall be a cap of Rs 40.00 lakhs to be spent under MGNREGS on the project.

The tentative estimate breakup details are as below.

| Sl. No. | Capacity | Method of Construction | SBC in kN/m$^2$ | Estimate Cost Rs in laksh | Drying Platform | Other facilities like toilets, internal roads, solar lighting and drinking water | Total in Rs lakhs |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 500MT | Framed structure | = 100 | 26.00 | 3.85 | 10.15 | 40.00 |
| 2 | 500MT | Framed structure | = 200 | 24.75 | 3.85 | 10.15 | 38.75 |
| 3 | 500MT | Stub foundation | >= 150 | 22.50 | 3.85 | 10.15 | 36.50 |
| 4 | 500MT | Pile Foundation | = 100 | 24.25 | 3.85 | 10.15 | 38.25 |

## V. Variation cost of Steel & Cement:

The expenditure towards price escalation of steel &cement (as per Board of CEs rate) shall be met within the estimated cost under MGNREGS or from other grants if the estimate is dovetailed with other grants. Software will be modified and provided accordingly.

## VI. Execution of works:

a) The works shall be executed through Gram Panchayat.
b) The Gram Panchayat is responsible for execution of these works as per specification contained in the estimate.
c) The procedure of recording the measurements, check measurements and super check measurements will be as per the rules in vogue in Panchayat Raj Engineering Department /Tribal Welfare Engineering Department.
d) Unskilled tasks shall be executed by the SSS wage seekers.
e) Material component shall be executed through Gram Panchayats/material suppliers.
f) All existing procedures of MGNREGS shall be followed.

## VII. Payment mode:

a) Wage payments shall be made directly to the wage seekers (Job card holders) account through eFMS.
b) Material payment shall be made to the Gram Panchayat account/ Suppliers account through eFMS.
c) Payments shall be made only for the work done quantity (finished item of tasks) .
d) Muster rolls shall be maintained at work site.

## VIII. Administrative Cost:

The implementing agencies can utilize 3% admin cost over the expenditure incurred on the sanctioned works. The admin cost includes salaries to staff engaged under EGS, Printing & Stationery, Operation& Maintenance of computers, Vehicle hire charges and Cell phone bills etc.

## IX. Vigilance & Quality Assurance:

The departmental Quality Control divisions shall be responsible to ensure the quality of work. The overall responsibility of the quality of work executed lies on Executive Engineer of the implementing department. However the QC wing of MGNREGS, Telangana shall also inspect works randomly.

## X. Social Audit:

The works executed with MGNREGS funds are liable for Social Audit conducted by SSAAT which will be done within 6 months from the date of completion of work as per MGNREGS Act and the Social Audit Rules issued by Govt. of Telangana. The implementing agency shall hand over all the connected records and documents to the Social Audit teams during the Social Audit process.

## XI.Maintenance of Accounts and Audit:

All the books of accounts stipulated under the scheme shall be properly maintained in the respective DCCs. There shall be departmental audit and AG audit of accounts for the funds spent by the DCCs.

**J.RAYMOND PETER**
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

# ఎ.ఎం.ఆర్-అపార్డులో 'స్వచ్ఛ భారత్' కార్యక్రమ నిర్వహణ

ఎ.ఎం.ఆర్ - అపార్డ్‌లో 'స్వచ్ఛ భారత్ కార్యక్రమం క్రింద కార్యాలయ ఆవరణలోని చెత్తా చెదారాన్ని తొలగించి, చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అపార్డ అధికారులు, ఉద్యోగులు అందరూ పాల్గొని పారిశుద్ధ్య కార్యక్రమంలో పలు పనులు చేశారు. ఈ కార్యక్రమంను ఎ.ఎం.ఆర్ -అపార్డ జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య ప్రారంభించారు.



స్వచ్ఛ భారత్ పారిశుద్ధ్య కార్యక్రమంలో మరో జాయింట్ డైరెక్టర్ ఎ. రంగా, డిప్యూటీ కమీషనర్ పి.ఆర్. పి. రామారావులతో పాటు సెంటర్ హెడ్స్ హెచ్. కూర్మారావు, ఆర్. సూర్యనారాయణరెడ్డి, ఎ.నాగేశ్వరరావు, కె. లక్ష్మీపతి అపార్డ సిబ్బందితో పాటు పాల్గొని కార్యాలయ ఆవరణను శుభ్రపరచడం జరిగింది.



ఈ కార్యక్రమంలో వివిధ మొక్కలు నాటారు. అందులో నిమ్మ, బత్తాయి, జామ చెట్లు నాటటం జరిగింది. ముఖ్యంగా కార్యాలయ ఆవరణను శుభ్రంగా ఉంచుకోవటానికి సిబ్బంది ప్రతి వారం రెండు గంటలు శ్రమదానం చేయాలని నిర్ణయించడం జరిగింది.

*- సి.ఎం.పి.*

## దేశంలో ఈ - టాయ్‌లెట్స్

మొట్టమొదటి సారిగా దేశంలో ఈ-టాయ్‌లెట్స్‌ను కేరళకు చెందిన ఇరమ్ సైంటిఫిక్ సొల్యూషన్స్ అనేక కంపెనీ తయారు చేసింది. వీటిని ఆటోమేటెడ్ టాయ్‌లెట్ యూనిట్స్‌గా విశాఖ పట్టణంలోని ఎయిర్‌పోర్టు బయట పబ్లిక్ టాయ్‌లెట్స్‌గా ఏర్పాటు చేసింది.

ఇటీవల తుఫానులకు గాను ఈ టాయ్‌లెట్స్ చెక్కుచెదరలేదు. ఇవే దేశంలో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ పబ్లిక్ టాయ్‌లెట్స్‌గా పేరుపొందాయి. ఇందులో 4 టాయిలెట్స్ ఉన్నాయి. తుఫాను కాలంలో వైజాగ్‌కు కమ్యూనికేషన్స్ లింకులేవు కనుక తర్వాత బొమ్మలు ద్వారా ఈ-టాయిలెట్స్ దెబ్బతినలేదని సమాచారం పంపారని ఆ కంపెనీ సి. ఇ. ఓ. అన్వర్ సాదాత్ మీడియాకు తెలిపారు.

జగదాంబ సెంటర్, డైమండ్ పార్క్‌వద్ద రెండేసి చొప్పున పెట్టినట్లు, ఈ-టాయ్‌లెట్ నిర్మాణం మంచిగా పనిచేస్తున్నట్లు, జమ్ముకాశ్మీర్‌లోను, కేరళలలో చాలా చోట్ల ఈ టాయ్‌లెట్లు పని చేస్తున్నట్లు సి.ఇ.ఓ. చెప్పారు.

*- సిఎంపి*

# సమగ్ర భాగస్వామ్యంపై శిక్షణా కార్యక్రమం



**అపార్డులో బాచ్‌లుగా, IPEE కార్యక్రమంపై తెలంగాణ కమీషనర్ రూరల్ డవలప్‌మెంట్ వారు అపార్డునందు సమగ్ర భాగస్వామి ప్రణాళికా ప్రక్రియ (ఉపాధి హామి పథకం) శిక్షన గూర్చి నిర్వహించియున్నారు.**

ఈ శిక్షణకు, కమీషనర్ శ్రీ D. వెంకటేశ్వర్లు IFS గారు సంయుక్త సంచాలకులు, సైదులు గారు మరియు కుర్మరావు , సెంటర్ అధిపతి, CNRM మరియు State Programme Manager, Madhavi latha. K గారు కార్యక్రమంను ప్రారంభించుట జరిగినది.

ఈ శిక్షనకు జిల్లా రిసోర్సు పర్సన్స్‌ను IPPE పై శిక్షణ నిర్వహించుటకు వివిధ శాఖల నుండి ఆహ్వానంచుట జరిగినది. ఈ శిక్షణ ప్రారంభం అనంతరం అభ్యర్థుల పరిచయం చేసుకున్న తరువాత ఈ క్రింది విధముగా శిక్షణ నిర్వహించుట జరిగినది.

శిక్షణ ప్రారంభ అనంతరం సంయుక్త సంచాలకులు ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత మరియు శిక్షణా గూర్చి వివరించియున్నారు. శ్రీ సౌమిత్రి గారు, IPEE ఆశయాలు లక్ష్యాల గూర్చి, తెలియజేసియున్నారు.

శ్రీ మరళీధర్ గారు, సూక్ష్మ ప్రణాళిక యొక్క ప్రాముఖ్యత, గూర్చి చర్చించుట జరిగినది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణా ఉపాధి హామీ పథకం పూర్తి వివరాలు ప్రణాళిక, కార్యక్రమం, వివిధ రకముల పనులు, పనుల నిర్వహణ, చెల్లింపులు యొక్క నిర్వహణ, విధివిధానాలు గూర్చి షెడ్యూలు I, & II గూర్చి వివరించియున్నారు. ఎత్తు ప్రదేశాల నుండి పల్లపు ప్రాంతాలకు ప్రవహించే నీటి నిలుపుదల చర్యల గూర్చి వివరించారు. అనంతరం MGNRES లో ప్రణాళికలు తయారు చేయుటలో GIS ప్రాముఖ్యత గూర్చి తెలియజేశారు.

నీటి పరివాహక ప్రాంతాలలోని గ్రామాలలో MGNREGA ప్రణాళిక PRA నిర్వహణ, ఇంటింటి సర్వేలో రోజు మొత్తం మీద, ఏఏ ప్రాంతాలలో ఎటువంటి పనులు చేపట్టవచ్చో, అంచనా వేయుట గూర్చి వివరించారు.

క్షేత్ర పర్యటన వివరాల మదింపు నిర్వహించారు.

చివరిరోజు, ముందుగా నిర్ణయించిన ప్రకారం మూడు గ్రూపులు, 5 రోజుల కార్యక్రమం గూర్చి, గ్రూపు వారీగా, వారు శిక్షణలో నేర్చుకున్న వివరాలు, తెలియజేసిన పిమ్మట, ముగించుట జరిగినది.

**టి.యం.కె. గాంధీ,**
**పాకల్టీ, అపార్డ్**

# శీతాకాలంలో సాగుకు అనువైన ధాన్యపు జాతి పశుగ్రాసాల సాగు - మెళకువలు

**మన రాష్ట్రంలోని చాలా ప్రాంతాలలో పాడి పశువుల మేపులో అధికశాతం గడ్డిజాతికి చెందిన బహు వార్షిక పశుగ్రాస పంటలపైనే ఎక్కువగా ఆధారపడటం జరుగుచున్నది. శీతాకాలంలో ఉష్ణోగ్రతలు తక్కువగా వుండటం వలన పశుగ్రాస పంటల పెరుగుదల తగ్గి పచ్చిమేత కొరత ఏర్పడే అవకాశముంది. కాబట్టి రైతాంగం శీతాకాలంలో సాగుకు అనువైన, అధిక దిగుబడినిచ్చే పశుగ్రాస పంటలకు పండించడం వలన పచ్చిమేత కొరతను అధిగమించడంతో పాటు, నాణ్యమైన పాల దిగుబడులను పొందవచ్చు.**

శీతాకాలంలో సాగుకు అనువైన పశుగ్రాసాలను రెండురకాలుగా విభజించవచ్చు. ధాన్యపు జాతి మరియు పప్పుజాతి పశుగ్రాసాలు. ధాన్యపు జాతి పశుగ్రసాలైనటువంటి లూసర్న్, బర్సీమ్, అలసంద మరియు దశరథ గడ్డి లాంటి పంటలను నీటి ఆధారం ఉన్న అన్ని ప్రాంతాలలో సాగు చేసుకోవచ్చు.

| పశుగ్రాసాలు | మాంస కృత్తులు | పిండి పదార్థాలు | పీచు పదార్థాలు |
|---|---|---|---|
| ధాన్యపుజాతి గ్రాసాలు | 8-12% | 35-45% | 25-35% |
| పప్పుజాతి గ్రాసాలు | 16-20% | 35-45% | 20-30% |

## ధాన్యపు జాతి పశుగ్రాసాలు

*ఓట్స్:* ఈ పంటను ప్రత్యేకంగా చలి ఎక్కువగా ఉన్నటువంటి ఉత్తరాది రాష్ట్రాలలో గింజ కొరకు శీతాకాలపు పంటగా పండిస్తారు. మన రాష్ట్రంలో గింజ కొరకు కాకుండా పశుగ్రాసపు పంటగా అక్టోబరు-నవంబరు మాసాలలో సాగు చేసుకొనుటకు అనువైన ధాన్యపుజాతి ఏకవార్షిక పశుగ్రాసపు పంట.

పశుగ్రాసంగా ఈ పంటను మురుగునీటి పారుదల సౌకర్యం కలిగిన అన్ని రకాల నేలల్లోను సాగుచేసుకోవచ్చు. నేలను 2-3 సార్లు దుక్కిదున్ని చివరి దుక్కిలో ఎకరానికి 25-30 కిలోల నత్రజని, 16 కిలోల భాస్వరం, 12 కిలోల పొటాష్ నిచ్చే ఎరువులను వేసి 25-30 సెం.మీ. ఎడంలో సాళ్ళను ఏర్పాటు చేసుకొని విత్తుకు -విత్తుకు మధ్య 10 సెం.మీ వుండే విధంగా 2 సెం.మీ లోతులో విత్తనాన్ని విత్తి మట్టితో కప్పాలి. ఒక ఎకరానికి 25-30 కిలోల విత్తనాన్ని విత్తుకోవాలి. అవకాశాన్ని బట్టి 5మీ. పొడవు 4మీ వెడల్పుతో మడులను చేసుకొని, నేల వాలును బట్టి నీటి కాలువలను ఏర్పాటు చేసుకోవాలి.

*అనువైన రకాలు :* కెంట్, ఓ.యస్-6, ఓ.యస్-7, హెచ్.ఎఫ్.ఓ-114, జె.యల్ - 125, యు.పి.ఓ -94 వంటి రకాలను సాగు చేసుకోవచ్చు.

ఓట్స్ పంటకు సహజంగానే కలుపును అదుపులో వుంచే గుణముంటుంది కాబట్టి విత్తిన 30 రోజులలోపు ఒక్కసారి కలుపు నివారణ చేసి ఎకరానికి 16 కిలోల నత్రజని ఎరువును అందించాలి. ఈ పంట వర్షాభావ పరిస్థితిని తట్టుకుంటుంది కాబట్టి అవసరాన్ని బట్టి నీటి తడి నివ్వాలి.

ఈ పంట 21/2 నుంచి 3 నెలలలో కోతకు వచ్చి ఎకరానికి 12 నుంచి 14 టన్నుల పచ్చిమేత దిగుబడినిస్తుంది. ఓట్స్ గ్రాసం 5-6 శాతం మాంసకృత్తులను కలిగిన ఎటువంటి చీడపీడలను ఆశించని నాణ్యమైన పశుగ్రాసపు పంట.

ఓట్స్ పంటను పచ్చిమేత కొరకు 50 శాతం పూత దశ నుంచి గింజ పాల దశలోపు కోసి మేపుగా ఉపయోగించడం వలన పుష్కలమైన పోషకవిలువలతో కూడిన గ్రాసాన్ని పాడి పశువులకు అందించవచ్చు. ఓట్స్ పంటను 'హే' తయారు చేయుటకు మెత్తగా వున్న విత్తన దశ అంటే గింజ పాల దశ తరువాత కోతకోయాలి.

*జొన్న :* జొన్న పంటను పశుగ్రాసాల కొరకు పండించే పంటలలో చాలా ముఖ్యమైనది. జొన్నలో కేవలం ధాన్యంకోసం పండించే రకాలు, ధాన్యం మరియు పశుగ్రాసపు రకాలు, కేవలం పశుగ్రాస రకాలు అంతేకాకుండా తీపిజొన్న రకాలు ఉన్నాయి.

జొన్న పంటను పచ్చిమేతగాను, ఎండుమేత గానీ కాకుండా సైలేజిగా కూడా నిలువ చేసుకొని పచ్చిమేత కొరత వుండే వేసవికాలంలో ఉపయోగించడానికి చాలా అనువైన పంట. జొన్నపంట 5-7 శాతం మాంసకృత్తులకు కలిగి వుంటుంది.



పశుగ్రాస పోషక విలువలను పెంచుకోవడానికి పప్పుజాతి పంటలైన అలసంద, గోరుచిక్కుడు, పెసర, జనుము పంటలతో మిశ్రమ పంటగా పండించవచ్చు.

**అనువైన రకాలు:** ఒకే కోతనిచ్చే రకాలు: యూ.పి. చారి-1, యూ.పి.చారి-2 పి.సి-6, పి.సి-9.

**పలుకోతలనిచ్చే ఏకవార్షిక రకాలు:** ఎస్.ఎస్.జి-59-3, ఎస్.ఎస్.జి-898, రాజ్‌చారి -1, రాజ్‌చారి-2, పి.సి. -23.

**బహువార్షిక జొన్న రకాలు:** కో.ఎఫ్. ఎస్. -29, కో.ఎఫ్.ఎస్-31.

జొన్న పంటను శీతాకాలంలో సెప్టెంబరు-అక్టోబరు మాసాలలో మురుగునీటి పారుదల వసతి కలిగిన సారవంతమైన నేలలు అనుకూలంగా వుంటాయి.

**విత్తనం:** ఒకే కోత నిచ్చే రకాలు : 15-20కి /ఎకరానికి; పలుకోతల నిచ్చేరకాలు: 10కి / ఎకరానికి; కేవలం ఎండు గడ్డి కొరకు: 30-40కి/ ఎకరానికి; మిశ్రమ పంటగా సాగుకు : 12-14కి / ఎకరానికి విత్తుకోవాలి

**నేల తయారీ:** నేలను బాగాలోతుగా 2-3 సార్లు మంచి దుక్కి వచ్చేవరకు దున్ని కాలువలు బోదెలు తయారు చేసుకోవాలి. నేలవాలు నీటి వసతిని బట్టి కాలువలు తయారుచేసుకోవాలి.

**ఎరువులు:** ఒక ఎకరానికి ఆఖరి దుక్కిలో 10 టన్నుల పశువుల ఎరువు, 15-20 కిలోల నత్రజని, 15 కిలోల భాస్వరం, 12 కిలోల పొటాష్ నిచ్చే ఎరువులను వేసుకోవాలి. నత్రజనిని రెండు దఫాలుగా విత్తేముందు ఆఖరు దుక్కిలోను, విత్తిన 30 రోజులకు పైపాటుగా వేసి నీరుపెట్టాలి. అంతేకాకుండా పలుకోతలనిచ్చే రకాలకు ప్రతికోత తరువాత ఎకరానికి 12 కిలోల నత్రజని వేసి వెంటనే నీరు పెట్టాలి.

**విత్తే దూరం:** 3015 సెం.మీ. ఎడంతో బోదెల మీద ఒక వైపు 3 సెం.మీ లోతులో విత్తుకొని మట్టితో కప్పాలి. విత్తనానికి 600 గ్రాముల అజోస్పైరిల్లమ్‌తో విత్తన శుద్ధిచేసి ఎత్తుకోవాలి.

**అంతరకృషి:** విత్తిన 20 రోజులలోను, మరియు 35-40 రోజులలో అంతర కృషి చేసి కలుపును తీయాలి.

**నీటి యాజమాన్యం:** విత్తిన వెంటనే నీటి తడినివ్వాలి. తర్వాత వారం రోజులలోగా నీటి తడి ఇవ్వడం వలన మొలక శాతం బాగా వుంటుంది. ఆ పైన అవసరాన్ని బట్టి నీటి తడులివ్వాలి.

**సస్యరక్షణ:** అవసరాన్ని బట్టి విత్తిన 10-17 రోజులలో పంటను ఆశించే చీడపీడలను నివారించడానికి ఎండో సల్ఫాన్ లేదా మిథైల్ డమెటాన్ లేదా డైమిథోయేట్ ఏదో ఒక మందును ఎకరానికి 25 మి.లీ ల చొప్పున (2మి.లీ లీటరు నీటికి) పిచికారి చేయాలి.

**పంటకోత:** ఈ పంటలో కోత దశ చాలా ముఖ్యమైనది. పంటను 50 శాతం పూత వచ్చిన తరువాత మాత్రమే కోయాలి. ఎట్టి పరిస్థితులలోను ముందు కోయకూడదు. ఎందుకంటే పూతదశ కన్నా ముందు పంటలో 'హైడ్రోసైనిక్ ఆసిడ్' అనే విషపదార్థాలు నిల్వ వుండడం వలన అవి పాడిపశువులకు అనారోగ్యాన్ని అంటే 'నాము' వ్యాధిని కలుగజేస్తాయి. కాబట్టి పంట 50 శాతం పూత దశ వచ్చిన తరువాత (హైడ్రోసైనిక్ ఆసిడ్ ప్రభావం తగ్గిపోతుంది) మాత్రమే పాడిపశువుల మేపుగా ఉపయోగించాలి.

జొన్నను కేవలం ఎండుగడ్డి కోసం సాగు చేసేటటువంటి ప్రాంతాలలో పంట పూర్తి పక్వదశలో కోసి విత్తనాన్ని వేరుచేసిన తరువాత ఎండుగడ్డిని నిల్వ చేసుకోవాలి.

ఒకే కోత నిచ్చే రకాలను 60-65 రోజులలోను (50% పూతదశ) పలుకోతల నిచ్చేరకాలను 50 రోజులకు తరువాత 40-45 రోజులకు కోతను కోయాలి.

**దిగుబడి :** మొదటి కోత : 15-20ట/ ఎకరానికి;
రెండవకోత : 10 ట/ ఎకరానికి

***మొక్క జొన్న:*** మొక్కజొన్న పంటను పశుగ్రాసంగా సంవత్సరం పొడవునా సాగు చేయడానికి అనువైనది. శీతాకాలంలో సాగుచేసే పశుగ్రాస పంటలలో మొక్కజొన్న చాలా ప్రధానమైన పశుగ్రాస పంట. శీతాకాలంలో ఈ పంటను అక్టోబరు, నవంబరు వరకు సాగు చేసుకోవచ్చు.

పశుగ్రాసపు మొక్కజొన్న పొడుగాటి ఆకులు కలిగి, ఏపుగా పెరిగి అధిక పచ్చిమేత దిగుబడినిస్తుంది. ఇది చాలా త్వరగా పెరిగి, తక్కువ కాల వ్యవధిలో ఎక్కువ పచ్చిమేత దిగుబడినిస్తుంది. ఈ పంట సాగుకు



నీటివసతి మాత్రం చాలా అవసరం. అనేక రకాల వాతావరణ పరిస్థితులలో పండించటానికి అనుకూలమైన పంట, పైగా ప్రత్యేక గుణం ఏమిటంటే పంట ఏ దశలోనైనా దీనిని పశుగ్రాసంగా కోసి మేపవచ్చు.

మొక్కజొన్నను పప్పుజాతి గ్రాసాలయిన అలసంద(బొబ్బర్లు) పంటతో కలిపి కూడా అంతర పంటగా సాగు చేయడం వల్ల అధిక పోషక విలువలతో కూడిన గ్రాసాన్ని పొందవచ్చు.

**రకాలు:** ఆఫ్రికన్ టాల్, జె-1006, గంగా సఫేద్ విజయ కాంపోజిట్, జవహర్ కాంపోజిట్ ఇప్పుడు అందుబాటులో వున్న రకాలలో 'ఆఫ్రికన్‌టాల్' రకం దాదాపు 10 అడుగుల ఎత్తు పెరిగి, వెడల్పాటి ఆకులతో ముత్యంలాంటి మెరిసే తెల్లని గింజలతో మంచి పశుగ్రాస దిగుబడినిస్తుంది.

**వంటకాలం:** శీతాకాలంలో నీటి పారుదల క్రింద అక్టోబరు-నవంబరు మాసాలలో సాగుకు అనుకూలం. మురుగు నీరుపోయే అన్నిరకాల సారవంతమైన నేలల్లో మొక్కజొన్నను పశుగ్రాసంగా పండించవచ్చు

**నేల తయారీ:** నేలను 2-3 సార్లు మెత్తటి దుక్కిదున్ని బోదెలు కాలువలు ఏర్పాటు చేసుకొని 30-45 సెం.మీ. ఎడంతో బోదెలపైన విత్తుకు-విత్తుకు మధ్య 15 సెం.మీ వుండేలా విత్తుకోవాలి.



**ఎరువుల యాజమాన్యం:** ఎకరానికి 10 టన్నుల సేంద్రీయ ఎరువును ఆఖరి దుక్కిలో వేసి కలియదున్నాలి. ఎకరానికి 30 కిలోల నత్రజని, 16 కిలోల భాస్వరం, 12 కిలోల పొటాష్ నిచ్చే ఎరువులను ఆఖరి దుక్కిలో వేయాలి. తరువాత పంట 30 రోజుల దశలో పైపాటుగా 30 కిలోల నత్రజనిని ఎకరానికి అందించి నీటి తడినివ్వాలి.

**విత్తన మోతాదు:** ఎకరానికి 15-20 కిలోల విత్తనాన్ని బోదెలపై 3-4 సెం.మీ లోతుగా విత్తి మట్టితో కప్పాలి.

**అంతరకృషి:** విత్తిన వారంలో ఖాళీలను పూరించాలి. తరువాత 30-40 రోజులలోపు అంతరకృషి కలుపును తీయాలి.

**నీటి యాజమాన్యం:** విత్తిన వెంటనే, విత్తిన 3వ రోజున నీటి తడి తప్పని సరిగా అందించాలి, తరువాత అవసరాన్ని బట్టి నీటి తడి తప్పని సరిగా అందించాలి, తరువాత అవసరాన్ని బట్టి నీటి తడులివ్వాలి.

**సస్యరక్షణ:** విత్తిన 10-15 రోజుల వ్యవధిలో పంటను ఆశించే పురుగుల నివారణకు ఎండోసల్ఫాన్ లేదా మిథైల్ డెమెటాన్ లేదా డైమిథోయేట్ ఎకరానికి 250 మి.లీ. చొప్పున పిచికారి చేసి నివారించవచ్చు.

**పంటకోత:** విత్తిన 60-65 రోజుల తర్వాత, 50 శాతం పూత దశ నుండి కంకి పాలుపోసుకునే దశవరకు కోసుకోవాలి.

**పశుగ్రాస దిగుబడి:** ఎకరానికి 20-24 టన్నుల దిగుబడిని పొందవచ్చు.

***సజ్జ:*** తక్కువ వర్షపాతం తక్కువ నీటి లభ్యత మరియు పొడి వాతావరణం వున్న అన్ని ప్రాంతాలలో సజ్జ పంటను సాగు చేసుకోవచ్చు. ఏ పశుగ్రాసపు పంట రాని పరిస్థితులలో సజ్జ పంటను సాగుచేసి 2-3 కోతల వరకు పశుగ్రాసాన్ని పొందవచ్చు. దీనిలోని మరో ముఖ్యమైన గుణం ఏంటంటే అన్ని గడ్డిజాతి గ్రాసాల కన్నా మాంసకృత్తులు ఎక్కువ.

**రకాలు:** జేంట్ బాజ్రా, రాజ్ కోబాజ్రా, ఎ.పి.ఎఫ్.బి -2, ఎన్.డి. ఎఫ్.బి-1, ఎన్.డి. ఎఫ్.బి-2 రకాలను జొన్న పంటను సాగు చేసే పద్ధతుల లాగే సాగు చేసుకోవాలి.

**విత్తన మోతాదు:** ఎకరానికి 4 కిలోల విత్తనం విత్తుకోవాలి విత్తుదూరం 25x10 సెం.మీ ఎడంతో 2 సెం.మీ లోతులో విత్తనం విత్తుకోవాలి.

**ఎరువుల యాజమాన్యం:** ఎకరానికి 20 కిలోల నత్రజనిని రెండు దఫాలుగా అంటే ఆఖరి దుక్కిలో సగం మిగిలిన సగం 30 రోజులకు పంటకు అందించాలి. ప్రతికోత తరువాత 8 కిలోల నత్రజనిని పై పాటుగా వేసుకోవాలి. పలుకోత రకాలలో మొదటికోతను 50 రోజులకు, తరువాత కోతలను ప్రతి 30 రోజులకొకసారి కోసుకోవాలి. మూడు కోతలలో ఎకరానికి 24-28 టన్నుల పచ్చిమేత దిగుబడిని పొందవచ్చు.

## పశుగ్రాస వినియోగంలో రైతులు తీసుకోవలసిన మెళకువలు

- ఒక పాడి పశువుకు రోజుకు 30-40 కిలోల పచ్చిమేత అవసరం వుంటుంది. అందులో రెండుపాళ్ళ ధాన్యపు జాతి గ్రాసాలు ఒక వంతు పప్పుజాతి గ్రాసాలు ఉండేటట్లు చూసుకోవాలి. ధాన్యపు జాతి, పప్పుజాతి పశుగ్రాసాలను 2:1 నిష్పత్తిలో అందించడం వలన పోషక పదార్థాలన్నీ ఏక కాలంలో లభ్యమవ్వడం వలన నాణ్యతతో కూడిన అధిక పాల ఉత్పత్తులను పొందవచ్చు.
- వచ్చి మేతనుగాని, ఎండుమేతనుగాని, చిన్న, చిన్న ముక్కలుగా కత్తిరించి పశువులను మేపినట్లైతే వృధా తగ్గి వినియోగం అధికమవుతుంది.
- వర్షాకాలంలోను, శీతాకాలంలోను ఎక్కువగా ఉత్పత్తి చేసిన పచ్చిగడ్డిని సైలేజి (మాగుడు గడ్డి) గా నిల్వచేసుకొని పశుగ్రాసపు కొరత ఉండే సమయాలలో వినియోగించుకోవాలి.
- పశుగ్రాసంగా ఉపయోగపడే పంట ఉత్పత్తులను వంట చెరుకుగా వాడడం నివారించాలి.
- తక్కువ పోషక విలువలున్న వరిగడ్డిని యూరియా ద్రావణాన్ని పిచికారి చేసి వరిగడ్డి పోషక విలువలను పెంచి మేపుకోవాలి. ఈ విధంగా రైతులు పశుగ్రాసాల సాగును, మేపులో జాగ్రత్తలను సమర్థవంతంగా చేపట్టినట్లైతే పాడి పశువుల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, పాడి పశువుల పెంపకాన్ని గణనీయమైన లాభాలను ఆర్జించే విధంగా రూపొందించవచ్చు.

*- రమావత్ బాలాజీ నాయక్, యం.శాంతి,*
*ఆర్.సుశీల, టి. శశికళ మరియు అనురాధ*
*డా॥ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం,*
*రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500 030*



ఆంధ్రప్రదేశ్ నదులకు నిలయం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ విభజించబడి తెలంగాణా నూతనంగా ఒక రాష్ట్రంగా ఏర్పడింది. ఇప్పుడు ఇరు రాష్ట్రాల ప్రభుత్వాల జలవనరులకు సక్రమంగా, వివాదరహితంగా వినియోగించుకుని ఇరు రాష్ట్రాల ప్రజలకు అందచేయాల్సిన అవసరం ఏర్పడింది. ఈ తరుణంలో ఐదు రాష్ట్రాల్లో జలవనరుల పరిస్థితి ఎలా వుంది పరిశీలిస్తే.

# మన జలవనరులు – ప్రాముఖ్యత

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంతరాష్ట్ర నదులుగా, కృష్ణా, గోదావరి నదులు, పెన్నా, తుంగభద్ర వంశధార నదులు వున్నాయి. మధ్యతరహా నదులలో నాగావళి, వంశధార వీటి జన్మస్థలి ఒరిస్సా. ఒరిస్సాలో జన్మించిన బహుద, మహేంద్రతనయ, నౌపడ, పూంది, వంశధార, నాగావళి పరీవాహక ప్రాంతం రాష్ట్రంలో ఒకటి రెండు జిల్లాలకే పరిమితం తెలంగాణా రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నదులు, వాటిలో కొన్ని ఉపనదులు, మూసి, మంజీరా ఉపనదులు ఉన్నాయి. ఈ నదులు పడమర నుంచి తూర్పువైపుకు ప్రవహిస్తున్నాయి.

జలవనరులకు వర్షాలే ఆధారం. అందుచేత నాలుగు నెలల పాటే నదుల్లో నీరు వడివడిగా పరిగెడుతుంది. సంవత్సరంలో నాలుగు నెలల్లో కురిసే వర్షాలు మీదనే మిగిలిన ఎనిమిది నెలల జలసంపద ఆధారపడి వుంటుంది. వర్షాలు బాగా కురిస్తే సంవత్సరం పొడవునా వర్షాలు వల్ల ఆ రోజుల్లో జలవనరులు వడివడిగా పరిగెడుతాయి. చెరువులు జల సంపదతో కలకలలాడుతాయి.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జలసంపద

ఆంధ్రప్రదేశ్‌లో 2746 టి.ఎమ్.సి.ల నీరు లభిస్తున్నది వీటిని వివిధ ప్రాజెక్టుల కింద త్రాగునీరు, సాగునీరు అవసరాలకు వినియోగిస్తున్నారు. ఇది 2011.929 టి.ఎం.సి.ల వరకూ లభ్యమవుతోంది.

గోదావరి నదిలో 1480 టి.ఎమ్.సి.లలో 720 టి.ఎమ్.సి.ల నీరు వినియోగించబడుతుంది. అయితే 113 టి.ఎమ్.సి నీరు అమలులో వున్న ప్రాజెక్టులకు వినియోగింపబడుతోంది. గోదావరిలో మిగులు జలాలు 67 టి.ఎమ్.సి.ల నీరు సముద్రం పాలు అవుతుంది.



కృష్ణాడెల్టా పథకం ద్వారా 4,89,792 హెక్టార్ల భూములకు నీరు అందుతోంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం 1855 సంవత్సరంలో ప్రారంభమయింది. ఏలేరు ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఉభయ గోదావరి జిల్లాలో 2,077 హెక్టార్ల భూమికి నీరు అందుతోంది. నారాయణపురం అనకట్ట వల్ల 15,095 హెక్టార్ల భూమి, నాగావళి అనకట్ట వల్ల 15,861 హెక్టార్లు, వంశధార ప్రాజెక్టు వల్ల 67,469 హెక్టార్లు కెసి కాలువ ద్వారా 1,07,845 హెక్టార్లు, శ్రీశైలం కుడి కాలువ ప్రాజెక్టు క్రింద 62,617 హెక్టార్లు, నాగార్జునసాగర్ కుడికాలువ క్రింద 4,42,803 హెక్టార్లు, తుంగభద్ర ప్రాజెక్టు క్రింద 74,744 సోమశిల ప్రాజెక్టు వల్ల 20,965 హెక్టార్లు పెన్నారు డెల్టా క్రింద 68,855 హెక్టార్లు ఆయకట్టుకు నీరు లభిస్తోంది. ఈ పొలాలు అన్ని పంటలతో ఈనాడు కలకలలాడు తున్నాయి. కొన్ని వివిధ దశలలో వున్నాయి.

వివిధ నదులపై భారీ నీటి పారుదల ప్రాజెక్టులు నిర్మాణం జరుగుతాయి ఈ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే వాటి పేర్లకు ఎదురుగా ఉదహరించిన హెక్టార్లకు నీరందించవచ్చు. ఛాగల్‌నాడు ఎత్తిపోతల పథకం 14,412 పోలవరం ప్రాజెక్టు క్రింద 2,91,859 పులిచింతల ప్రాజెక్టు 3,05,856, పుష్కర ఎత్తిపోతల పథకం 75,271 హెక్టార్లు, సోమశిల 1,67,540, శ్రీశైలం కుడిగట్టు కాలువ 1,78,067 తాడిపూడి ఎత్తిపోతల పథకం 34,406 తారకరామ తీర్థసాగరం 10,000 తుంగభద్ర ప్రాజెక్టు హైలెవల్ కాలువ 47,227 తెలుగు గంగ 1,88,791 తోటపల్లి బ్యారేజ్ 74,462 వంశధార ప్రాజెక్టు రెండవ దశ 25,204, వెలిగొండ 17,252 హెక్టార్ల ఆయకట్టుకు నీరు అందిస్తున్నారు.

### మధ్యతరహా ప్రాజెక్టులు ద్వారా ఆయకట్టు కల్పన

ఆంధ్రరాష్ట్రంలో ఉన్న 40 నదులలో కోస్తాంధ్రలో 35 మధ్యతరహా నదులు ఉన్నాయి. ఈ నదులపై మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించి, ఈ దిగువ ఉదహరించిన విధంగా హెక్టార్ల ఆయకట్టును కల్పించడం జరిగింది.

| ప్రాజెక్టు పేరు | ఆయకట్టు (హెక్టార్లలో) |
|---|---|
| ఆంధ్ర రిజర్వాయరు ........................................ | 2870 |

| | |
|---|---|
| అరనియార్ | 2352 |
| భైరివానితిప్ప | 4875 |
| బుగ్గవంక | 2613 |
| కంబంచెరువు | 2553 |
| గాజుల దిన్నె | 9863 |
| జల్లేరు రిజర్వాయరు | 1813 |
| కనుపూరు కాలువ | 6837 |
| డెంకాడ | 2106 |
| లోయర్ సగిలేరు | 5208 |
| కృష్ణాపురం | 2169 |
| పాలేరు - బిట్రగుంట | 2962 |
| పంప రిజర్వాయరు | 5028 |
| సుబ్బాగెడ్డ సాగర్ | 3817 |
| స్వర్ణముఖి | 1113 |
| తాటిపూడి | 4868 |
| అప్పర్ పెన్నారు | 5232 |
| అప్పర్ సగిలేరు | 2150 |
| వట్టివాగు | 8923 |
| వీర రాఘువుని కోట | 2179 |
| వెంగళరాయసాగర్ | 9309 |
| ఎర్రకాలువ రిజర్వాయర్ | 4939 |
| యోగి వేమన రిజర్వాయర్ | 5213 |

ఈ దిగువ ఉదహరించిన మధ్యతరహా ప్రాజెక్టులు నిర్మాణ దశలలో వున్నాయి. అవి పూర్తయితే ఆయా ప్రాజెక్టుల పేర్లకు ఎదురుగా ఉదహరించిన హెక్టార్ల ఆయకట్టుకు నీరందించవచ్చు.

| ప్రాజెక్టు పేరు | ఆయకట్టు (హెక్టార్లలో) |
|---|---|
| భూపతి పాలెం | 4897 |
| జంఝావతి | 9971 |
| కనుపూరు కాలువ | 7074 |
| కొవ్వాడ కాలువ రిజర్వాయరు | 6070 |
| మద్దిగెడ్డ | 1052 |
| మద్దుల వలస | 14650 |
| ముసురుమిల్లి | 9163 |
| సూరంపాలెం | 6265 |
| స్వర్ణముఖి | 4128 |
| వెలిగల్లు | 9712 |
| విజయరామ్ ఆనకట్ట | 4339 |
| ఎర్రకాలువ | 9996 |
| తారకరామ తీర్థసాగర్ | 10000 |



## తెలంగాణలో జలసంపద

తెలంగాణా ప్రాంతంలో మొదట్లో నదుల నుంచి నేరుగా చానళ్ళ ద్వారా నీటిని పొలాలకు పంపి సాగు చేసేవారు. తరువాత పాలకులు నీటిని నిల్వచేసే కార్యక్రమానికి ప్రాముఖ్యాన్ని ఇచ్చి చెరువుల ఏర్పాటు చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ ఛానల్, మానేరు, పాలేరు, వైరా, ఫతేనగర్, పోచారం, లక్కపురం, పాకాల చెరువుల నిర్మాణాలు చేసి సాగుకు దోహదం చేయడం జరిగింది. పూర్వపు హైదరాబాద్ సంస్థానంలోని నిజాం ప్రభుత్వం నదీ జలాలను వినియోగానికి కృషి ప్రారంభించింది. నిజాం ప్రభుత్వం నిజాం సాగర్, పోచారం ఉస్మాన్‌సాగర్, దిండి, పాలేరు, వైరా ప్రాజెక్టులను నిర్మించడం జరిగింది. అప్పట్లో నల్లగొండ జిల్లాలో మూసీ నదిపై 18 చిన్న ప్రాజెక్టులను నిర్మించారు.

నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి జలాల వినియోగం కోసం ప్రాజెక్టులు త్వరితంగా అమలు చేయడానికి నీటి పారుదల శాఖను 1898 సంవత్సరంలో ఏర్పాటు చేసింది.

1898-1925 సంవత్సర మధ్య కాలంలో ఈ శాఖ అమలు చేయడం వల్ల 7000 ఎకరాలు సాగులోకి వచ్చింది. ప్రతి ఏడూ 9 లక్షల రూపాయల ఆదాయం వచ్చేది. తరువాత కూడా కొన్ని ప్రాజెక్టులు అమలు అయ్యాయి. అందులో చెప్పుకోదగినవి నిజాం సాగర్ జలవిద్యుత్ పథకం.

జనాభా పెరుగుదల జలాల వినియోగం పెరగటం వల్ల నిజాం ప్రభుత్వం తెలంగాణా ప్రాంతంలో చెరువులు తవ్వకాన్ని ప్రోత్సహించింది. చెరువుల ఏర్పాటు ద్వారా ఆయకట్టుకు నీళ్ళు అందించేందుకు కృషి జరిగింది. చిన్న చిన్న నదులకు అడ్డంగా ఆనకట్టలు నిర్మించే కార్యక్రమాన్ని ప్రారంభించింది.

## తెలంగాణాలో భారీ ప్రాజెక్టుల నిర్మాణం

జనాభా పెరుగుదల వల్ల ఆహార ఉత్పత్తులు అవసరం ఎక్కువ కావటం వల్ల నదులపై ఆనకట్టల నిర్మాణం అవసరమవుతుంది. నదులపై భారీ నీటిపారుదల పథకాల నిర్మాణం జరిగింది. 1923 సంవత్సరంలో గోదావరి నదిపై నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. దీని వల్ల 91,264 హెక్టార్ల ఆయకట్టుకు నీరు లభిస్తున్నది. ***తెలంగాణా జీవన దాయనిగా రూపుదిద్దుకున్న శ్రీరాం సాగర్ ప్రాజెక్టు కింద 3,32,896 హెక్టార్లకు నీరు అందుతోంది. ఈ ప్రాజెక్టుకు భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారు.*** అలాగే కడియం ప్రాజెక్టు క్రింద 26,832 హెక్టార్లు, 1954 సంవత్సరంలో నిర్మాణం ప్రారంభించి పూర్తి చేసిన మూసీప్రాజెక్టు క్రింద

12,728 హెక్టార్లు 1981 సంవత్సరంలో ప్రారంభించిన జూరాల క్రింద 41,279, అలాగే 1946 సంవత్సరంలో నిర్మాణం అయిన ఆర్‌డిఎస్ ప్రాజెక్టు క్రింద 33,744 హెక్టార్ల ఆయకట్టు వుంది.

కృష్ణానదిలో నిర్మించిన నాగార్జునసాగర్ ద్వారా కృష్ణా జలాలు ద్వారా తెలంగాణా ప్రాంతంలో పొలాలకు నీరు అందుతున్నాయి. నాగార్జున సాగర్ ఎడమగట్టు కాలువ క్రింద 3,58,321 హెక్టార్ల ఆయకట్టు నల్లగొండ, ఖమ్మం జిల్లాలో ఆయకట్టు ఆలీసాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా 21,769 హెక్టార్లు, గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా 15,699 హెక్టార్లు, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుల వల్ల 41,359 హెక్టార్లు సింగూరు ప్రాజెక్టు 16,187 మొత్తం మీద తెలంగాణ ప్రాంతంలో ఆయకట్టు కల్పించారు. నల్లగొండ జిల్లాలో 131 ఎత్తిపోతల పథకాలు అమలు వల్ల 30330 ఎకరాలు ఆయకట్టు లభించింది. తెలంగాణాలో కొన్ని భారీ నీటి పారుదల ప్రాజెక్టులు అమలు జరుగుతున్నాయి. ఆ ప్రాజెక్టుల నిర్మాణం వివిధ దశలలో వున్నాయి. ఆ ప్రాజెక్టులు పూర్తి అయితే వాటికి ఎదురుగా చూపిన ఆయకట్టు కల్పించబడుతుంది.

| | | |
|---|---|---|
| 1. ఎలిమినేటి మాధవ రెడ్డి ప్రాజెక్టు | - | 1,09,265 హెక్టార్లు |
| 2. భీమా ఎత్తిపోతల పథకం | - | 82,151 హెక్టార్లు |
| 3. దుమ్ముగూడెం ఎత్తిపోతల పథకం | - | 36,826 హెక్టార్లు |
| 4. ఎస్.ఆర్.ఎస్.పి. వరద ప్రవాహ పథకం | - | 89,031 హెక్టార్లు |
| 5. గోదావరి ఎత్తిపోతల పథకం | - | 2,02,343 హెక్టార్లు |
| 6. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం | - | 1,01,171 హెక్టార్లు |
| 7. లెండి ఎత్తిపోతల పథకం | - | 24,924 హెక్టార్లు |
| 8. నెట్టంపాడు ఎత్తిపోతల పథకం | - | 80,937 హెక్టార్లు |
| 9. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు | - | 41,359 హెక్టార్లు |
| 10. సంగంబండ ప్రాజెక్టు (భీమా) | - | 82,151 హెక్టార్లు |
| 11. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (రెండవ దశ) | - | 64,712 హెక్టార్లు |
| 12. ఎల్లంపల్లి ప్రాజెక్టు | - | 9,996 హెక్టార్లు |

### తెలంగాణలో అమలవుతున్న మధ్యతరహా ప్రాజెక్టులు

తెలంగాణా ప్రాంతంలో వివిధ మధ్యతరహా ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే ఆయకట్టు భూములు కలకల లాడుతాయి. ప్రాజెక్టుకు ఎదురుగా ఉదహరించిన ఆయకట్టు విస్తీర్ణం.

| ప్రాజెక్టు | హెక్టార్లు |
|---|---|
| 1. కోయల్ సాగర్ | 4856 |
| 2. కోమరం భీం | 9915 |
| 3. మాతాడి వాగు | 1619 |
| 4. మెడిగుంట వాగు | 5500 |
| 5. పెద్ద వాగు (జగన్నాథపురం) | 6070 |
| 6. పాలెం వాగు | 4100 |
| 7. పెద్దవాగు | 6705 |
| 8. దాలి వాగు | 2428 |
| 9. సుద్ద వాగు | 5666 |

ఈ ప్రాజెక్టులు నిర్మాణం పూర్తి అయితే తెలంగాణ పొలాలలో పచ్చదనం విలసిల్లుతుంది. మొదట్లో తెలంగాణా ప్రాంతం వర్షాధారం మీదనే సాగు అవుతుండేది. తెలంగాణా రాష్ట్రంలో సాగుకోసం వర్షాధారం మీదనే కాకుండా చెరువుల ఏర్పాటుకు కృషి జరిగింది. వర్షాలు రావటం ఆలస్యమయినా చెరువులలో నీటి ద్వారా సాగు అవుతూ ఉండేది. ప్రభుత్వ ప్రోత్సాహం ప్రజల సహకారంతో తెలంగాణాలో 20,172 చెరువులు ఉండేవని 1951 సంవత్సరం హైదరాబాద్ రాష్ట్ర లెక్కల ప్రకారం 2007 సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 11,216 చెరువులు ఉండేవి. వాటి క్రింద 1,29,504 హెక్టార్ల ఆయకట్టు ఉండేది.

1955-58 సంవత్సరంలో 11,29,620 హెక్టార్ల భూమికి చెరువుల క్రింద ఆయకట్టు కూడా విస్తరించింది. 2006-09 సంవత్సరం నాటికి 6,11,669 హెక్టార్ల భూమికి చెరువుల క్రింద ఆయకట్టుకు చేరుకుంది.

ప్రభుత్వం ప్రోత్సాహం వల్ల రైతుల చొరవ వల్ల తెలంగాణాలో 20,172 చెరువులు ఏర్పాటు అయ్యాయి. 1951 సంవత్సరం లెక్కల ప్రకారం తేలింది. 2007 సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 11,216 చెరువులు ఉండేవి, వాటి క్రింద 12,95,049 హెక్టార్ల సాగు అవుతూ ఉండేది.

అప్పటి లెక్కల ప్రకారం హైదరాబాద్ రాష్ట్రం మొత్తం మీద 18,198 చెరువులున్నాయి. ఇందులో ఖమ్మం జిల్లాలో 3600 చెరువులు, 1500 చెరువుల వరంగల్‌లో నల్లగొండలో 2500 చెరువులు, నిజామాబాద్‌లో 2000 చెరువులు వున్నాయి. మానవ నిర్మితమైన చెరువులు 5000 వరకు ఉండేవి.

మొదట్లో నదుల ప్రవాహాలు వల్ల భూగర్భ జలసంపద పుష్కలంగా లభిస్తుండేది. అయితే ప్రాజెక్టులు నిర్మాణం వల్ల ఉపరితల వినియోగం ఎక్కువ కావటం వల్ల భూగర్భ జల సంపద తరిగిపోతున్నది.

రెండు రాష్ట్రాలుగా ఆంధ్రప్రదేశ్ విడిపోయినా ఇరు రాష్ట్రాల ప్రజల జలాలు వినియోగించడంలో పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. జనాభా పెరిగే కొద్ది తలసరి నీటి లభ్యత తగ్గిపోతున్నది. గృహావసరాల్లో, పరిశ్రమల్లో నీరు వృథా చేయకుండా జాగ్రత్త వహించాలి.

వినియోగం పెరిగే కొద్దీ ప్రకృతి ప్రసాదించిన నీరు తగ్గిపోతున్నది. దాంతో జల సంక్షోభం పరిస్థితులు ఏర్పడుతాయి. వర్షపు నీరు సముద్రం పాలు కాకుండా ఉండేటందుకు వర్షపు నీటికి అడ్డుకట్టలు వేసి జలాశయాలు నిర్మించాలి. మెట్ట ప్రాంతాలలో, ఏజెన్సీ ప్రాంతాలో అయితే చెక్‌డ్యామ్‌లు నిర్మించాలి.

నీటిని పొదుపుగా వాడే విషయంలో ప్రజలను రైతులు విజ్ఞానవంతులుగా రూపుదిద్దాలి. వ్యవసాయంలో నీటిని పొదుపుగా వాడటంలోనే గాక నీటి ఉత్పాదకను పెంపొందించాలి. అప్పుడే నానాటికి తరిగిపోతున్న జల సంపదను పెంపొందిస్తేనే అభివృద్ధి సుసాధ్యం.

**- డి.పి.డి**

Printed & Published by: J. Raymond Peter, Commissioner, on behalf of Andhra Pradesh Academy of Rural Development, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. A.P. Published at Andhra Pradesh Academy of Rural Development, Rajendranagar, Hyderabad-30, Rangareddi. **Editor : J. Raymond Peter**